
వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 4, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు




## రెవెన్యూ అధికారుల అండతో
# మీ సేవ నిర్వాహకుల దందా




## మీసేవ... అక్రమాలకు తోవ..

- నకిలీ ధృవపత్రాలకు చిరునామాగా కొన్ని మీ సేవ కేంద్రాలు
- అధిక రుసుము వసూలు చేస్తున్న మీ సేవ కేంద్రాలు
- మీ సేవ కేంద్రాల్లో లోపించిన పర్యవేక్షణ
- నకిలీ సెటిల్ మెంట్ పట్టాల సృష్టి
- ఆ మీసేవాలోనే అక్రమ దస్త్రాల సృష్టికి నిలయం
- వెంకటాపురం మండలంలోని ఓ మీసేవ అడ్డాగా భూ సెటిల్ మెంట్ దందాలు
- నిబంధనలకు విరుద్ధంగా మీసేవ నిర్వాహకులు ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు : ఈ డిస్టిక్ మేనేజర్ దేవేందర్



చిడెం.రవి నిర్వహిస్తున్న టెక్నికల్ మీసేవ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఈడీఎం దేవేందర్

ప్రభాతవార్త వెంకటాపురం : ములుగు జిల్లాలోని కొన్ని మీసేవ సెంటర్ల నిర్వాహకులు అక్రమ సంపాదనకు అడ్డదారులు వెతుకుతున్నారనే ఆరోపణలు అనేకం ఉన్నాయి. ఏజెన్సీలో అత్యంత కీలకంగా ఎస్టీ కుల నకిలీ ధ్రువపత్రాలు జారీకి మొదటి అడుగు ఆ మీసేవ నుండే పడుతుందని జోరుగా ప్రచారం జరుగుతోంది..ఇదే కాకుండా కొందరు మీసేవ నిర్వాహకులు తహశీల్దార్ కార్యాలయాలలో భూమార్పిడి, క్రయవిక్రయాలు, నోటరీ దందాలో ముందంజలో ఉన్నారనేది బహిరంగ రహస్యమే. కొందరు మీసేవా అడ్డాగా సెటిల్ మెంట్ దందాలు చేస్తున్నారనే బహిరంగ చర్చ కొనసాగు తోంది. మీసేవా నిర్వహిస్తూ... ప్రజల అవసరాలను, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని అక్రమ సంపాదనకు తెరలేపుతున్నారు.

2లో

## అక్రమ సంబంధం అడ్డుతోనే
# డబుల్ మర్డర్..

- జూన్ 25న కవిత భర్త కుమారస్వామి మర్డర్..
- పథకం ప్రకారమే గత నెల 3న వర్షిణీ హత్య
- క్షుద్రపూజలుగా చిత్రీకరించిన వైనం
- హత్య కేసును చేధించిన కాటారం పోలీసులు..
- హత్య కేసును చేధించిన పోలీసులను అభినందించిన ఎస్పీ కిరణ్ ఖరే



ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : కాటారం పోలీస్ స్టేషన్‌లో గత నెల ఆగష్టు 25న నమోదైన కేసుకు సంబంధించిన వివరాలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ప్రెస్ మీట్ ద్వారా వివరాలు వెల్లడించారు. జిల్లా ఎస్పీ కథనం మేరకు.. గత నెల 28న కాటారం పోలీస్ స్టేషన్ పరిధిలో కమలాపూర్ క్రాస్ రోడ్డు సమీపంలో ఒక గుర్తుతెలియని అమ్మాయి మృతదేహం నేషనల్ హైవే పక్కన పడి ఉందని, శవానికి చుట్టు పక్కల క్షుద్ర పూజలు చేసినట్టుగా ఆనవాళ్లు ఉన్నాయని

3లో

## "కవిత " పలుకులతో.. నాలుగు ముక్కలైన
# నాల్గు స్తంబాలాట

హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త : మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారాలపట్టి ముద్దుల బిడ్డ కవిత పలుకులు టిఆర్ఎస్ నాలుగు స్తంభాలు కాస్త నాలుగు ముక్కలైంది. కెసిఆర్ కు నాలుగు స్తంభాలుగా కేటీఆర్ హరీష్ రావు, కవిత,సంతోష్ రావు ఉన్నారు. చేతులారా పార్టీని కేసీఆర్ పరువును భ్రష్టు పట్టించడం కవితా పలుకులు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇంటి పరువును బజారున పెట్టే ప్రయత్నం తాపత్రయం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని వాదనలు ఉన్నాయి. తండ్రికి వెన్నుపోటు అల్లుడితో ఉందని గ్రహించిన కవిత ఆ రోజే ఎందుకు బయట పడలేదని సంతోష్ రావు వెన్నంటి ఉండే దొంగని అప్పుడే ఎందుకు చెప్పలేదని విమర్శలు ఉన్నాయి. వీరి వల్లనే పార్టీకి తండ్రికి అపవాదులు చుట్టుకుం టున్నా యనడం వెనక మతలాబులపై రాష్ట్రంలో, జిల్లాల్లో చర్చ నడుస్తున్నది.



2లో

## 236.2 కోట్లతో

# మేడారం మాస్టర్ ప్లాన్

మేడారం జాతర ఖ్యాతి ఖండాంతరాలు దాటాలి : మంత్రి సురేఖ

రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీక సమ్మక్కసారక్క జాతర : మంత్రి సీతక్క

ప్లాన్ రూపకల్పనలో రెండు కుంభమేళాలు నిర్వహించిన సంస్థలు

మేడారం మాస్టర్ ప్లాన్ సమీక్షా సమావేశానికి వేదికైనా సచివాలయం.

సమీక్షలో పాల్గొన్న మంత్రులు కొండా సురేఖ, సీతక్క,అడ్లూరి లక్ష్మణ్



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** మేడారం మహా జాతర నిర్వహణ దగ్గర పడుతున్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం జాతర నిర్వహణ,మాస్టర్ ప్లాన్,శాశ్వత అభివృద్ధి పనుల సమీక్షలతో అధికారులను పరుగులు పెట్టిస్తోంది. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అయిన సమ్మక్క సారక్క వనదేవతల జాతర ఖ్యాతి ఖండాంతరాలు దాటాలని మంత్రి కొండా సురేఖ,మంత్రి సీతక్క,మంత్రి అడ్లూరి లక్ష్మణ కుమార్ పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలోని దేవాదాయ శాఖ మంత్రి కార్యాలయంలో మేడారం మాస్టర్ ప్లాన్ సమీక్షా సమావేశం జరిగింది.ఈ సమావేశం మంత్రి కొండా సురేఖ నేతృత్వంలో జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎండోమెంటు ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామాయ్యర్, ములుగు కలెక్టర్ దివాకర్ పాల్గొన్నారు.పూజారుల సూచనలతోనే ఆధునీకీకరణ పనులు..మాస్టర్ ప్లాన్ నిర్వహణ బాధ్యతలు చేపట్టిన సంస్థకు పలు కుంభమేళాలు నిర్వహించిన అనుభవం ఉందని అధికారులు మంత్రులకు వివరించారు. సమ్మక్క సారలమ్మ పూజారుల సూచనల మేరకు మేడారం దేవాలయ ప్రాంగణ నూతన నమూనాను మంత్రులు ప్రత్యేకంగా పరిశీలించారు. నమూనాలో చేయాల్సిన మార్పులపై మంత్రులు సూచనలు చేశారు. సమ్మక్క సారలమ్మ పూజారులతో చర్చించి వారి అభిప్రాయం మేరకు ఆధునికరణ పనులు చేపట్టాలని నిర్ణయించారు. భక్తుల సందర్శనార్థం అమ్మవారి గద్దెల ఎత్తు పెంచాలని పూజారులు ప్రభుత్వం దృష్టికి తీసుకురాగా... ఈ మేరకు నమూనా మార్చాలన్నారు. భక్తుల సందర్శనార్థం సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు గోవిందరాజుల గద్దెలు ఒకే వరుస క్రమంలో ఉండేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ క్రమంలో ఎటువంటి జాప్యం లేకుండా సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను భక్తులు దర్శించుకునేందుకు అనువుగా ఉంటుందని మంత్రులు చెప్పారు. గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమ్మక్క సారలమ్మ సేవ కోసం జాతర సమయంలో భక్తులకు సహాయపడేందుకు వాలంటీర్లను నియమించాలన్నారు. మాస్టర్ ప్లాన్ లో భాగంగా దాన్ని క్రమబద్ధీకరించే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు.డిసెంబర్ వరకు ఎంతమేరకు పనులు పూర్తవుతాయో చెప్పాలన్నారు. మాస్టర్ ప్లాన్లో మొత్తం రెండు ఫేజుల్గా స్థానికంగా అభివృద్ధి పనులు చేపడుతున్నరని అన్నారు.మేడారం జాతర నిర్వహణకి 150 కోట్లు..జాతర నిర్వహణ ఏర్పాట్లు, మేడారం మాస్టర్ ప్లాన్ డిజైన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి ,ఆయన అనుమతి తీసుకున్న తర్వాత ముందుకు వెళతామన్నారు. మేడారం అభివృద్ధి ప్రతి దశలో పూజారులను భాగస్వామ్యం చేస్తామన్నారు.శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు జరిగితే మేడారం జాతర మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.జాతర సమయంలో ప్రయాణికుల వాహనాల రాకపోకలకు సరైన విధంగా ఉండేలా నమూనా రూపకల్పన చేయాలన్నారు.భక్తులకు రక్షిత మంచినీటి సౌకర్యం అందించాలని మంత్రి సురేఖ సూచించారు.బెల్లం కింద పడకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి అడ్లూరి సలహానిచ్చారు. బ్యాటరీ ఆధారిత వాహనాలను వినియోగించుకో వాలన్నారు. క్రౌడ్ మేనేజ్ మెంటుకి ఏఐ ఎనబుల్డ్ కెమెరాలను ఉపయోగించాలన్నారు.ఇందిర మహిళ క్యాంటీన్లకు పెద్దపీట.జాతర వెళ్ళే దారి వెంట ఇందిరా మహిళా క్యాంటీల ద్వారా తినుబండారాలను అందే విధంగా చూడాలన్నారు. అవసరమైతే అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలను వివిధ ప్రదేశాల్లో ఉపయోగించుకొని తగు సేవలు భక్తులకు అందజేయాలన్నారు. జాతర విజయవంతం రహదా రులపై ఆధారపడి ఉంటుందని,అందుకే, మేడారం ఊరట్టం, మేడారం కన్నెపల్లితో పాటు మరో నాలుగు మార్గాల విస్తరణ పనులు చేపడుతున్న వివరాలు మంత్రులకు అధికారులు తెలిపారు. జాతీయ రహదారుల అధికారులతో మరొకసారి సమావేశం ఏర్పాటు చేయాలని మంత్రులు నిర్ణయించారు.

## రెవిన్యూ శాఖ అధికారుల అండతో కొందరు మీసేవ నిర్వాహకుల దందా..

మీసేవ... అక్రమాలకు తోవ..

నకిలీ ధృవపత్రాలకు చిరునామాగా కొన్ని మీ సేవ కేంద్రాలు...

అధిక రుసుము వసూలు చేస్తున్న మీ సేవ కేంద్రాలు..

మీ సేవ కేంద్రాల్లో లోపించిన పర్యవేక్షణ..

నకిలీ సెటిల్ మెంట్ పట్టాల సృష్టి ఆ మీసేవా లోనే...


అక్రమ దస్తాల సృష్టికి నిలయం ..

వెంకటాపురం మండలంలోని ఓ మీసేవ...

మీసేవా అడ్డాగా భూ సెటిల్ మెంట్ దందాలు..

నిబంధనలకు విరుద్ధంగా మీసేవ నిర్వాహకులు ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు : ఈ డిస్టిక్ మేనేజర్ దేవేందర్.

**ప్రభాతవార్త వెంకటాపురం :** ములుగు జిల్లాలోని కొన్ని మీసేవ సెంటర్ల నిర్వాహకులు అక్రమ సంపాదనకు అడ్డదారులు వెతుకుతున్నారనే ఆరోపణలు అనేకం ఉన్నాయి. ఏజెన్సీలో అత్యంత కీలకంగా ఎస్టీ కుల నకిలీ ధ్రువపత్రాలు జారీకి మొదటి అడుగు ఆ మీసేవ నుండే పడుతుందని జోరుగా ప్రచారం జరుగుతోంది..ఇదే కాకుండా కొందరు మీసేవ నిర్వాహకులు తహశీల్దార్ కార్యాలయాలలో భూమార్పిడి, క్రయవిక్రయాలు, నోటరీ దందాలో ముందంజలో ఉన్నారనేది బహిరంగ రహస్యమే. కొందరు మీసేవా అడ్డాగా సెటిల్ మెంట్ దందాలు చేస్తున్నారనే బహిరంగ చర్చ కొనసాగు తోంది. మీసేవా నిర్వహిస్తూ... ప్రజల అవసరాలను, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని అక్రమ సంపాదనకు తెరలేపుతున్నారు. కొందరు నిర్వాహకులు .భూమి క్రయ విక్రయాలకు సంబంధించి అఫిడవిట్, నోటరీలలో కొందరు మీసేవ నిర్వాహకులు రాసిచ్చిందే రెవెన్యూ శాఖలో శాసనం. మీసేవ కేంద్రంలో ధరణి పోర్టల్ ఉన్నప్పటి నుండి నేటి భూభారతి వెబ్సైట్ వరకు స్లాట్ బుక్ చేయడం దగ్గర నుండి తహశీల్దార్ కార్యాలయంలో థంబ్ పడే వరకు కదలిక వీరి కనుసన్నల్లోనే ఉంటుంది..మీ సేవ గుర్తింపు రద్దు చేసినా మార్పు రావడం లేదా..గతంలో కొన్ని మీ సేవ కేంద్రాలు నిబంధనలకు విరుద్ధంగా అధిక రుసుము వసూలు చేస్తున్నారని పలుమార్లు వాటి లైసెన్సులు రద్దు చేసి సేవలు నిలుపుదల చేశారు. అయినా కొందరు మీ సేవల నిర్వహణకుల్లో మార్పు రావడం లేదని ప్రజలు ఆరోపిస్తూ ఉన్నారు.మీ సేవ కేంద్రాల నిర్వాహకులు మ్యుటేషన్, సక్సేషన్, పార్టిషన్ పేరుతో రైతుల చేత రుసుము కట్టిస్తూ ఉన్నారు.కానీ కొందరు నిర్వాహకులు దీన్ని ఆసరాగా చేసుకొని నిర్దేశిత రుసుము కంటే ఎకరానికి వెయ్యి రూపాయలు నుండి రెండు వేల రూపాయలు అదనంగా ముక్కుపిండి వసూలు చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. చిరుతపల్లి గ్రామానికి చెందిన ఒక రైతు అవగాహన రాహిత్యంతో తెలిసి తెలియక వారసత్వం భూములకు సక్సెషన్ చేయడానికి 2500 రూపాయలు ప్రభుత్వానికి కట్టాల్సి ఉండగా 12 ఎకరాలకు 32000 వేల రూపాయలు కట్టినప్పటికి ప్రయోజనం లేకుండా పోయిందని మళ్ళీ 32 వేల రూపాయలు కట్టాల్సి వచ్చిందని రైతు ఆవేదన వ్యక్తం చేసాడు. ఏజెన్సీలో మీ సేవ కేంద్రాల్లో నిత్యం జరిగే మోసాల పైన పర్యవేక్షణ చేసి అమాయక రైతులను, ప్రజలను కాపాడాలని ఆదివాసీ సంఘాలు కోరుతున్నాయి..నిబంధనలకు విరుద్ధంగా మీసేవ నిర్వాహకులు ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు.. ఈ డిస్టిక్ మేనేజర్ దేవేందర్. వాజేడు, వెంకటాపురం, జగన్నాధపురం, పేరూరు, వాజేడు, ఆలుబాకా, పాత్రపురం, మొర్రివానిగూడెం మీసేవ కేంద్రాలను ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. మీసేవ కేంద్రాలను ప్రజలకు అందుబాటులో ఉండి ఈఎస్డి ప్రకారం మీ సేవ కేంద్రాన్ని నిర్వహించాలని సూచించారు. మీసేవ, భూభారతి ఇతర అంతర్జాల సేవలను ప్రజలకు అందించాలన్నారు.సిటిజెన్ చార్టర్,భూభారతి కి సంబంధించిన ఫ్లెక్సీలు, మీసేవ లోగో, తాహాసిల్దార్, ఈడీఎం, పరిష్కారం కాల్ సెంటర్ల యొక్క ఫోన్ నెంబర్లు తప్పనిసరిగి ఆదేశించారు. కళ్యాణ లక్ష్మి,జనన మరణ ధ్రువీకరణ సర్టిఫికెట్లు ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని, ప్రజల పట్ల సున్నితంగా ఉంటూ వారికి మీసేవ సర్వీసులను అందజేయాలన్నారు.నిర్ణీత రుసుము కంటే ఎక్కువ రుసుము దరఖాస్తుదారుడు నుంచి తీసుకున్నట్లయితే ఆ మీసేవ సెంటర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



చిడెం.రవి నిర్వహిస్తున్న టెక్నికల్ మీసేవ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఈడీఎం దేవేందర్.

## "కవిత " పలుకులతో...

## నాలుగు ముక్కలైన నాల్గు స్తంబాలాట...

హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త

మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారాలపట్టి ముద్దుల బిడ్డ కవిత పలుకులు టిఆర్ఎస్ నాలుగు స్తంభాలు కాస్త నాలుగు ముక్కలైంది. కెసిఆర్ కు నాలుగు స్తంభాలుగా కేటీఆర్ హరీష్ రావు, కవిత,సంతోష్ రావు ఉన్నారు. చేతులారా పార్టీని కేసీఆర్ పరువును భ్రష్టు పట్టించడం కవిత పలుకులు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇంటి పరువును బజారున పెట్టే ప్రయత్నం తాపత్రయం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని వాదనలు ఉన్నాయి. తండ్రికి వెన్నుపోటు అల్లుడితో ఉందని గ్రహించిన కవిత ఆ రోజే ఎందుకు బయటపడలేదని సంతోష్ రావు వెన్నంటి ఉండే దొంగని అప్పుడే ఎందుకు చెప్పలేదని విమర్శలు ఉన్నాయి. వీరి వల్లనే పార్టీకి తండ్రికి అపవాదులు చుట్టుకుంటున్నాయనడం వెనక మతలాబులపై రాష్ట్రంలో, జిల్లాల్లో చర్చ నడుస్తున్నది. రాష్ట్ర ప్రజలను డైవర్షన్ చేసి రాజకీయ పబ్బం గడిపే పన్నాగమని మరికొందరు అంటున్నారు. ఉద్యమంలో పాలుపంచుకొని రాష్ట్ర సాధనలో కారకులైన ఎందరో మహా నేతలు ఇప్పుడు నేడు పార్టీకి దూరం కావడానికి ఈ ఇద్దరే అనడం ఎంతవరకు నిజం. షర్మిల వర్సెస్ కవిత...రాజశేఖర్ మరణానంతరం, జగన్ జైలు పాలు తో ప్రత్యక్షంగా రాజకీయంలోకి వచ్చిన షర్మిల అన్న కోసం పాదయాత్ర ప్రారంభించిది. ఎన్నో రాజకీయ ఒత్తిడిలు ఎదుర్కొంది. అన్నకు పగ్గాలు వచ్చేవరకు పోరాడింది. రాజకీయ నేపథ్యమున్న కుటుంబం అయినప్పటికీ తండ్రి చాటుగా పెరిగిన బిడ్డగా ఆమె నేపథ్యం. అయినప్పటికీ తండ్రి మరణం రాజకీయ ఓనమాలు నేర్చుకొని ప్రత్యర్థులకు తన సత్తా చాటి అన్న జగన్కు రాజకీయ మనుగడ ఇచ్చింది. అయినప్పటికీ అన్నా చెల్లెల మధ్య బేధ అభిప్రాయాలు వచ్చి విడిపో యారు. తనతోనే వైఎస్ఆర్ కాంగ్రెస జగన్ పార్టీ నిలబడిందని చెప్పిం ది. అట్లాంటి సుదీర్ఘ ప్రయాణం చేసి రాజకీయ అనుభవం ఉండి నేడు చతికిల బడడం అందరికీ తెలిసిందే. ఇక్కడ కవిత తండ్రి చాటు బిడ్డగా గారాల పట్టిక తండ్రి వెనుక ఉండి పదవులనే ఆశించడమే కాకుండా ఆస్తులు కూడబెట్టుకు న్నట్టు వాదనలు ఉన్నాయి. తాను ఎన్నడూ స్వయంగా రాజకీయ పోరాటాలు చేయలేదని కేవలం తండ్రి వెనుక బిడ్డగా ఆమెకు ప్రాధాన్యత దక్కిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అలాంటి కవిత నేడు బయటకు వచ్చి రాష్ట్ర రాజకీయాలలో తన సత్తా చాటుతానని చెప్పడం ఆ సత్తాను నిలబెట్టుకోవడం సాధ్యం కాదని పలువురు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అలజడి లేని కవితా పలుకులు కవిత బుధవారం టిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ అయిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడిన తీరు రాష్ట్రం లో ఎలాంటి అలజడులు ప్రకంపనాలు సృష్టించలేదు. అదిగాక ఆమె వెంట నడిచే రాష్ట్ర నాయకులు ఎక్కడ కనబడలేదు. ఆస్తి పంపకాలు జరిగిన మనస్పర్ధలు నేడు ఆమెను ఈ విధంగా మాట్లాడడానికి కారణాలు అ య్యాయని అంటున్నారు. కవిత పలుకులతో రాష్ట్ర రాజకీయాలలో ఎలాంటి మార్పులు జరగవని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. కవిత పార్టీ పెట్టిన కవిత వెంట ఉండే నాయకులు తక్కువ శాతమే ఉంటుందని రాజకీయ విశ్లేష కులు భావి స్తున్నారు. చాలామంది ఆమె మాటలు కొట్టి పారేస్తున్నారు. స్వా ర్థం కోసం నాలుగు రాజకీయ మాటలు మాట్లాడితే అది రాజకీయం కాదని భావిస్తున్నారు.

## 5వ తేదీన జీపీఓలకు నియామకపత్రాలు జారీ

సీసీఎల్ఏ, రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ కుమార్

అభ్యర్థుల తరలింపునకు తగిన ఏర్పాట్లు చేయాలి..

**హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త :** గ్రామ పరిపాలన అధికారులుగా ఎంపికైన అభ్యర్థులు నియామక పత్రాలు అందుకోవడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సిసిఎల్ఏ మరియు రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ కుమార్.. సూచించారు. బుధవారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ ..అదనపు కలెక్టర్ జి.సంధ్య రాణి తో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఈ వీసీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ కుమార్ మాట్లాడు తూ.. భూ భారతి చట్టం అమలులో భాగంగా...జీపీఓల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పరీక్ష నిర్వహించిందని తెలిపారు. ఇందులో భాగంగా ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన హైటెక్స్ లో సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసేం దుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం ఉచిత రవాణా సదుపాయాన్ని కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. అలాగే అభ్యర్థులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. అన్ని జిల్లాల్లో పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు సమాచారం అందించాలని సూచించారు. వారిని హైదరాబాద్ తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. ఆయా జిల్లాల నుంచి ప్రత్యేక బస్ లలో వారిని నిర్ణీత సమయానికి తరలించాలని సూచించారు.వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాకు సంబంధించి 165 మంది గ్రామ పరిపాలనాధికా రులుగా నియామక పత్రాలు తీసుకోనున్నారని... ఇందుకు తగ్గ పటిష్ట ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశిస్తు తగు చర్యలు తీసుకొంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ విసిలో డి ఆర్ వో విజయలక్ష్మి, కలెక్టరేట్ ఏవో విశ్వప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ సంబంధం అడ్డుతోనే డబుల్ మర్డర్..

**-జూన్ 25న కవిత భర్త కుమారస్వామి మర్డర్..**

**-పథకం ప్రకారమే గత నెల 3న వర్షిణీ హత్య**

**-క్షుద్రపూజలుగా చిత్రీకరించిన వైనం**

**-హత్య కేసును చేధించిన కాటారం పోలీసులు..**

**-హత్య కేసును చేధించిన పోలీసులను అభినందించిన ఎస్పీ కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

కాటారం పోలీస్ స్టేషన్‌లో గత నెల ఆగష్టు 25న నమోదు అయినటువంటి కప్పల వర్షిణీ హత్య కేసుకు సంబంధించిన వివరాలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ప్రెస్ మీట్ ద్వారా వివరాలు వెల్లడించారు. జిల్లా ఎస్పీ కథనం మేరకు..గత నెల 28న కాటారం పోలీస్ స్టేషన్ పరిధిలో కమలాపూర్ క్రాస్ రోడ్డు సమీపంలో ఒక గుర్తుతెలియని అమ్మాయి మృతదేహం నేషనల్ హైవే పక్కన పడి ఉందని, శవానికి చుట్టు పక్కల క్షుద్ర పూజలు చేసినట్టుగా ఆనవాళ్లు ఉన్నాయని సమాచారం రాగా కాటారం ఎస్సై ఆకుల శ్రీనివాస్, కాటారం సిఐ నాగార్జున రావు, కాటారం డిఎస్పి సూర్యనారాయణ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా అట్టి చనిపోయిన అమ్మాయి కప్పల వర్షిణీ తండ్రి కుమారస్వామి వయస్సు 22 సంవత్సరాలు కులం బెస్త నివాసం ఒడితల గ్రామం చిట్యాల మండలం అని ఇట్టి అమ్మాయి గత నెల 3వ తేదీ నుండి కనిపించడం లేదని వర్షిని తల్లి అయిన కప్పల కవితస్థానిక పోలీస్ స్టేషన్ అయిన చిట్యాలలో గత నెల 6న ఫిర్యాదు చేసినట్లుగా అప్పటి నుండి తన కూతురు గురించి తాను, వారి కుటుంబ సభ్యులు, పోలీసు వారు ఆచూకీ కోసం గాలిస్తున్నారని తెలిపి, నా కూతుర్ని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజల కోసం చంపి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేయగా, అట్టి ఫిర్యాదుపై హత్య కేసు నమోదు చేసిన కాటారం పోలీసు వారు కాటారం డిఎస్పి సూర్యనారాయణ ఆధ్వర్యంలో కాటారం సిఐ నాగార్జున రావు విచారణ చేపట్టడం జరిగింది. కాగా మంగళవారం కాటారం సిఐ నాగార్జున రావు తన సిబ్బందితో గంగారం క్రాస్ రోడ్ సమీపంలో వాహన తనిఖీ చేస్తుండగా టీవీఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్ పైన మృతురాలి తల్లి అయిన కప్పల కవిత, మరొక వ్యక్తితో కొయ్యూరు నుండి కాటారం వైపుగా వస్తుండగా పోలీసు వారిని చూసి తమ వాహనాన్ని అక్కడే వదిలేసి పారిపోయే ప్రయత్నం చేయగా పోలీసు వారు వెంబడించి పట్టుకొని విచారించగా వారి నేరమును అంగీకరించినట్లు తెలిపారు. ఈమేరకు పోలీసు విచారణలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు.

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం ఒడితల గ్రామానికి చెందిన కప్పల కుమారస్వామి తండ్రి సమ్మయ్య వయసు 50 సంవత్సరాలు వృత్తి వ్యవసాయం నివాసం ఒడితల గ్రామం చిట్యాల మండలం అను వ్యక్తికి తన మొదటి భార్య చనిపోగా గత 24 సంవత్సరముల క్రితం కొయ్యూరు మండలం తాడిచర్ల గ్రామానికి చెందిన మాదరవేణి కవితను రెండో వివాహం చేసుకోగా వీరి ఇరువురికి ఇద్దరు ఆడ సంతానం కాగా వారిలో పెద్ద అమ్మాయి కప్పల వర్షిణీ(22), చిన్న అమ్మాయి కప్పల హన్సిక వయసు 21 సంవత్సరములు కాగా చిన్న అమ్మాయికి వివాహమై ఇంటి నుండి వెళ్లిపోగా ఒడతల గ్రామంలో పెద్దమ్మాయి వర్షిణీతో పాటు భార్యభర్తలు వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు. కాగా గత ఐదు సంవత్సరముల క్రితం కవిత భర్తకు పక్షవాతం వచ్చి ఇంటికి పరిమితం అవడం జరిగినదన్నారు. కాగా కప్పల కవితకు తన గ్రామానికి చెందిన అవివాహితుడైన జంజర్ల రాజ్ కుమార్ తండ్రి మారయ్య వయసు 24 సంవత్సరాలు అనే వ్యక్తితో పరిచయం ఏర్పడి అట్టి పరిచయం అక్రమ సంబంధంగా మార్పు చెంది, గత మూడు సంవత్సరముల నుండి వీరు ఇరువురు తరచూ కలుసుకునేవారన్నారు. ఇట్టి విషయం కొన్ని నెలల క్రితం కప్పల కవిత భర్త ఆయన కుమారస్వామికి తెలియడంతో కుటుంబంలో తరచూ తగాదాలు జరుగుచున్నవని, కాగా రాజ్ కుమార్ కవితలు ఇరువురు కలుసుకునుటకు భర్త అడ్డం వస్తున్నాడని, అట్టి అడ్డును తొలగించాలని జూన్ 25న తన కూతురు ఇంట్లో లేని సమయంలో మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో పక్షవాతం వచ్చి తన ఇంట్లో మంచంపై పడుకొని ఉన్న భర్తను కవిత కదలకుండా కాళ్లు పట్టుకోగా రాజ్ కుమార్ నోరు మూసి గొంతు నొలిమి హత్య చేసి, అక్కడి నుండి వెళ్లిపోగా భార్య కవిత తన భర్త అనారోగ్య కారణంతో చనిపోయాడని ఊరివారిని, బంధువులని అందరినీ నమ్మించి అంత్యక్రియలు జరిపించారు. తర్వాత కొన్ని రోజులకు ఇట్టి విషయమై తన పెద్ద కూతురైన వర్షిణీ తరచూ తన తల్లిని నిలదీయడంతో తన తల్లిని కలవడానికి తరచూ వస్తున్న రాజ్ కుమార్‌ని అడ్డుకోవడం వంటివి చేయడంతో ఉన్న ఈ ఒక్క అమ్మాయిని అడ్డు తొలగిస్తే, అక్రమ సంబంధానికి ఎటువంటి అడ్డంకులు ఉండవని రాజ్ కుమార్ తెలుపగా దానికి అంగీకరించిన కవిత ఇద్దరు కలిసి ముందస్తు పన్నాగంతో గత నెల 2న అర్ధరాత్రి అనగా తెల్లవారితే 03/08/2025 ఉదయం రెండు గంటల సమయంలో ఇంట్లో గాఢ నిద్రలో ఉన్న తన కూతురు వర్షిణీని తన భర్తను చంపిన విధంగానే ఇరువురు కలిసి హత్య చేసి మృతురాలిని తన ఇంట్లో ఉన్న సంచిలో మూటకట్టి అట్టి మూటకు తన ఇంట్లో ఉన్న దండం వైరుని తెంచి కట్టి వారి ఇంటి వెనకాల ఉన్న చెట్ల పొదలలో దాచిపెట్టి, అదే రోజు రాత్రి సమయంలో అట్టి మూటను అక్కడి నుండి ఒడితల గ్రామ శివారులో ఉన్న గవర్నమెంట్ హాస్పిటల్ వెనకాల ఉన్న దుబ్బగట్టు గుట్ట చెట్ల పొదలలో పడవేసినారని, కాగా గత నెల 6న కప్పల కవిత చిట్యాల పోలీస్ స్టేషన్‌కి తన బంధువుల ఒత్తిడి మేరకు తన కూతురైన వర్షిణీ కనిపించడం లేదని ఫిర్యాదు చేయగా చిట్యాల పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారన్నారు. అది అలా ఉండగా దుబ్బగట్టు గుట్టలో దాచిన శవంను రాజకుమార్ రెండు రోజులకు ఒకసారి వెళ్లి చూసి వస్తూ అట్టి శవాన్ని ఎవరైనా చూస్తే వారి ఇరువురి పైకి వస్తుందనే భయంతో గత నెల 25 సాయంత్రం ఏడు గంటల సమయంలో అట్టి శవాన్ని రాజ్ కుమార్ యూరియా సంచిలో ఉంచి దానికి తాడు కట్టి తనకు చెందిన టీవీఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్ పైన మధ్యలో శవాన్ని ఉంచుకొని ఒడితల గ్రామం నుంచి తీసుకొని వచ్చి కమలాపూర్ క్రాస్ రోడ్ దాటిన తర్వాత కాటారం వైపుగా నేషనల్ హైవేకి పక్కన పడేయడం జరిగిఎనదని పడవేయడం చేసే క్రమంలో ఇట్టి హత్య వారి పైకి రాకూడదని పోలీసువారి దృష్టి మరల్చడం కోసం రాజకుమార్ యూట్యూబ్ ద్వారా క్షుద్ర పూజల పైన అనేక వీడియోలు చూసి అట్టి వీడియోల ద్వారా క్షుద్ర పూజలు ఏ విధంగా చేస్తారు అనేది తెలుసుకొని శవం పైన పసుపు, కుంకుమ చల్లి, నిమ్మకాయలు ఉంచి శవం చుట్టూ ఇనుప మేకులు కొట్టి క్షుద్ర పూజలు చేసి చంపినట్లుగా చిత్రీకరించి అక్కడ నుండి ఒడితల గ్రామానికి వెళ్లిపోయి ఎవరికి ఏమీ తెలియనట్లుగా ఎవరింట్లో వారు ఉండగా కప్పల కవిత తన భర్తను మరియు కూతుర్ని చంపిన విషయం ఎప్పటికైనా బయటకి వస్తుందన్న భయంతో రాజ్ కుమార్‌తో కలిసి గ్రామం నుండి వెళ్లిపోయి మహారాష్ట్రలో ఏదో ఒక పని చేసుకుంటూ ఇద్దరం కలిసి జీవిద్దాం అనే ఆలోచనతో రాజ్ కుమార్ తో పాటు ఎక్సెల్ బండి పైన ఒడితల గ్రామం నుండి బస్వాపూర్ రోడ్డు మీదుగా కొయ్యూరు నుండి గంగారం క్రాస్ మీదుగా మహారాష్ట్ర వెళ్లే ఉద్దేశంతో వస్తూ ఉండగా పోలీసు వారు వారిని పట్టుకుని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించడం జరిగినదని తెలిపారు. ఈ సందర్భంగా ఇట్టి హత్య కేసులను చాకచక్యంగా చేదించిన కాటారం డిఎస్పీ సూర్యనారాయణని విచారణ అధికారి సిఐ నాగార్జున రావుని, కాటారం ఎస్సై శ్రీనివాస్‌ని, సిబ్బందిని, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ప్రత్యేకంగా అభినందించినట్లు తెలిపారు.



## బీఎన్ఆర్‌కెఎస్ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

*రఘునాథపల్లి, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :*

టిబిఎన్ఆర్ కేస్ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రం పిలుపుమేరకు బుధవారం మండలకేంద్రంలో అంబేద్కర్ విగ్రహంవద్ద అసెంబ్లీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేరిన సందర్భంగా సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి రసమల్ల కొమురయ్య, జిల్లా అధ్యక్షులు తుడి అంజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు నాగిళ్ల రాజు, జిల్లా ఉపాధ్యక్షులు అమరోజి బాబు, జిల్లా కార్యదర్శి చింతా జోజి, జిల్లా కార్యదర్శి పోకల శ్రీనివాస్, రఘునాథపల్లి మండల అధ్యక్షులు కొట్టే ప్రేమ్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శి కొయ్యడ యాదగిరి, మండల కోశాధికారి చెరుకు రాజు తదితర కార్మికులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## పాముకాటుకు బాలిక మృతి..

**ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో దొరకని వైద్యం**

*భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 3, ప్రభాతవా*



ఇంట్లో నిద్రిస్తున్న బాలికను పాము కాటేయడం మృత్యువాత పడిన ఘటన జంగేడులో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. కుటుంబీకులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి మునిసిపాలిటీ పరిధిలోని జంగేడుకు చెందిన గూడెపు మల్లయ్యరేష్మ దంపతుల రెండో కుమార్తె సాన్విశ్రీ (9) పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో 4వ తరగతి చదువుతోంది. రోజుమాదిరిగానే కుటుంబ సభ్యులంతా మంగళవారం రాత్రి వేళా ఇంట్లో నిద్రిస్తున్నారు. ఈ క్రమంలో అర్ధరాత్రి అందాద 1 గంట సమయములో ఇంటి పైకప్పు నుండి పాము సాన్విశ్రీ నిద్రిస్తున్న బెడ్పై పడి ఆమె చెవిపై కాటేసింది. దీంతో నిద్రలోం చి మేల్కొని ఏడవడంతో తల్లిదండ్రులు మేల్కొనేసరికి పాము పరుగులు తీయడాన్ని గమనించారు. ఆ వెంటనే చిన్నారిని పాము కరిసిందని నిర్ధారించుకొని చికిత్స నిమిత్తం మొదలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించగా పాముకాటుకు ఇక్కడ సరైన మెడిసిన్ లేదని వెంటనే వరంగల్ లోని ఎంజీఎం కు తరలించాలని చెప్పడంతో కుటుంబ సభ్యులు బాలికను ఓ ప్రైవేటు వాహనంలో తరలిస్తుండగా అపస్మారక స్థితికి వెళ్లి పరిస్థితి విషమించి మృ త్యువాత పడింది. చిన్నారి మృతితో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. గ్రామంలో సైతం ఈ విషాధ ఘటన అందరిని కలిచివేసింది.

## ప్రమాదవశాత్తు బావిలో పడి యువకుడు మృతి.

*చిట్యాల, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:*

మండలంలోని దూత్ పల్లి గ్రామానికి చెందిన రాపాల ప్రశాంత్ (27) ప్రమాదవశాత్తు బావిలో పడి బుధవారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. వివరాలు ఎలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ప్రశాంత్ గ్రామపంచాయతీ సిబ్బంది గా పనిచేస్తు ఉండేవాడని తెలిపారు. తన తల్లితో కలిసి పత్తి చేను వద్దకు కలుపు తీయడానికి వెళ్లినట్లు చెప్పారు. అక్కడ ఉన్న పాడుబడ్డ బావిలో ప్రమాదవశాత్తు కాలుజారి పడినట్లు పేర్కొన్నారు. గమనించిన తల్లి శబ్దం విని బావిలోకి వెళ్లి చూసేసరికి చెప్పులు నీటిపై తేలేయని, గ్రామస్తుల సహకారంతో బావిలో వెతకగా ప్రశాంత్ శవం బయటపడినట్లు తెలిపారు. మృతుడి తల్లి ఐలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పోస్టుమార్టం నిర్వహించినట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు. ఇది ఇలా ఉండగా బావిలో పడి ప్రశాంత్ మృతి చెందాడని సమాచారం అందుకున్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి ఆస్పత్రికి వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ పరంగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయన వెంట మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, జిల్లా నాయకుడు దొడ్డి కిష్టయ్య, యూత్ నాయకుడు గోల్కొండ నాగరాజు, శంకర్, బుర్ర మల్లేష్ తదితరులు ఉన్నారు.



కాటారం వార్త

# కూరగాయాల అలంకరణలో గణనాధుడు

-ఆకట్టుకున్న మంథని రోడ్ కాలనీ వాసుల గణపతి

-స్వామి వారిని దర్శించుకున్న పోలీస్ అధికారి శంకర్ రెడ్డి

-నేడు అయిత శకుంతల దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం

కాటారం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని మంథని రోడ్ కాలనీ వాసులు ప్రతిష్టించిన గణనాధున్ని బుధవారం అయిత శకుంతల దంపతులు వివిధ రకాల కూరగాయాలతో గణనాధున్ని అలంకరించారు.



కూరగాయాలతో అలంకరించిన గణనాధుడు చూపరులను ఆకట్టుకుంది. ఎంతో భక్తిశ్రద్ధలతో గణనాధున్ని కూరగాయలతో అలంకరించడం పట్ల మంథని రోడ్ కాలనీ వాసులు, మహిళలు అయిత శకుంతల దంపతులను అభినందించారు. ఈసందర్భంగా గణానాధుని వద్ద వేద మంత్రోచ్ఛరణాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి వద్ద భక్తి శ్రద్ధలతో భక్తా విభావరి సంగీతాన్ని ఆలపించారు. అదేవిధంగా నేడు గణపతి మండపం వద్ద అయిత శకుంతల దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం గతంలో కాటారం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వర్తించిన శంకర్ రెడ్డిని కార్యక్రమాన్ని నిర్వహించగా కమిటీ సభ్యులు,



మంథని రోడ్ కాలనీ వాసులు, గణేష్ భక్తులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నర్సింగాపూర్ గణేష్ మండపం వద్ద అన్నదానం

మహాముత్తారం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త



మహాముత్తారం మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నర్సింగాపూర్ గణేష్ మండపం వద్ద కోరండ్ల లక్ష్మారెడ్డి, గంట దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులకు, గణపతి భక్తులకు బుధవారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. గణేష్ మండపం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు పిల్లలకు అక్షరా అభ్యాసం చేయించి గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు నిర్మల, స్వరూప, సంధి సుధాకర్ రెడ్డి, పుల్లారెడ్డి, సమ్మిరెడ్డి, తిరుపతి, లక్ష్మయ్య, సంపత్, రాజు, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## మహాముత్తారం పిఏసిఎస్‌ను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్

మహాముత్తారం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త



మహాముత్తారం మండలకేంద్రంలోని పిఏసిఎస్ కార్యాలయాన్ని కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా స్టాక్ రిజిష్టర్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేసి సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. యూరియా సరఫరాలో రైతులు ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని, అందరికీ సరిపడా యూరియాను అందించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా బీసీ బాలుర వసతి గృహన్ని, మహాముత్తారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు త్రాగునీరు, మరుగుదొడ్లు, భోజన విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వారివెంట తహశీల్దార్ డి.శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారిణీ గడ్డం అనూష, వార్డెన్ రాజు, పిఏసిఎస్ సిఈఓ మార్క శ్రీధర్ గౌడ్, సిబ్బంది ఉన్నారు.

## అన్నదానం మహా ప్రసాదం

-కొండ్రవాడ వినాయకుని వద్ద అన్న ప్రసాద వితరణ

కాళేశ్వరం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం కొండ్ర వాడలోని వినాయకుని వద్ద కొండ్రవాడ సభ్యులు గణనాధునికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చన, నిర్వహించారు. మండపం వద్ద మల్లోజు రవీణా-రాజేంద్రప్రసాద్ దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాద వితరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అన్నదానం మహా ప్రసాదం అని అన్నారు. కొండ్ర శ్రీనివాస్ గౌడ్, కాటారపు శేఖర్ గౌడ్, తోట శ్రీను, బండి శ్రీనివాస్, గంట వెంకటస్వామి, తాటి సమ్మయ్య, కంకుణాల బాపు, సుంకరి పవన్, తదితరులు పాల్గొన్నారు

## ఖంగుతిన్న పిఏసిఎస్ అధికారులు..! ఫోర్జరీ సంతకంతో యూరియ బస్తాలు

-30బస్తాలు ఫోర్జరీ సంతకంతో తీసుకున్నట్లు వెల్లడి..

-యామన్‌పల్లి రైతులుగా గుర్తించిన పిఏసిఎస్ అధికారులు..!

-యూరియ బస్తాలను రికవరీ చేసుకున్న పిఏసిఎస్ అధికారులు

మహాముత్తారం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలోని పిఏసిఎస్ ఆధ్వర్యంలో రైతులకు యూరియ బస్తాలను సరఫరా చేస్తుండగా ఫోర్జరీ ఘటన వెలుగులోకి వచ్చింది. యూరియా కొరతతో రాష్ట్ర వ్యాప్తంగా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మహాముత్తారం మండలంలోని యామన్‌పల్లి గ్రామానికి చెందిన రైతులు అత్యంత చాకచక్యంగా అతి తెలివి తేటలతో అధికారి సంతకాన్నే ఫోర్జరీ చేసి 30యూరియా బస్తాలను పొందినట్లు తేటతెల్లం అయ్యింది. స్టాక్ వివరాలతో పిఏసిఎస్ అధికారులు 30యూరియా బస్తాలు తేడా రావడంతో ఖంగు తిన్నారు. దీంతో అప్రమత్తమైన పిఏసిఎస్ అధికారులు, సిబ్బంది సీసీ టీవీ పుటేజీలను పరిశీలించగా 30యూరియా బస్తాలను యామన్‌పల్లి రైతులు ఫోర్జరీ సంతకం చేసి తీసుకు వెళ్లినట్లు తెలిసింది. దీంతో సదరు రైతులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టగా, ఫోర్జరీ సంతకం చేసిన మాట వాస్తవమేనని, అట్టి బస్తాలను తిరిగి పిఏసిఎస్ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు.

## స్వామివారిని దర్శించుకోవడం మహా అదృష్టం

-ప్రత్యేక పూజలు నిర్వహించిన చైర్మన్ బక్కి వెంకటయ్య

కాళేశ్వరం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం శైవక్షేత్రంగా వెలుగొందుతున్న శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కుటుంబ సమేతంగా బుధవారం దర్శించుకున్నారు. ముందుగా త్రివేణి సంఘమాన్ని సందర్శించి జలాభిషేకం చేశారు. వారికి దేవస్థానం అర్చకులు, తూర్పు రాజగోపురం నుండి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ముక్తీశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శుభానందా దేవి ఆలయంలో, కుంకుమార్చన చేశారు. వారికి దేవస్థానం ఈవో ఎస్ మహేష్, స్వామివారి శేష వస్త్రములతో సన్మానం చేశారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈసందర్భంగా చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ.. దట్టమైన అడవి స్వచ్ఛమైన ప్రదేశంలో గోదావరి నది ఒడ్డున కొలువైనటువంటి శ్రీ కాళేశ్వర- ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకోవడం జన్మ ధన్యమని అన్నారు. శివుడు, యముడులకు అర్చన, శాంతి పూజలు నిర్వహించడం మహా అదృష్టమని వారు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు నీలాదేవి, సభ్యులు కొంకటి లక్ష్మీ నారాయణ, రాంబాబు నాయక్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతిభను వెలికి తీయడానికే కళా ప్రతిభ పోటీలు

-మండల విద్యాధికారి మందల రవీందర్ రెడ్డి

-ఘనంగా మండల స్థాయి కళా ప్రతిభ పోటీలు

మహాముత్తారం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

విద్యార్థుల్లో దాగి ఉన్న అంతర్గత శక్తులను వెలికి తీయడానికి ప్రతిభా పాటవ పోటీలు దోహదం చేస్తాయని మహాముత్తారం మండల విద్యాధికారి మందల రవీందర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర విద్యా శాఖ ఆదేశం మేరకు మండల స్థాయి కళా ప్రతిభా పోటీలు మోడల్ స్కూల్ దొబ్బలపాడులో కన్నుల పండువగా జరుగగా ఎంఈఓ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ..విద్యార్థులు చదువుతో పాటు అన్ని సాంస్కృతిక కార్యక్రమాలలో పాలు పంచుకుని తమ ప్రతిభను చాటాలని అన్నారు.



వివిధ పోటీలకు పెద్ద ఎత్తున విద్యార్థులు తరలి రావడం అభినందనీయం అన్నారు. ఆత్మీయ అతిథి ములుగుపల్లి ఉన్నత పాఠశాల హెచ్ఎం కే.సాంబ శివ రావు మాట్లాడుతూ..విద్యార్థులు చదువుతో పాటు మిగతా ప్రతిభ పోటీలలో సత్తా చాటి జిల్లా రాష్ట్ర స్థాయికి ఎదగాలని అన్నారు. వివిధ అంశాల్లో గ్రూప్ డాన్స్ సోలో డాన్స్ చిత్ర లేఖనం సోలో సాంగ్స్ స్టోరీ టెల్లింగ్ దరువులలో పోటీలు నిర్వహించగా న్యాయ నిర్ణేతలుగా కామిడి సతీష్ రెడ్డి, జాటోత్ రామ్, సింగ్ రామ్ నాయక్ వ్యవహరించారు. కార్యక్రమంలో మహాముత్తారం గెజిటెడ్ హెచ్ఎం సురేందర్ రెడ్డి, మీనాజీ పేట హెచ్ఎం సతీష్, ప్రకాష్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ షరీఫ్, కేజీబివి స్పెషల్ ఆఫీసర్ చైతన్య, ఉపాధ్యాయులు అజ్మీరా రవీందర్, రాజ శేఖర్, రాజు, చంద్రకళ పాల్గొన్నారు.

-విజేతలు వీరే...

స్టోరీ టెల్లింగ్‌లో ప్రథమ స్థానంలో బొల్లి శివ, గ్రీష్మ, ములుగుపల్లి రెండవ స్థానంలో డి.రక్షిత మోడల్ స్కూల్ దొబ్బలపాడు సోలో సాంగ్‌లో ప్రథమ అను రాధ, ములుగుపల్లి రెండవ స్థానంలో లాస్య, కేజిబివి గ్రూప్ డాన్స్ ప్రథమ రిష్విక, టీమ్ మోడల్ స్కూల్ రెండవ స్థానం శివ గ్రీష్మ, టీమ్ ములుగుపల్లి సోలో డాన్స్ ప్రథమ రిష్విక, రెండవ స్థానం లావణ్య, కేజిబివి చిత్ర లేఖనంలో కే.పావని, ప్రథమ ములుగుపల్లి శృతిక, రెండవ స్థానం మోడల్ స్కూల్ విజేతలుగా నిలిచారు. జిల్లా స్థాయి పోటీలకు గెలిచిన విజేతలను పంపడం జరుగుతుందని ఎంఈఓ రవీందర్ రెడ్డి తెలిపారు.

# నెక్కొండ కల కల్లేనా..?

**నీరుగారుతోన్న నెక్కొండ ప్రజల ఆశలు**
**ముందుకు సాగని మున్సిపాలిటీ**
**ఫైలుపురపాలన ఊసే ఎత్తని**
**అధికార పార్టీ నేతలు**
**తమ పదవుల కోసమే**
**ప్రజాప్రతినిధుల పంతాలు**
**సర్కారు వివక్షతతో చిన్నబోతున్న**
**నెక్కొండ వాసులు**
**ఇక ఎప్పటికీ గ్రామ పంచాయతీయేనా**
**అంటూ నిట్టూర్పులు**

నెక్కొండ-ప్రభాతవార్త:

నేతల నిర్లక్ష్యం నెక్కొండకు శాపంగా మారింది. తమ పదవుల కోసం పంతాలకుపోయి ప్రజల ఆకాంక్షలకు సమాధి కడుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రంలో కొత్తగా 18 మున్సిపాలిటీలను ప్రభుత్వం ఇటీవల ప్రకటించగా ఆ జాబితాలో నెక్కొండ లేకపోవడం స్థానిక ప్రజానీకాన్ని తీవ్ర నిరాశకు గురిచేసింది. తనకు పదవులు రాలేదన్న ఆగ్రహంతో ప్రభుత్వ పెద్దలతో అంటీముట్టనట్లుగా ఉంటున్న స్థానిక ప్రజాప్రతినిధి ఈ నెపంతో నెక్కొండ మున్సిపాలిటీ కలను కూడా నీరుగార్చినట్లు స్థానికులు బాహాటంగానే విమర్శిస్తున్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే క్రమంలో తమ పదవులను ఫణంగా పెట్టిన నేతలెందరినో చూసిన ఈ ప్రాంతం వ్యక్తిగత పదవుల కోసం ప్రజల అవసరాలను ఫణంగా పెడుతున్న నేతల తీరును జీర్ణించుకోలేకపోతోంది. నెక్కొండ మండల కేంద్రాన్ని మున్సిపాలిటిగా ఏర్పాటు చేయాలని ప్రజల ఆకాంక్ష తీర్చడానికి ప్రజా ప్రతినిధులు ముందుకు రావడంలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో కేసముద్రం, నెక్కొండ మండల కేంద్రాలను మున్సిపాలిటీలుగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వ పెద్దలు నిర్ణయించారు. అందకు అనుగుణంగా అడుగులు వేశారు. మండల కేంద్రాలతో పాటు విలీన గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి తీర్మాణం చేశారు. అందుకు అనుగుణంగా కేసముద్రం మున్సిపాలిటి ముందుకు సాగి జీవో విడుదలై మున్సిపాలిటిగా ఆవిర్భవించింది. అందుకు అనుగుణంగా ప్రభుత్వ పెద్దలు సహకరించారు. కేవలం మున్సిపాలిటి ఏర్పాటుతో ఆగకుండా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్, అగ్నిమాపక కేంద్రం తదితర వాటిని కూడా ఏర్పాటు చేశారు. దీంతో కేసముద్రం నెక్కొండ మండల కేంద్రాన్ని దాటి వడివడిగా అభివృద్ధి బాటలో పయనిస్తోంది.




**-పాపం నెక్కొండ..**

నెక్కొండ మున్సిపాలిటీ ఏర్పాటు మాత్రం ఒక్క అడుగు ముందుకు నాలుగు అడుగులు వెనక్కు పడుతున్నాయి. కేవలం గ్రామసభల వద్ద మున్సిపాలిటీ ఏర్పాటు ఆగిపోయింది. అందుకు కారణం ప్రభుత్వ పెద్దల సహకారం అందకపోవడమేనని పలువురు విమర్శిస్తున్నారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధులే పూర్తి స్థాయిలో చొరవ చూపడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికార పార్టీ నేతలు ప్రయత్నిస్తే మున్సిపాలిటి ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుందని మండల కేంద్రంలోని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

**-ఈసారి గ్రామ పంచాయతిగానే ఎన్నికలా..**

ఈ నెలాఖరులోగా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం కసరత్తు చేస్తోంది. అందుకోసం ఇటీవల ఓటరు జాబితాల ఏర్పాటుకు ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తోంది. దీంతో నెక్కొండ, విలీన గ్రామాలకు గ్రామ పంచాయతి ఎన్నికలు జరిగేటట్లు కనిపిస్తున్నాయి. దీంతో మళ్లీ ఐదేళ్ల వరకు మున్సిపాలిటీ ఏర్పాటు జరిగే అవకాశం లేదు. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే మున్సిపాలిటి ఏర్పాటుకు అధికార పార్టీ నాయకులు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**-ముఖ్యమంత్రితో విబేధాలే కారణమా...**

స్థానిక ప్రజాప్రతినిధి ఆది నుంచి ముఖ్యమంత్రితో అంటీముట్టనట్లుగానే ఉంటున్నారు. మొదటి నుంచి ముఖ్యమంత్రిని కలవడానికి సదరు నేత సుముఖంగా లేరన్నది బహిరంగ రహస్యమే. ఈ ప్రాంత అభివృద్ధి కోసం ముఖ్యమంత్రిని కలిసి నిధులు సమీకరించడానికి కూడా సదరు నేత ఏనాడు చొరవ చూపిన పాపానపోలేదు. దీంతో పాటుగా నెక్కొండ మున్సిపాలిటి ఏర్పాటు కూడా ఆగిపోయింది. రెండు రోజుల క్రితం నూతనంగా రెండు మున్సిపాలిటీల ఏర్పాటుకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. అందులో కూడా నెక్కొండ పేరు లేకపోవడంతో ప్రజలు తీవ్ర నిరాశకు లోనయ్యారు. స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోడంతోనే మున్సిపాలిటి ఏర్పాటు కావడం లేదని పలు పార్టీల నాయకులు విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా తన వ్యక్తిగత విరోధాలు పక్కన పెట్టి ముఖ్యమంత్రిని కలిసి మున్సిపాలిటి ఏర్పాటుకు సహకరించాలని మండల కేంద్రంలోని ప్రజలు కోరుతున్నారు.

## రైతుల ఆత్మహత్యలు ప్రేరేపిస్తున్న కేంద్ర ప్రభుత్వం

నర్సంపేట, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ దివాలా కోరు విధానాలతో దేశీయ పత్తి రైతులు ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతూ ఆత్మహత్యలు చేసుకుంటున్నారని సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్‌కెఎం) జిల్లా కన్వీనర్ కుసుంబ బాబురావు అన్నారు. బుధవారం సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) పిలుపుమేరకు రైతు సంఘాల ఆధ్వర్యంలో నర్సంపేట తాహసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించి కార్యాలయ అధికారికి మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్కేయం డివిజన్ కన్వీనర్ కోరబోయిన కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఆందోళనలో జిల్లా కన్వీనర్ కుసుంబ బాబురావు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం స్వదేశీ నినాదంతో అధికారంలోకి వచ్చి విదేశీ పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ మన దేశ రైతుల ప్రయోజనాలను తాకట్టు పెట్టుకున్నదని ఈ క్రమంలో విదేశీ పత్తి దిగుమతులపై 11సుంకాలను ఎత్తివేయడం ఆందోళనకరమని ఇప్పటికే ఆత్మహత్యలలో పత్తి రైతుల సంఖ్య వేలాదిగా పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతాంగానికి అండగా పండించిన పంటలకు కనీసం మద్దతు ధర కల్పించాల్సింది పోయి కార్పోరేట్ శక్తులకు పెట్టుబడిదారులకు దళారులకు మార్కెట్ వ్యవస్థను ధారదత్త చేసి రైతులు వ్యవసాయం చేయలేని స్థితికి నెట్టివేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా తక్షణమే పత్తి దిగుమతులపై ఎత్తివేసిన సుంకాలను రద్దుచేసి స్వామినాథన్ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా పత్తికి కనీస మద్దతు ధరను నిర్ణయించి రైతాంగాన్ని ఆదుకోవాలని రైతులకు సంపూర్ణ రుణమాఫీ చేయాలని ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు కనీసం 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె.ఎం డివిజన్ కన్వీనర్ కేశెట్టి సదానందం, యు పి ఎన్ ఎం జిల్లా కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, రైతు సంఘం జిల్లా డివిజన్ నాయకులు నాగెల్లి కొమురయ్య, అయిత యాకయ్య, ఎస్కే అన్వర్, కట్కూరి శ్రీనివాసరెడ్డి, కర్నే సాంబయ్య, అనుమాల రమేష్, పిట్టల సతీష్, పాత్కాల సుధాకర్, జిలకర సుదర్శన్, నీరటి బాల కొమురు, బానోతు సమ్మయ్య, గౌరబోయిన అశోక్, వెంకన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య సంఘంలో ఏకాదశ మహాన్యాస రుద్రాభిషేకము

నర్సంపేట, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త



నర్సంపేట ఆర్యవైశ్య సంఘం నందు వాసవి యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం గణపతి నవరాత్రి ఉత్సవములు భాగంగా 52 జంటలు దంపతులుగా పాల్గొని వేద పండితులు అయినవోలు కృష్ణమూర్తి బృందం వచ్చే ఏకాదశ మహాన్యాస రుద్రాభిషేకము నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీరామ్ కిరణ్ మల్యాల ప్రవీణ్, పాత శ్యామ్, శింగిరికొండ మాధవ శంకర్ పబ్బా రమేష్ , వేముల రాజుదొడ్డ రవీందర్, రాయపూడి హరికృష్ణ మంచినీళ్ల నాగరాజు చకిలం శ్రీకాంత్, మదనపల్లి ఉపేందర్, గందం నరేందర్ వాసవి మహిళా విభాగ్ అధ్యక్షురాలు శింగిరికొండ రజిని, ఇమ్మడి పద్మ, చందా స్రవంతిమరియు ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలకు టీకాలు వేయించాలి

దుగ్గొండి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త



చిన్నపిల్లలకు తప్పకుండా టీకాలు వేయించాలని ప్రాథమిక వైద్యాధికారి రాకేష్ అన్నారు. మండలంలోని వెంకటాపురం ఉపకేంద్రంలో బుధవారం చిన్నపిల్లల టీకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0 నుండి 16 సంవత్సరాలలోపు పిల్లలకు టీకాలు వేయిస్తే ప్రాణాంతక వ్యాధిని నిరోధించవచ్చన్నారు. టీకాలు వేయిస్తే పిల్లలు ఆరోగ్యవంతంగా ఎదుగుదల ఉంటుందన్నారు. చిన్నపిల్లలు తప్పిపోకుండా ప్రతి ఇంటికి వెళ్లి టీకాలను వేయించాలన్నారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు పాటించాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. దోమలు రాకుండా దోమతెరలు వాడాలన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో సలోమి, ఏఎన్ఎం రజిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోనకల్ గ్రామాన్ని సందర్శించిన ఉత్తరప్రదేశ్ బృందం

దుగ్గొండి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

దుగ్గొండి మండలంలోని పోనకల్ గ్రామంలో ఉత్తరప్రదేశ్ బృందం సందర్శించారు. ముందుగా మహిళలు బతుకమ్మలతో 30మంది బృందానికి బుధవారం స్వాగతం పలికారు. ప్రాథమిక పాఠశాలకు వెళ్లి విద్యార్థులను సందర్శించి ఎలా చదువుతున్నారు మధ్యాహ్న భోజనం ఎలా ఉంది, ఉపాధ్యాయులు ఎలా భోదిస్తున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో మహిళా సంఘాలు ఎలా నడుస్తున్నాయి. బ్యాంకు నుండి రుణాలు పొంది ఏం చేస్తున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. రుణాలు తీసుకొని కుటీర పరిశ్రమలు, కోళ్ల పెంపకం, పాలపరిశ్రమ, పాడిఆవుల పరిశ్రమలను, కిరాణం షాపులను నడుపుకుంటున్నామని బృదానికి తెలిపారు. గ్రామాల్లో మహిళా సంఘాలుగా ఏర్పడి బ్యాంకు నుండి స్త్రీనిధి నిధులు పొందుతున్నారని తెలిపారు. గ్రామాభివృద్ధి ఎలా జరుగుతుంది. గ్రామ పరిపాలన వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో పారిశుద్ధ పనులను ఎల్లా చేస్తున్నారో గ్రామ పంచాయతీ సిబ్బందిని వివరాలు అడిగి సేకరించారు. అంగన్వాడీ కేంద్రాల వద్దకు వెళ్లి, అంగన్వాడీ ఉపాధ్యాయురాలిని చిన్నపిల్లలకు ఎలా పాఠాలు బోధిస్తున్నారో తెలుసుకున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామి పనులను ఎలా చేయిస్తున్నారో బృందం అడిగి తెలుసుకున్నారు. తెలంగాణలో జరిగిన అభివృద్ధి పనులను ఉత్తర ప్రదేశ్‌లో అమలు చేస్తామని వివరించారు. కిచెన్ గార్డెన్ ఎలా పెంచుతున్నారు పల్లె ప్రకృతి వనం, డంపింగ్‌యార్డు, స్మశానవాటిక గ్రామాల్లో అభివృద్ధి గురించి బృందం సందర్శించి తెలుసుకున్నారు. అనంతరం గ్రామాల్లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఎ సెంటర్ హెడ్ అనిల్‌కుమార్, ఉత్తరప్రదేశ్ బృందం గ్రీస్‌చంద్, అటిల్‌కుమార్, ప్రియాంక, విజయపాల్, మృద్విపాల్, డిఎల్‌పివో రజీవ్‌కుమార్; ఎంపిడివో డా.లెక్కల అరుంధతి, ఏపిఎం రమేష్, ఏపీవో శ్రీనివాస్, శ్రీధర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శులు కవిత, నూనె వేణుప్రసాద్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి పై ఉక్కుపాదం మోపండి : జిల్లా ఎస్పీ శబరీష్.పి ఐపిఎస్





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,**

ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ పి ఐపిఎస్ బుధవారం మంగపేట పోలీస్ స్టేషన్ ను నెలవారి తనిఖీలలో భాగంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాల్లో పరిశుభ్రతను, రిసెప్షన్ సెంటర్ నిర్వాహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. స్నిబ్బది ప్రతీ ఒక్కరిని విడివిడిగా వారు నిర్వహించే విధులను గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే వారి యొక్క వ్యక్తిగత సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. రిసెప్షన్ సిబ్బంది ఫిర్యాదు దారులతో మర్యాదగా వ్యవహరించాలని, ఫిర్యాదు అందిన వెంటనే విచారణ అధికారిని నియమించి విచారణ అనంతరం ఆలస్యం చేయకుండా కేసు నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. 5 ఎస్ విధానం అమలు చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ రికార్డులను పరిశీలించి, ప్రతి వర్టికల్ కు ఒక అధికారిని కేటాయించి క్రమం తప్పకుండా రికార్డులు అసంపూర్తి లేకుండా పని పూర్తి చేయాలని ఆదేశించారు. విచారణలో ఉన్న కేసులను పరిశీలించి ప్రతికేసులో ప్లాన్ ఆఫ్ యాక్షన్ కలిగి ఉండాలని సూచించారు. మిస్సింగ్ కేసుల చేదనకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కంప్యూటర్ సిబ్బంది పనితీరును పరిశీలించి ఎటువంటి పని అసం పూర్తిగా పెట్టకుండా ఎప్పటికప్పుడు దస్త్రాలను అంతర్జాలంలో నవనీకరణ చేస్తూ ఉండాలని ఆదేశించారు.

**రోడ్డు ప్రమాదాలపై ప్రజలలో అవగాహన కల్పించాలి.**

రోడ్డు ప్రమాదాలపై ప్రజలలో అవగాహన తీసుకురావాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, సీటు బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. యాక్సిడెంట్, తదితర కేసులలో స్వాధీన పరుచుకున్న వాహనాలను పరిశీలించి, అట్టి వాహనాలను వాహన యజమానులకు అందజేయాలని ఆదేశించారు.

**సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండండి.**


గంజాయి వంటి మాదక ద్రవ్యాల నిర్మూలనకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎవరయిన గంజాయికి, మారక ద్రవ్యాలకు బానిస అయితే వారిని రిహాబిలిటేషన్ సెంటర్ కి తరలించి కౌన్సిలింగ్ చేయాలని తెలిపారు. సైబర్ మోసగాళ్ల బారిన పడి ప్రజలు మోసపోకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని, సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గెమింగ్, బెట్టింగ్ అప్లికేషన్ లు వాటి ద్వారా జరిగే మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. వాటి బారిన పడి ప్రజలు మోసపోకుండా ఎప్పటి కప్పుడు వారికి అవగాహనా కార్యక్రమాలు నిర్వహ్నిచాలి అని ఆదేశాలు జారీ చేశారు.

**అత్యవసర పరిస్థితులలో సేవలకు పోలీసులు సర్వం సిద్ధం.**

కమలాపురంలోని ఇంటెక్ వెల్ వద్ద గోదావరి నది ఉధృతిని ఎస్పీ పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో గోదావరి నదికి వరద పెరిగి ఉదృతంగా ప్రవహిస్తున్న తరుణంలో ముంపు ప్రాంతాల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే ఎవరూ కూడా చేపల వేటకు వెళ్లడం కానీ, పడవలలో నదులు దాటకూడదని హెచ్చరించారు. విపత్కర పరిస్థితులలో ప్రజలు పోలీస్ శాఖ సహాయం తీసుకోవాలని, డయల్ 100 ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైన వాటిని ఎదుర్కొనేందుకు జిల్లా పోలీస్ శాఖ సంసిద్ధంగా ఉందని, ముంపు ప్రాంతాల ప్రజలకు తక్షిణ సహాయం కోసం జిల్లా విపత్తు ప్రతిస్పందన దళాలు బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ శబరిష్ పి ఐపీఎస్, ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, ఏటూరునాగారం సిఐ శ్రీనివాస్, ఎస్ బి ఇన్స్పెక్టర్ శంకర్, మంగపేట ఎస్ఐ టివిఆర్ సూరి సీఐ, సంబంధిత అధికారులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఈ తనిఖీలలో పాల్గొన్నారు.

# కెసిఆర్ మీద బిఆర్ఎస్ నాయకుల మీద బురద జల్లడం మానుకోవాలి

**బిఆర్ఎస్ జిల్లా యువజన అధ్యక్షులు కోగిల మహేష్.**



**ములుగు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** కావాలనే కుట్రపూరితంగా కేసీఆర్ మీద సి.బి.ఐ ఎంక్వయిరీ చేయాలని కుట్ర చేస్తున్న కాంగ్రెస్, బిజెపి పార్టీల వైఖరిని తెలంగాణ ప్రజలందరూ గమనిస్తున్నారని వాటిని ఎదుర్కోవడానికి బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం ఎప్పటికీ సిద్ధంగా ఉంటుందని కోగిల మహేష్ తెలిపారు. కావాలనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మీద హరీష్ రావు మీద టిఆర్ఎస్ పార్టీ మీద ఆధారాలు లేని ఆరోపణలు చేయడం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రి మండలికి అలవాటుగా మారిపోయిందని ఎందుకంటే ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది ప్రజలు ఎక్కడికక్కడికి తిరగబడుతున్నారు. అని గమనించిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పెద్దలు ఆరు గ్యారెంటీగా చర్చను తప్పుదోవ పట్టించడానికి కాళేశ్వరం ప్రాజెక్టును దాని నిర్మాణాన్ని అడ్డుపెట్టుకొని కేసీఆర్ మీద హరీష్ రావు మీద కుట్రలు చేస్తున్నారని కోకిల మహేష్ ఆరోపించారు. అలాగే ములుగు జిల్లాలో కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ఎకరాకు 15 వేల రూపాయలు నష్టపరిహారం అందిస్తామని వారిని పరామర్శించిన నాయకులు ఈరోజు జాడ పత్తా లేకుండా రైతులు దగ్గరికి వెళ్లే ధైర్యం లేకుండా రోడ్లపై తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ పై మాట్లాడడం విడ్డూరమని కోగుల మహేష్ అన్నారు. రైతులకు సరిపడా 11 మెట్రిక్ టన్నుల యూరియాను అందించామని చెబుతున్నటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు మరి పొలాల్లో ఉండాల్సిన రైతన్నలు రోడ్డు ఎందుకు ఎక్కుతున్నారో ఆత్మ పరిశీలన చేసుకోవాలని కోగిల మహేష్ సూచించారు. రైతులకు సరిపడా యూరియా అందించినమని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు క్యూలో నిలబడుతున్న రైతుల దగ్గరికి వెళ్లి చర్చపెడదాం వస్తారా అని కోగిల మహేష్ సవాలు విసిరారు. రైతులను అరిగోస పెడుతున్నటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులకు రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో సరిగా బుద్ధి చెప్పాలని ఓట్లు అడగడానికి వచ్చిన నాయకులను రైతుబంధు ఏది? కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఏది? అలాగే రైతు రుణమాఫీ ఏది? ఆరు గ్యారెంటీ లేదు. యూరియా ఏది మీరు ఇచ్చిన హామీలు గాలికి వదిలేసి ఏం చేస్తున్నారు. ఏ ముఖంతో ఓట్లు అడుగుతున్నారని నిలదీయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మర్రికుంట వరద ఉధృతికి రోడ్డం ఇరువైపులా స్కిన్ వాల్ నిర్మించాలి.

**రైతు సంఘం ములుగు మండల కార్యదర్శి బానోతు నారాయణ సింగ్**

**ములుగు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** ములుగు మండలంలోని అన్నం పెల్లి శివారులోని మర్రికుంట మత్తడి వరద ఉధృతిని తట్టుకోవడం కొరకు. శివారులోని ఇరువైపులా స్కిన్ వాల్ మరియు డ్రైనేజీ నిర్మించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల కార్యదర్శి భానోత్ నారాయణ సింగ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ములుగు మండలంలోని అన్నం పెల్లి శివారులోని మర్రికుంట మత్తడి వరద ఉధృతి వలన అన్నం పెల్లి శివారులోని రోడ్డు దానికి ఇరువైపులా సుమారు 50 ఎకరాల పంట చేనులు వరద తాకిడికి దెబ్బతిని పంట చేనులు కోతకు గురై రైతాంగం నష్టపోతున్నారన్నారు. ఈరోజు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం బృందం ఆధ్వర్యంలో మర్రికుంట మత్తడి వరద వృద్ధిని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా నారాయణ సింగ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ను. మరియు ములుగు జిల్లా అధికారులు స్పందించి మర్రికుంట వరద వృద్ధిని తట్టుకోవడం కొరకు స్కిన్ వాల్ మరియు డ్రైనేజీని అధికారులు పరిశీలించి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేసినారు . బృందంలో రైతు సంఘం నాయకులు. బంక ప్రభాకర్ బంక ఐలయ్య బానోత్ బాలాజీ దాస్, బానోత్ పూర్ణచందర్. భూక్య స్వామి తదితరులు పాల్గొన్నారు.




# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన డీఎస్పీ రవీందర్

**కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్**

**అన్నదాన కార్యక్రమం నిర్వహించిన మాజీ పిఎస్ చైర్మన్ అశోక్ గౌడ్**



**ములుగు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** ములుగు మండల జంగాలపల్లి గ్రామం రామప్ప క్రాస్ రోడ్ వద్ద ఉన్న వినాయక మండపంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కూనూరు అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా అట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు డీఎస్పీ రవీందర్ మరియు ములుగు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ విచ్చేసి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం మాజీ అధ్యక్షులు వేముల సమ్మి రెడ్డి, బోడిగ బిక్షపతి, ముసినపల్లి కుమార్ గౌడ్, జక్కుల రవితో పాటుగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ నాయకులు అందరూ పాల్గొన్నారు.

# వంట కార్మికులను తొలగించే ప్రయత్నాలు మానుకోవాలని ఏఐటియుసి

**ములుగు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :**

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయాల వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా డిఇఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి డిఇఓ కి వినతిపత్రం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో వంట కార్మికులు జరిపిన అనేక పోరాటాలలో నేటి శాసనసభ్యులు, మంత్రులు, స్వయంగా ముఖ్యమంత్రి కూడా పాల్గొన్నారు. ఆ సందర్భంలో భరోసా కల్పించడం తో పాటు ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ,రూ 10 వేల వేతనాలు చెల్లిస్తాము, ఎవ్వరినీ తొలగించకుండా జీఓ విడుదల చేస్తాము అని మ్యానిఫెస్టోలో ప్రకటించారు. అధికారం లోకి వచ్చి రెండు సంవత్సరాలు దగ్గర పడుతున్నా హామీలు అమలు చేయడం లేదు. అన్నారు ప్రభుత్వాలు శాశ్వతంగా ఉండాలనుకుంటే వెంటనే ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు కోడి గుడ్లు మరియు కూరగాయలు, తదితర నిత్యావసర సరుకుల ధరలు ప్రభుత్వం చెల్లిస్తున్న వాటికి మార్కెట్ ధరలకు అనుగుణంగా లేనందున ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత 9 నెలల అల్పాహారం బిల్లులు పెండింగులో ఉన్నాయని తెలిపారు. మళ్లీ రాగి జావ తయారు చేయడానికి ప్రతీ విద్యార్థికి 25 పైసలు చెల్లిస్తామన్నారు. కానీ అవి సరిపోవు, రూ 2/, లు చెల్లించాలని డిమాండ్ చేశారు సమస్యల పరిష్కారానికి రాష్టంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సీతక్క క్రుషి చేయవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఐ మండల కార్యదర్శి ముత్యాల రాజు, సంఘం జిల్లా అధ్యక్షురాలు సామల రమ,, జిల్లా కార్యదర్శి గున్నాల రాజకుమారి, ఉపాధ్యక్షురాలు పోరెడ్డి ప్రమీల, జిల్లా నాయకులు గడ్డం భారతి, కమలక్క, రాధక్క, కుడుముల సమ్మక్క, భవాణి, సామ సమ్మక్క, షఫియ, భాగ్య, లక్ష్మి, సుమతి, సుజాత, లాలమ్మ, లావణ్య, శ్రీలత, సావిత్రి, సత్యమ్మ, లింగమ్మ, కవిత, మల్లమ్మ, రాజకుమారి, సారాబాయి, నర్సక్క, కల్పన, పద్మ, లక్ష్మి, రజిత, కుమారి, మల్లక్క భవాణి, తదితరులు పాల్గొన్నారు..

# సామాజిక వైద్యశాలను 100 పడకలఆసుపత్రి గా మార్చి వైద్య సేవలు అందించాలి

ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి
సామాజిక వైద్యశాలలో రెగ్యులర్ డాక్టర్లను నియమించాలి
ఆనగంటి వెంకటేష్ డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి.

**ప్రభాతవార్త ఏటూరు నాగారం సెప్టెంబర్ 3:** ఏటూరునాగారం సామాజిక ప్రభుత్వ వైద్యశాలను 100 పడకలకుపెంచి అన్ని రకాల వైద్య సేవలను ప్రజలకు అందించాలని, వైద్యశాలలో ఉన్నటువంటిసమస్యలను పరిష్కరించాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ అన్నారు.స్థానిక సామాజిక వైద్యశాలను భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఏటూరు నాగారం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే వైద్యాధికారులు ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు చికిత్స అందజేయాలని డిమాండ్ చేశారు .ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రి కి చుట్టుప్రక్కల మండలాల నుండి ప్రజలు నిత్యం వైద్యం కొరకు వస్తున్నారనీ ఆసుపత్రిలో 30 పడకలే ఉన్నాయనీ, ప్రభుత్వం 50 పడకలకు అప్రూవ్ చేసినా భవనానికి నిధులు కేటాయించామని చెబుతున్నా నేటికీ ఆచరణలో లేదని విమర్శించారు. అదేవిదంగా టీ హబ్ లో పరికరాలు లేవనీ, బ్లడ్ బ్యాంక్ ఉన్నా ప్లేట్ లెట్స్ కీ లైసెన్స్ లేకపోవడంతో ప్లేటలెట్స్ కోసం వేరే



ఆసుపత్రులకు వెళ్లాల్సి నా పరిస్థితి నెలకొందని అన్నారు. డాక్టర్లను, స్టాఫ్ నర్స్ లను, సిబ్బంది పెంచాలని, రెగ్యులర్ డాక్టర్స్, నర్సును, సిబ్బంది ని నియమించాలని అన్నారు. జిల్లా మంత్రి స్పందించినూతన భవన నిర్మాణపనులను ప్రారంభించే దిశగా చర్యలు చేపట్టి , వైద్య సిబ్బందిని నియమించి,ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని డిమాండ్ చేసారుఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరేష్, జిల్లా నాయకులు అరుణ్, లాజర్, కృష్ణబాబు, రాఘవేంద్ర, నాగేశ్వరరావు, రాజు, మహేందర్, తదితరులు పాల్గొన్నారు .

# శిల్ప సౌందర్యానికి నిదర్శనం రామప్ప

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):



మండలంలోని ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని బుధవారం భారత విదేశాంగ శాఖకు చెందిన సాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సుల్ జనరల్ శ్రీకర్ కె రెడ్డి (ఐఎఫ్ఎస్) మరియు బ్రూనై భారత హై కమిషనర్ రాము అబ్బగాని (ఐఎఫ్ఎస్) ఉన్నతాధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు వారికి కుంభ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం రామప్ప దేవాలయ చారిత్రక ప్రాముఖ్యత, విశిష్ట శిల్పకళా నైపుణ్యం గురించి టూరిజం గైడ్లు వారికి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శిల్ప సౌందర్యానికి నిదర్శనం రామప్ప అని, రామప్ప బ్యూటిఫుల్ టెంపుల్ అని, భారతదేశంలో రామప్ప అద్భుతమైన కట్టడమని, రామప్ప ఆలయానికి యునెస్కో గుర్తింపు పొందడం అదృష్టమని, ఆలయ ప్రాంగణంలో అహ్లాద కరంగా ఉందని, ఆలయ శిల్పకళా అద్భుతంగా ఉందని వారు కొనియాడారు. కాకతీయుల వారసత్వ సంపదను ప్రతిబింబించే ఈ అద్భుత కట్టడం యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని దర్శించుకోవడం గర్వకారణమని వారు పేర్కొన్నారు. అనంతరం రామప్ప అందాలను, ప్రకృతి అందాలను, చెరువును సందర్శించారు. వారి వెంట భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి, వెంకటాపూర్ తహసీల్దార్ తదితరులు ఉన్నారు.

# గోదావరి నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.

**మంగపేట సెప్టెంబర్3, ప్రభాతవార్త.** గోదావరి నది పరివాహక ప్రాంతమైన మంగపేట మండలంలోని కమలాపురంలోని ఇంటెక్ వెల్ వద్ద గోదావరి నది ఉధృతిని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ బుధవారం సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా ఎస్పీ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో గోదావరి నదికి వరద పెరిగి ఉధృతంగా ప్రవహిస్తున్న తరుణంలో ముంపు ప్రాంతాల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే ఎవరూ కూడా చేపల వేటకు వెళ్లడం కానీ, పడవలలో నదులు దాటడం కానీ చేయకూడదని సూచించారు. విపత్కర పరిస్థితులు ఎదురైతే ప్రజలు పోలీస్ శాఖ సహాయం తీసుకోవాలన్ని 100 నెంబర్ ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైన వాటిని ఎదుర్కొనేందుకు జిల్లా



పోలీస్ శాఖ సంసిద్దంగా ఉందని, ముంపు ప్రాంతాల ప్రజలకు తక్షణ సహాయం కోసం జిల్లా విపత్తు ప్రతిస్పందన దళాలు బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు ఈ సందర్భంలో ఏటూరునాగారం ఏఎస్పి శివ ఉపాధ్యాయ, ఏటూర్ నాగారం సీఐ శ్రీనివాస్, ఎస్సై ఇన్స్పెక్టర్ శంకర్, ఎస్సై మంగపేట టివిఆర్ సూరి, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వాజేడు మండలం లోని మీసేవ సెంటర్ల ఆకస్మిక తనిఖీలు

నిర్ణీత రుసుము కంటే ఎక్కువ వసూలు చేస్తే చర్యలు తప్పవు
అతి త్వరలో నూతన ఆధార్ సేవ కేంద్రాలు ఏర్పాటు :
ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్.
మీసేవ ఆపరేటర్లు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందించాలి

**ప్రభాత వార్త వాజేడు** వాజేడు మండలంలోని జగన్నాధపురం, పేరూరు, వాజేడు, మీసేవ కేంద్రాలను ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ ఆకస్మిక తనిఖీ చేశారు. మీసేవ కేంద్రాలను ప్రజలకు ఇప్పుడు అందుబాటులో ఉండి నిర్దీద గైడెన్స్ ప్రకారం మీ సేవ కేంద్రాన్ని నడపవలనని సూచించారు. ఆపరేటర్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అన్ని రకాల మీసేవ, భూభారతి మరియు మిగతా ఆన్లైన్ సర్వీస్ లను ప్రజలకు అందించాలని సూచించారు.మీసేవ సెంటర్లో తప్పకుండా సిటిజెన్ చార్టర్, భూభారతి కి సంబంధించిన ఫ్లెక్సీలు, మీసేవ లోగో, మరియు తాహసిల్దార్, ఈడీఎం, పరిష్కారం కాల్ సెంటర్ల యొక్క ఫోన్ నెంబర్లు తప్పనిసరిగా ఉండవలెనని ఆదేశించారు. వాజేడు మండల ప్రజలు ఆధార్ సేవల గురించి ఇబ్బందులు పడుతున్న విషయం గుర్తించి అదనపు కొత్త ఆధార్ సెంటర్ ని మండల కేంద్రంలో అతి త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు.కళ్యాణ లక్ష్మి భర్త మరియు డెత్ సర్టిఫికెట్లు ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని మరియు మీసేవ ఆపరేటర్లు ప్రజల పట్ల సున్నితంగా ఉంటూ వారికి మీసేవ సర్వీసులను మరియు ఇతర అన్ని రకాల ఆన్లైన్ సేవలను అందించాలని ఆదేశించారు. నిర్ణీత రుసుము కంటే ఎక్కువ రుసుము దరఖాస్తుదారుడు నుంచి తీసుకున్నట్లయితే తప్పనిసరిగా అట్టి మీసేవ సెంటర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీసేవ జిల్లా మేనేజర్ పోలోజు విజయ్ మరియు మీసేవ సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.



ఏటూర్‌నాగారం వార్త

# రాయితీ పై వ్యవసాయ పరికరాలు

రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో గలరు

ప్రభాతవార్త ఏటూరు నాగారం సెప్టెంబర్ 3: రాయితీపై వ్యవసాయ పరికరాలు ఏటూర్ నాగారం మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయనీ, బ్యాటరీ పంపులు ,పవర్ ఆపరేటర్స్ ,స్ప్రేయర్స్, రోటోవేటర్స్, కల్టివేటర్స్,/ బి ప్లవ్ , సీడ్ కంపోస్ట్ డ్రిల్,పవర్ వీడర్, బ్రష్ కట్టర్, టిల్లర్, బేలర్ తదితర పరికరాలు అందుబాటులో ఉన్నాయని ఎస్సీ, ఎస్టీ,సన్నకారు రైతులు,మహిళా రైతులకు 50 శాతం రాయితీ పై పెద్ద రైతులకు 40 శాతం రాయితీపై ప్రభుత్వం అందిస్తుందని ఈ అవకాశాన్ని ఏటూరునాగారం మండల రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని , కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఒక ప్రకటనలో తెలిపారు . రైతులు దరఖాస్తు ఫారం, పట్టా పాసుబుక్కు జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ట్రాక్టర్ ఆర్సీలను జత పరిచి వ్యవసాయ మండల అధికారి కార్యాలయంలో ఏవో , ఏఈఓ అధికారులను సంప్రదించాలని ఆయన తెలిపారు.

# ఘనంగా గణనాథునికి కుంకుమ పూజ



**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని గుడియమ్మ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద బుధవారం మహిళలు పెద్ద ఎత్తున కుంకుమ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలందరూ కలిసి గణపతికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం వినాయక చవితిని పురస్కరించుకొని గణేష్ విగ్రహం వద్ద కుంకుమ పూజ చేస్తామని, ఈ సంవత్సరం కూడా అందరూ కలిసి కుంకుమ పూజ నిర్వహించామని, ప్రతి సంవత్సరం గణేష్ కి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతి సంవత్సరం కుంకుమ పూజ నిర్వహించి తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించడం పాటు తొమ్మిది రోజుల తర్వాత నిమజ్జనం చేస్తామని, అందరం కలిసి ఈ పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడియమ్మ యూత్ సభ్యులు యాట వినయ్, శృంగారపు రామ్ చరణ్, తోట బాబి, పల్నాటి చంద్ర ప్రకాష్, పెసర గిరిబాబు, వినకొండ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోట గడ్డలో మహా అన్నదానం.

**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలంలోని కొటగడ్డ గ్రామంలోని రామాలయం వద్ద.. వినాయక నవరాత్రి మహోత్సవాల 8వ నవరాత్రుల గణపతి గణపతి రోజుయినందున సందర్భంగా బుధవారం నాడు,బైరి తిరుపతిరెడ్డి అరుంధతి దంపతులు ఆధ్వర్యంలో గణపతి మండప ప్రాంగణంలో




మహా అన్నదాన కార్యక్రమాన్ని అంతిరెడ్డి సత్య నారాయణరెడ్డి, ఏనుగు శేఖర్ రెడ్డి తుమ్మల సుధాకర్ రెడ్డి, అన్నప్రసాదన వితరణ చేశారు. రామాలయంలో ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రులలో భాగంగా ముందుగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కోటగడ్డ గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలను కలిగి రైతుల పాడి పంటలు పండి అందరూ అభివృద్ధి చెందాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. పరిసర గ్రామాల నుంచి సుమారు ఎనిమిది వందల మందికి పైగా భక్తులు పాల్గొని స్వామి వారి దర్శించుకుని, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మట్ట పాపిరెడ్డి, తుమ్మల సుధాకర్ రెడ్డి, కుంచాల తిరుపతిరెడ్డి, పోతురాజు లింగయ్య, మహిళలు, కమిటీ సభ్యులు, యువత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ..ఎంపీ

భాతవార్త సుబేదారి:

హనుమకొండ కనకదుర్గ కాలనీలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య గారు సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మొత్తం 6 మంది లబ్ధిదారులకు 3 లక్షల 40 వేల విలువైన చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ... ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. ఆపదలో ఉన్న పేదలకు సీఎం సహాయ నిధి వరం లాంటిదని తెలిపారు. వేలాదిమంది పేద మధ్యతరగతి ప్రజలకు సీఎం సహాయనిధి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు అండగా నిలుస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ



సీఎం ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సహాయం చేరేలా నేను కృషి చేస్తానని ఎంపీ స్పష్టం చేశారు.. సీఎం సహాయనిధి అందేలా కృషి చేసిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారికి లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లుకు ప్రతిపక్షాలు మద్దతు తెలపాలి

ప్రభాతవార్త సుబేదారి :

పార్లమెంట్లో ప్రవేశపెడుతున్న బీసీ రిజర్వేషన్ బిల్లును అన్ని ప్రతిపక్షాలు మద్దతు తెలపాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం హనుమకొండ హరిత కాకతీయ హోటల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వందల కోట్లు దోచుకుని పదేళ్ల బీసీలను గత పాలకులు మోసం చేశారని అన్నారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ లు పెంచకుండా రాజకీయ పార్టీలు, అగ్రకుల పెద్దలు కుట్రలు చేస్తున్నారని,బీసీలు సర్పంచ్ లు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు కాకూడదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సి, ఎస్టీ లకు అగ్రకులాలకు వారి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ తో న్యాయం జరుగుతోంది, కానీ 60!!




జనాభా కలిగి ఉన్న బీసీలకు 42!! ఇవ్వడానికి రాజకీయ పార్టీలకు సమస్య ఏంటని ప్రశ్నించారు.డా. సంఘాని మల్లేశ్వర్, బీసీ కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వరంగల్ శ్రీనివాస్, బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పాండవుల సురేష్, బీసీ మహిళా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాధం పద్మజ దేవి, బీసీ మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మేలా శోభరాణి, బీసీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు మడిశెట్టి అరుంధతి, జిల్లా నాయకులు తెల్ల సుగుణ, కిషోర్, డా. రాము, అరుణ బూర్గుల ప్రమోద, మానస తదితరులు పాల్గొన్నారు

## పత్రికా ప్రకటజిల్లా స్థాయి సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్స్

ప్రభాతవార్త సుబేదారి :

తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు తేదీ: 06092025 రోజున ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్స్ 202526 కొరకు హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జిల్లా స్థాయి సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్స్ నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన మరియు క్రీడల అధికారి శ్రీ గుగులోతు అశోక్ కుమార్ గారు తెలియచేసినారు. హనుమకొండ జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు అందరు పాల్గొనవలసినదిగా కోరినారు. తేదీ: 06092025 రోజున హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం నందు ఉదయం 08:00 గం. లకు మీ గుర్తింపు కార్డు మరియు ప్రస్తుత సర్వీస్ ధ్రువీకరణ పత్రం లతో హాజరు కాగలరు. అథ్లెటిక్స్), బాస్కెట్ బాల్ , షటిల్ బాడ్మింటన్ క్రికెట్ , చెస్ ), క్యారమ్స్ ఫుట్ బాల్ (బి), హాకీ , కబడ్డీ ), లాన్ టెన్నిస్ పవర్ లిఫ్టింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్), వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్ రెజ్లింగ్, బెస్ట్ ఫిజిక్, యోగా ఖోఖో మొదలగు క్రీడాంశాలలో పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనపరిచిన క్రీడాకారులు ఈనెల 9 మరియు 10 తేదీలలో వెయిట్ లిఫ్టింగ్, అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్, హాకీ క్రీడలకు సంబంధించిన వారు జింఖానా గ్రౌండ్స్ నందు, చెస్, క్యారమ్స్ క్రీడలకు సంబంధించిన వారు ఎల్బీ ఇండోర్ స్టేడియం నందు మరియు మిగతా క్రీడలకు సంబంధించిన వారందరూ లాల్ బహదూర్ స్టేడియం, హైదరాబాద్ నందు ఉదయం హాజరు కావలసి ఉంటుంది. వివరములకై శ్రీ శ్రీమన్నారాయణ అథ్లెటిక్స్ కోచ్ సెల్ నెం : 9441086556 ను సంప్రదించగలరు.

## పెద్ద చెరువును పరిశీలించిన ఎసిపి

హసన్ పర్తి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త.



గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్ హసన్ పర్తి పెద్ద చెరువును బుధవారం కాజీపేట ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి పరిశీలించాడు. వినాయక నిమజ్జనానికి కావలసిన ఏర్పాట్లను స్థానిక సిఐ చేరాలు, ఎస్సై దేవేందర్ లతో కలసి పరిశీలించాడు. నగరంలోని ఏ ఏ ప్రాంతాల నుంచి వినాయక ప్రతిమలు వస్తాయో అడిగి తెలుసుకున్నాడు. వినాయక నిమజ్జనాన్ని తిలకించడానికి వచ్చే ప్రజలకు కావలసిన సౌకర్యాలను, విద్యుత్ దీపాలను, పనిచేసే సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నాడు. శుక్రవారం అధికంగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని దానికి కావలసిన అన్ని ఏర్పాట్లను చూసుకోవాలని సిఐ కి సూచించాడు. నిమజ్జనం రోజు యువకులు భక్తిశ్రద్ధలతో, క్రమ పద్ధతిలో కార్యక్రమాలు నిర్వహించుకోవాలని అందుకు పోలీసుల సూచనలు పాటించాలని కోరాడు. మద్యం సేవించడం, డీజేలను ఉపయోగించడము వంటివి చేయకూడదని తెలిపాడు. సాధ్యమైనంతవరకు నిమజ్జనం రాత్రి 12 గంటల లోపు జరిగేటట్లు నిర్వాహకులు బాధ్యతలు తీసుకొని నిమజ్జన వేడుకను సంతోషంగా నిర్వహించుకోవాలని సూచించాడు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాలకు వెళ్లి, జాబ్ క్యాలెండర్ ఎక్కడ అని ప్రశ్నించాలి

కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ఎక్కడా అని కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీంచాలి

స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు

సెప్టెంబర్ 3, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:స్థానిక సంస్థల ఎన్నికల్లో జాబ్ క్యాలెండర్ ఎక్కడ అని విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు గ్రామాలకు వెళ్లి ప్రశ్నించాలని స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు వెల్తూరి సాయికుమార్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గరికి వస్తున్న సమయంలో విద్యార్థులు నిరుద్యోగులు మహిళలు అందరూ పల్లె బాట పట్టి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెట్టిన హామీలను నెరవేర్చాలని కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదించాల్సిన అవసరం ఉందని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు అంతా ఏకమై వారిని ఎలక్షన్లో బొందపెట్టి ఏరి కోరి తెచ్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను మోసం చేసి విద్యార్థుల ను నమ్మించి గొంతు కోసింది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.గత ప్రభుత్వంలో అనేక ఉద్యమాలు చేసి నిరుద్యోగ జేఏసీ ఏర్పాటు చేసుకొని కాంగ్రెస్ పార్టీకి నిరుద్యోగులు అందరూ ఓటు వేయాలని ప్రచారం చేసి గద్దనెక్కించుకుంటే ఈరోజు నిరుద్యోగుల గురించి పట్టించుకోకుండా జాబ్ క్యాలెండర్ వెయ్యకుండా దివాలా తీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే జాబ్ క్యాలెండర్




రిలీజ్ చేసి నిరుద్యోగులకు అండగా నిలవాలని స్థానిక సంస్థల్లో ప్రతి ఒక్క నిరుద్యోగి నిలదీయాల్సి న అవసరం ఉంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు మహిళలకు స్కూటీ ఇస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టి కాంగ్రెస్ పార్టీ అధినేత అయిన రాహుల్ గాంధీతో స్కూటీలు ఇస్తాము అని చెప్పడం జరిగింది కానీ ఇంతవరకు స్కూటీల ఊసే లేకుండా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంది తెలంగాణ రాష్ట్రంలో ఒక్క మహిళా కన్నా స్కూటీ ఇచ్చిందా అని ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాం.ఈ కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ నాయకులు ప్రతాప్, అజయ్, వెంకటేష్ ,చౌదరి ,శ్రీకాంత్, మహదేవ్ ,టికాజి, రాజు, గణేష్, శివ,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీనగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి హోమం

హసన్ పర్తి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త.

హసన్ పర్తి: గాంధీనగర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతిన నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం రోజున తెల్లవారుజామున 4"గ" కు దహనం రమేష్ శర్మ అయ్య గారు ఆధ్వర్యంలో మహా గణపతి హోమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ అధ్యక్షులు దికొండ బిక్షపతి సుధారాణి, ఆరెల్లి వెంకటస్వామి జయప్రద, చెన్నూరి శ్రీనివాస్ శ్వేత, నల్ల కిరణ్ సోనీ, చెన్నూరి శ్రీకాంత్ జయలత, ఎలిగేటి వెంకటేశ్వర్లు కవిత, ఆరెల్లి నాగరాజు పావని, ఆదేపు చంద్రమోహన్ వరలక్ష్మి, చేరాల రవీందర్ సుజాత, ఆరెల్లి లక్ష్మణ్ జాహ్నవి, కుంభకార్ సాయి వైష్ణవి, మండల రాజేందర్ సంధ్యారాణి, వల్లూరి వెంకటేశ్వర్లు కవిత, శీలం రమేష్ స్వరూప, చేరాల ఉమామహేశ్వర పల్లవి దంపతులు,అఖిల్,భరత్ లతోపాటు కాలనీవాసులు పాల్గొన్నారు. అనంతరం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.



# భగవన్నామస్మరణతో మానసిక ప్రశాంతత

పరకాల సెప్టెంబర్ 3 (ప్రభాత వార్త

)నిత్య జీవితంలో కొంత సమయాన్ని భగవన్నామస్మరణకు కేటాయిస్తే మానసిక ప్రశాంతత చేకూరుతుందని మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, కుంకుమేశ్వర స్వామి దేవాలయ మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలో ముదిరాజు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలను నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ అందరూ ఒక దగ్గర కలుసుకునేందుకు నవరాత్రి ఉత్సవాలు దోహదపడతాయన్నారు. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని, వత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చన్నారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని, ఇతరులకు ఇబ్బందులు కలుగకుండా కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉత్సవాల్లో ఆర్భాటాల కన్నా ఆధ్యాత్మికతకు అధిక ప్రాధాన్యతనివ్వాలని, చిన్నారులకు హైందవ సంప్రదాయాలు, పురాణాలు, ఇతిహాసాల గురించి తెలియజేయాలన్నారు. చిన్నారులకు ఈ విషయంపై అవగాహన కల్పించి వాటి పరిరక్షణలో భాగస్వాములను చేయాలన్నారు.



# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫీ**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**



రాజీ మార్గమే రాజా మార్గం అని కక్షిదారులు ఈ నెల 13న జరిగే జాతీయ లోకన అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫీ అన్నారు. బుధవారం కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా జడ్జి మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందన్నారు. రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబ పరమైన, వైవాహిక జీవితానికి సంబందించి, బ్యాంకు రికవరి, విద్యుత్ చౌర్యం, చెక్‌బౌన్స్, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్‌ఫండ్ కేసులు ఇతర రాజీ పడదగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకొని కోర్టులు చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృధా చేసుకోవద్దన్నారు. పోలీస్ అధికారులు, కోర్టు కానిస్టేబుళ్లు రాజీ పడదగిన కేసులను గుర్తించి ఇరువర్గాలను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి శాలిని, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతి మురారి, తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి ధీరజ్‌కుమార్, అధనపు జూనియర్ సివిల్ జడ్జి కృష్ణతేజ్, అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ కిరణ్‌నాయక్, డిఎస్పి తిరుపతిరావు, కోర్టు పరిపాలన అధికారి క్రాంతికుమార్, పిపి వెంకటయ్య, రవికుమార్, సీఐలు, ఎస్సైలు, ఎక్సైజ్ అధికారులు, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.




## కేయూ కీర్తిపతాకంను క్రీడలలో ఎగురవేయాలి

**-కేయూ వీసీ కె.ప్రతాప్‌రెడ్డి**

**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :**



కాకతీయ విశ్వవిద్యాలయం కీర్తిపతాక్క ను క్రీడలలో ఎగురవేయాలని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ప్రొఫెసర్ వై. వెంకయ్య అధ్యక్షతన జరిగిన "ఫిజికల్ డైరెక్టర్స్ మీట్ -2025" కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. విశ్వవిద్యాలయ పరిధిలోని అన్ని కళాశాలల వ్యాయామ అధ్యాపకులు సమన్వయంతో పని చేయాలని, క్రీడల అభివృద్ధికోసం అవసరమైన వనరులను నిబంధనల ప్రకారం కేటాయిస్తామన్నారు. విశ్వవిద్యాలయ క్రీడారంగంలో ప్రతిష్ఠ పెరిగేలా చర్యలు తీసుకుంటామని, గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారి టాలెంట్‌ను అభివృద్ధి పరచాలన్నారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రం మాట్లాడుతూ నిధుల కొరత ఉన్నా, స్పోర్ట్స్ కార్యక్రమాలను క్రమశిక్షణతో నిర్వహించాలని, దశలవారిగా సమస్యలు పరిష్కరించేందుకు యూనివర్సిటీ కృషి చేస్తోందని తెలిపారు. కాంపస్ కాలేజ్ ప్రిన్సిపాల్, స్పోర్ట్స్ బోర్డు ఛైర్మన్ ప్రొఫెసర్ టి.మనోహర్ మాట్లాడుతూ ఎక్కువ మంది విద్యార్థులు గ్రామీణ ప్రాంతాలకు చెందినవారే కావడంతో, వారిలో ఉన్న క్రీడాసక్తిని మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఫైనాన్స్ ఆఫీసర్ డాక్టర్ హబీబుద్దిన్, ప్రొఫెసర్ రమేష్ రెడ్డి, డాక్టర్ సోమన్న, డాక్టర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ట్రైన్ డ్రైవర్ పుస్తకావిష్కరణ

**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయ సోషియాలజీ విభాగ పరిశోధక విద్యార్థి డాక్టర్ కిన్నెరా వెంకటేశ్వర్లు చే రాయబడిన పుస్తకం ట్రైన్ డ్రైవర్స్ అనే పుస్తకాన్ని వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సోషియాలజీ విభాగ అధిపతి డాక్టర్ ఎం.స్వర్ణలత, డాక్టర్ కే. అయిలయ్య పాల్గొన్నారు. ఈ పుస్తకానికి సంపాదకీయం డాక్టర్ కే.అయిలయ్య చేసినట్టు గా డాక్టర్ కిన్నెరా వెంకటేశ్వర్లు తెలిపారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆయనను అభినందించారు.



## పంట నష్టంపై వ్యవసాయ అధికారుల సర్వే

**-1500 ఎకరాల నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా**

**-మహదేవపూర్ మండల వ్యవసాయ అధికారిణీ సుప్రజ్యోతి**

**కాళేశ్వరం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**

ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన నష్టం జరిగిన పత్తి, వరి పంటలను కాళేశ్వరం, అన్నారం, చంద్రుపల్లి గ్రామాలలో వ్యవసాయ అధికారి సెహెచ్.సుప్రజ్యోతి, వ్యవసాయ విస్తరణాధికారిణీ పి.పుష్పలత సందర్శించారు. మహదేవ్‌పూర్ మండలంలో సుమారు 1500ఎకరాల పత్తి, వరి పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా నివేదికను ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి గ్రామంలో రైతు వారిగా పంట నష్టం సర్వేను వ్యవసాయ అధికారుల ద్వారా చేపట్టడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి సుప్రజ్యోతి తెలిపారు.

## విఘ్న నివారణం సర్వ భూత హితం

**-ఘనంగా లక్ష్మీ గణపతి మూల మంత్ర హవనం**

**కాళేశ్వరం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా విజయ గణపతికి అర్చకులు లక్ష్మీ గణపతి హోమం ఘనంగా నిర్వహించారు. ప్రజలంతా ఎలాంటి రోగాల భారిన పడకుండా సుఖశాంతులతో పాడి పంటలతో జీవించాలని గణనాథునికి గణపతి హోమం చేశారు. శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవాలయంలో గణపతి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కార్య నిర్వహణ అధికారి ఎస్ మహేష్, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు.

## యూరియా కోసం రైతుల ఆందోళన

**నర్సంపేట, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**

యూరియా కావాలంటూ బుదవారం నర్సంపేటలో రైతులు ఆందోళన చేపట్టారు. మండలంలోని పలు గ్రామాల నుంచి నర్సంపేటకు వచ్చిన రైతులు ఉదయం నుంచి ఆయా షాపుల ముందు పడిగాపులు కాశారు. మధ్యాహ్నం పట్టణంలోని అంగడి సెంటర్‌లో రోడ్డుపై బైఠాయించి యూరియా కావాలంటూ నినాదాలు చేశారు. రోడ్డుపై బైఠాయించడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుండటంతో స్థానిక పోలీసులు చెదగొట్టే ప్రయత్నం చేయడంతో వాగ్వివాదం జరిగింది. దీంతో వ్యవసాయ అధికారులు వచ్చి రైతులకు యూరియా తెప్పిస్తామని హామి ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

## డ్రైనేజ్ సమస్యపై ఆగ్రహం

**ఇంకుడు గుంట నిర్మించాలని సూచన**

**ఇసుక కంకర ధరలపై ఆగ్రహించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్**

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:**



మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ డ్రైనేజ్ సమస్యపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆగ్రహించారు. బుధవారం రోజున హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ముల్కనూర్ మోడల్ స్కూల్ ప్రాంగణం చుట్టూ పరిశీలించి డ్రైనేజ్ సమస్య త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో 10 శాతం ఇండ్లకు కూడా ఇంకుడు గుంతలు లేవని సంబంధిత అధికారులపై ఆగ్రహ వ్యక్తం చేశారు. త్వరతగతిన ఇంకుడు గుంటలు నిర్మించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా లకు వాడే ఇసుక, కంకర , అధిక ధరలకు కొనుగోలు చేయడంపై అధికారులపై మరోసారి అగ్ర వ్యక్తం చేసి పేదలకు అందుబాటులో ఉండే ధరలకు, ప్రభుత్వం నిబంధనలకు లోబడి విక్రయించేటట్లు చూడాలని అధికారులకు గుర్తు చేశారు. నిబంధనలకు అతిక్రమించి ముడి సరుకులు అధిక ధరలకు అమ్మితే సమాచారం ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఎస్సీ కాలనీ లోని అంగన్వాడి సెంటర్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు డిపిఓ ఎంపీడీవో వీరేశం, డి ఈ శిరీష పంచాయతి సెక్రటరీ పూర్ణచందర్, మాజీ ఉప సర్పంచ్ కొలుగురి రాజు, ముల్కనూర్ ఎస్సై రాజు తదితరులు పాల్గొన్నారు

## కస్తూర్బా పాఠశాలలో హెల్త్ క్యాంప్

**ప్రభాత వార్త ఎల్కతుర్తి**




మండల కేంద్రములో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాలలో హెల్త్ క్యాంపు ను నిర్వహించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అనిత దేవి మాట్లాడుతూ. ఆర్బిఎస్కె టీం ఆధ్వర్యంలో హెచ్ బి టెస్టులు ఆరవ తరగతి నుండి 12వ తరగతి విద్యార్థులకు ఈ హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగిందనీ ఆర్ బి ఎస్ కే టీం నోడల్ ఆఫీసర్ డాక్టర్ దుర్గాప్రసాద్ మెడికల్ ఆఫీసర్ కవిత ఆధ్వర్యంలో విద్యార్థులకు టెస్టులు నిర్వహించి వారికి సరిపడే మందులను ఇవ్వడం జరిగిందని వారన్నారు వారితోపాటు అధ్యాపకులు విద్యార్థినిలు పాఠశాల ఏఎన్ఎం జే అరుణ తదితరులు పాల్గొన్నారు

## కేయూ ఎల్ఎల్‌బి పరీక్షలు వాయిదా

**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :**

ఈనెల 6వ తేదీ (శనివారం)న జరగాల్సి న కాకతీయ విశ్వవిద్యాలయ ఎల్.ఎల్.బి. (మూడు సంవత్సరాల) కోర్సు రెండవ సెమిస్టర్, మూడవ పేపర్, ఎల్.ఎల్.బి. (ఐదు సంవత్సరాల) కోర్సు ఆరో సెమిస్టర్, మూడవ పేపర్ పరీక్షలు, సెప్టెంబర్ 12వ తేదీ (శుక్రవారం) కి వాయిదా వేస్తున్నట్టు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షల సంబంధిత పరీక్షా కేంద్రాలు, సమయాలలో ఎటువంటి మార్పులు ఉండవు అని, మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ చూడవచ్చు అన్నారు.

# అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఎమ్మెల్యే కడియం

## - 29కోట్లతో కాలువ నిర్మాణం పూర్తి చేయించిన ఎమ్మెల్యే
## - గండిరామారం కుడికాలువ ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే

రఘునాథపల్లి, సెప్టెంబరు3 ప్రభాతవార్త :
ఒకప్పుడు రాష్ట్రంలోనే అత్యంత కరువు ప్రాంతమైన జనగామ నేడు రాష్ట్రంలోనే ఎక్కువ వరిధాన్యం ఉత్పత్తి చేసున్న జిల్లాగా మారిందని, దానికి కారణం దేవాదుల ఎత్తిపోతల పథకమే అని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. మండలంలోని గండిరామారం (మల్లన్న గండి) రిజర్వాయర్ నుండి 29కోట్లతో నిర్మించిన కుడి కాలువ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలువను ప్రారంభించి కాలువ ద్వారా సాగు నీటిని విడుదల చేశారు. అనంతరం ఎంపీ కావ్య మాట్లాడుతూ ఎడారివంటి పరిస్థితుల్లో జీవిస్తున్న రైతుల సంక్షేమం కోసం ఇంత భారీ ఎత్తున నీటిని విడుదల చేయడం నిజంగా ఒక చారిత్రాత్మక ఘట్టమని అన్నారు. గత 20ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తనదైనశైలిలో అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చారని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గానికి మరింత నిధులుతెచ్చి అభివృద్ధి చేసి చూపిస్తాం అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీఒక్కరూ కృషి చేయాలి అని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ 29కోట్లతో నిర్మించిన మల్లన్న గండి రిజర్వాయర్ కుడి కాలువ ద్వారా 5వేల 600ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందనుందని తెలిపారు. ఈ రోజు నాకు చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తంచేశారు. రాజకీయాలు సంపాదన కోసం కాదని సేవ చేయడానికి మాత్రమే చేయాలనీ సూచించారు. ప్రజలలో ఉంటు ప్రజల కష్ట సుఖలలో పాలుంచుకుంటే గుర్తింపు అదే వస్తుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరాలని అవిధంగా ప్రతీ కార్యకర్త కృషి చేయాలనీ అన్నారు. ముఖ్యమంత్రి మన నియోజకవర్గం పై చూపిస్తున్న ప్రేమకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణాలోనే రెండవ అతి పెద్ద నగరం అయిన వరంగల్ కు క్రికెట్ స్టేడియం, స్పోర్ట్స్ స్కూల్ కావాలని అడిగిన వెంటనే మంజూరు ఇచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి మనపై చూపిస్తున్న ప్రేమను కాపాడుకోవాలంటే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురావేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్‌రెడ్డి, చిల్పూర్ టెంపుల్ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు కరుణాకర్ రావు, నరేందర్ రెడ్డి, నీటి పారుదలశాఖ ఎస్ఈ సుధీర్, ఈఈ వినయ్, డీఈ సంపత్, ఏఈలు ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.







# జనగామ వార్త



# సన్నబియ్యం సరఫరా సాఫీగా జరగాలి

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

జనగామ టౌన్, సెప్టెంబరు3 ప్రభాతవార్త :
జనగామలోని రేషన్‌షాప్‌లను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా కలెక్టర్ బియ్యం సరఫరా విషయాలు, బియ్యం క్వాలిటీ గురించి తెలుసుకొన్నారు. కొత్తగా వచ్చిన రేషన్ కార్డుదారులు సన్నబియ్యం పొందాలని తెలియజేశారు. జిల్లాలోని రేషన్ డీలర్లు అందరూ ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా సమయపాలన పాటిస్తూ రేషన్‌షాపులు సకాలంలో తెరిచి లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సన్నబియ్యం పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏసీఎస్ఓ ఇర్ఫాన్ అహ్మద్‌ఖాన్, డిటి సిఎస్ ఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.



# కళా ఉత్సవంలో మొదటిస్థానంలో వాణీస్కూల్ విద్యార్థులు

బచ్చన్నపేట, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :
జిల్లా స్థాయి కళాఉత్సవంలో మండల స్థాయిలో ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో వాణిస్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి కళాఉత్సవం పోటీలలో పాల్గొన్నారు. ఇందులో మండలంలోని వాణి హైస్కూల్ విద్యార్థులు సిరుముల్లా సాత్విక, ఎడ్లసానిక, తబస్సుం, బొమ్మిడి దీప్తి థియేటర్ గ్రూప్‌లోని షార్ట్ ప్లే విభాగంలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. కాగా, వీరు ప్రదర్శించిన నాటికను చూసిన అధికారులు, వివిధ ఉపాధ్యాయులు, విద్యార్థులు కొనియాడారు. అలాగే విజువల్ ఆర్ట్స్ విభాగములోని శిల్పకళలో చల్లా హర్షిత్ వాణిస్కూల్ విద్యార్థి జిల్లాలో రెండవ స్థానంలో గెలుపొందాడు. వీరికి ఏఎంఓ శ్రీనివాస్ చేతుల మీదిగా ప్రశంసా పత్రం అందించారు. ఈసందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ భాస్కరుని సుమలత వీరిని అభినందించారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయులు స్వాతి, శ్రీనివాస్, బాబు, వినయ్, శ్వేత, రోజా, మోనిక, శశికళ, స్వప్న, శ్రీలత తదితరులు విద్యార్థులను అభినందించారు.



# మైనారిటీ కళాశాలలో అధ్యాపక ఉద్యోగానికి దరఖాస్తుల ఆహ్వానం

జనగామ టౌన్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :
జనగామ జిల్లా శామీర్‌పేట లోని మైనారిటీ రెసిడెన్షియల్ బాలుర కళాశాలలో ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన ఫిజికల్ సైన్స్ జూనియర్ లెక్చరర్ ఉద్యోగ నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరుతున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి విక్రమ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిజికల్ సైన్స్‌లో 50మార్కులతో పీజీ పూర్తి చేసి బి.ఎడ్ అర్హత కలిగి 44సంవత్సరముల లోపు ఉండాలని అలాగే బోధనలో మూడు సంవత్సరముల అనుభవం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు జిల్లాకు చెందిన వారు మాత్రమే దరఖాస్తులు సమర్పించాలని, ఈనెల 6వ తేదీ సాయంత్రం 4:30గంటల లోపు కలెక్టర్ కార్యాలయంలోని రూమ్ నెంబర్ ఎఫ్ 25లో గల మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయంలో దరఖాస్తులు అందచేయాలన్నారు.

# కాంగ్రెస్‌పార్టీలో చేరికలు

తరిగొప్పుల, సెప్టెంబరు3 ప్రభాతవార్త :
కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలు, జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి నియోజకవర్గ ప్రజలకు అందిస్తున్న సేవలకు ఆకర్షితులై మండలంలోని అబ్దుల్ నాగారం ఇతర పార్టీల నుండి కొందరు కాంగ్రెస్‌పార్టీలో చేరారు. గ్రామశాఖ అధ్యక్షుడు కావటి సుధాకర్, మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం రోజున డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో మాజీ వార్డ్ మెంబర్ భాష బోయిన రాజు, బైరగొని రాజు, గొట్టే ఎల్లయ్య, కర్ణ కంటి వెంకటేశ్వర్లు, మూల రాజు ఉన్నారు. కార్యక్రమంలో గ్రామ యూత్ అధ్యక్షుడు పండుగ సంపత్, ఉపాధ్యక్షుడు నీల రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గణపతి నవరాత్రుల ఉత్సవాలు

బచ్చన్నపేట, సెప్టెంబరు3 ప్రభాతవార్త :
గణపతి నవరాత్రి ఉత్సవాలను మండలప్రజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. వినాయక చవితిని పురస్కరించుకొని గత నెల 27న వాడవాడలా ప్రతిష్టించిన వివిధ ఆకృతులలో వివిధ రకాల లో ప్రతిష్టించిన గణపతులకు భక్తులు కుంకుమార్చనలు ప్రత్యేక పూజలు తోపాటుగా అన్న ప్రసాద కార్యక్రమాలు చేపట్టారు. 8వ రోజు అయిన బుధవారం ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో వాడవాడల అన్నప్రసాదరణ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా మండలకేంద్రంలో ఇటీవల నూతనంగా నిర్మించిన శివాలయ ప్రాంతంలో ఏర్పాటు చేసిన గణపతికి డిసిసి ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు అన్నప్రసాదాల కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు.



# బచ్చన్నపేట ఎంపీడీవోగా మమత బాధ్యతలు

బచ్చన్నపేట, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :
బచ్చన్నపేట ఎంపీడీఓగా మమత బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇన్‌చార్జి ఎంపీడీవోగా పనిచేసిన మల్లికార్జున్ ఇక్కడే ఎంపీవోగా కొనసాగనున్నారు. మమత మేడ్చల్ జిల్లా శామీర్‌పేటలో ఎంపీడీఓగా పనిచేసి బదిలీపైవచ్చి రెగ్యులర్ ఎంపీడీఓగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందించాలని సూచించారు. ప్రజా సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలన్నారు. మండలస్థాయి అధికారులు అందరం కలిసి సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుదామని పిలుపునిచ్చారు.



# మద్యం టెండర్లో గౌడులకు 25 శాతం వాటా ఇవ్వాలి

**నర్సంపేట, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం మద్యం టెండర్లలో గౌడ కులస్తులకు 25 శాతం వాటా ఇవ్వాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ డిమాండ్ చేశారు.పట్టణంలో బుధవారం మోకుదెబ్బ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం గౌడ కులస్తులకు మద్యం దుకాణాలలో 15 శాతంకేటాయించడం జరిగిందన్నారు. కామారెడ్డి లో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో గౌడ కులస్తులకు మద్యం దుఃఖణాల కేటాయింపులో 25 శాతం ఇస్తామని వాగ్దానం చేసిందన్నారు.కామారెడ్డి డిక్లరేషన్ లో గౌడ్స్ కు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. కామారెడ్డి లో కాంగ్రెస్ ఇచ్చిన ప్రకారంగా 25 శాతం వాటా డిక్లరేషన్



విస్మరించడం సరికాదన్నారు.మద్యం టెండర్లలో 3 లక్షలు కాకుండా 2 లక్షలు కుదించాలని, బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదించాలన్నారు. రెండేళ్లుగా తాటి చెట్ల పైనుంచి పడి చనిపోయిన, గాయపడిన 7 వందల మంది గీత కార్మికులకు పెండింగ్ లో 7 కోట్ల రూపాయల ఎక్స్ గ్రేషియా వెంటనే చెల్లించాలని, జనగామ జిల్లా కు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికుడికి పింఛన్ మంజూరు చేయాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

**-మోకుదెబ్బ జిల్లా ప్రచార కార్యదర్శి గా శ్యామ్ సుందర్ గౌడ్.....**

దుగ్గొండి మండలం లక్ష్మి పురం గ్రామానికి చెందిన బొమ్మగాని శ్యామ్ సుందర్ గౌడ్ ను మోకుదెబ్బ హన్మకొండ జిల్లా ప్రచార కార్యదర్శిగా నియమించినట్లు మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. గత రెండేళ్లుగా శ్యామ్ కుమార్ గౌడ్ గౌడ కులస్తులకు చేస్తున్న సేవలను గుర్తించి ఈ పదవిలో నియమించిన ట్లు రమేష్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, హన్మకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు తోటకూరి రాందాస్ గౌడ్, గోపగాని వెంకట్ గౌడ్, జిల్లా సలహాదారులు రామగోని సుధాకర్ గౌడ్,జిల్లా కార్యదర్శి బోడిగే మల్లేశంగౌడ్, మేరుగు మల్లేశంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్‌కు ప్రాధాన్యమివ్వాలి

**-నియోజకవర్గ అధ్యక్షుడు**

**తుమ్మలపెల్లి సందీప్**

**నర్సంపేట, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు 20 శాతం సీట్లు కేటాయించి అధిక ప్రాధాన్యమివ్వాలని తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ కు 20శాతం సీట్లు ఇవ్వాలని కోరడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన



నర్సంపేట ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్న నేను తప్పక అమలు చేస్తామని అన్నారు. యూత్ కాంగ్రెస్ తోనే కాంగ్రెస్ పార్టీకి, దేశానికి బంగారు భవిష్యత్ అని కొనియాడారు, యువత కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు కష్టపడి పని చేసే ప్రతి యూత్ కాంగ్రెస్ కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలోనే అధిక ప్రాధాన్య త ఉంటుంద ని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జాయిం ట్ సెక్రెటరీ మోడెం ఎల్లా గౌడ్, నల్లబెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పురుషోత్తం సురేష్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంత రంజిత్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్కె షఫిక్, దుగ్గొండి మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు నరిగె ప్రవీణ్, శ్రీకాంత్, అవినాష్, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

# బంజారాలకు ఎస్టీ హోదా సరియైనదే

**-విశ్రాంత విద్యాధికారి దేవా**

**నల్లబెల్లి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

తెలంగాణలో రాష్ట్రంలో నివసిస్తున్న బంజారాలకు ఎస్టి హోదా సరి అయినదేనని విశ్రాంత మండల విద్యాధికారి మాలోత్ దేవా పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. సోయం బాబురావు కథనం ప్రకారం మేము అడవుల్లో ఉండి జ్ఞానం లేక తెలుసుకోలేక పోయినాము అందుకే ఇప్పుడు తెలంగాణ ప్రాంతంలో సుగాలి బంజరుల తోపాటు లంబాడీలను తొలగించాలని సుప్రీంకోర్టును ఆశ్రయించడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అసలు విషయానికొస్తే ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న సుగాలి బంజారా లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చినారు ఇదే తరహాలో ఎస్టీ జాబితాలో చేర్చినారని ఆయన గుర్తు చేశారు. 1956 నుండి 1976 వరకు తెలంగాణ ప్రాంతంలో నివసిస్తున్న సుగాలి బంజారా తోపాడు లంబాడి వారు ఆదివాసుల మాదిరి చైతన్యవంతులై రాష్ట్ర ప్రభుత్వంతోపాటు కేంద్ర ప్రభుత్వానికి అనేక విధాల వినతులు చేయగా ఒకే రాష్ట్రంలో ఒకే తెగకు చెందిన వారిని వేరువేరుగా చూడడం సరికాదని తెలంగాణ ప్రాంతంలో ఉండే సుగాలి



బంజారా తో పాటు లంబాడి వారు యానాది ఎరుకల వారిని ఎస్కె జాబితాలో చేరుస్తూ ఆనాడు అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వం పంపినారని ఆయన గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం 1976లో రాజ్యాంగ సవరణ ద్వారా ఆంధ్రప్రదేశ్ లోని తెలంగాణ ప్రాంత సుగాలి బంజారా లంబాడి యానాది ఎరుకల వారిని ఎస్టీ జాబితాలో చేర్చి నాలుగు శాతం ఉన్న రిజర్వేషన్ను ఆరు శాతానికి పెంచారని లంబాడి యానాది ఎరుకల వారికి అదనంగా రెండు శాతం పెంచినట్లు ఆయన గుర్తు చేశారు. సోయం బాబురావు లాంటి వాళ్లకు నష్టం ఏమిటి అని ఆయన సూటి ప్రశ్నవేశారు. కొంతమంది కావాలని ఇంతకుముందు రాజ్యాంగం ప్రకారం రాలేదన్నారు. తమకు తెలిసినంతవరకు రాష్ట్రంతో పాటు కేంద్రం తెలంగాణలోని సుగాలి బంజారాలను లంబాడి యానాది ఎరుకల వారిని రాజ్యాంగబద్ధంగా 108 /1976 రాజ్యాంగ సవరణ ద్వారా ఎస్టీ జాబితాలో చేర్చబడినట్లు ఆయన పేర్కొన్నారు. సుప్రీం కోర్టు ఇచ్చిన నోటీస్కు జవాబు ఇస్తూ రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన వారిని తొలగించలేమని ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ ఆర్థిక సామాజిక విద్యా రంగాలలో అభివృద్ధి కొరకు 10 సంవత్సరాల వరకు సౌకర్యాలు పొందడానికి ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో కొంతమంది ఎస్సీ ఎస్టీ వర్గాలలో చేసే అనుచిత పనుల వలన సమాజంలో వర్గ పోరు వచ్చే అవకాశం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటివి రాకుండా అందరికీ సమాన అవకాశం సమస్య పరిష్కారం కొరకు అందరూ పాటుపడి రిజర్వేషన్ రక్షణ కొరకు ముందుకు సాగాలని ఆయన కోరారు. ఎస్సీ ఎస్టీ 1950 ఆక్ట్ 1956వ సంవత్సరం 1976 సంవత్సరం రాజ్యాంగ సవరణ గెజిట్ తో పాటు జాబితా జతపరిచినట్లు ఆయన గుర్తు చేశారు.. ఇప్పటికైనా మా జాతులపై కక్షపూరితంగా ఇబ్బంది గురి చేసే వారు పునరాలోచించి ఇలాంటి తప్పుడు వ్యవహారాలకు తెర లేపకూడదని ఆయన హితవు పలికారు. మళ్లీ మాపై అలజడిని సృష్టించే ప్రయత్నం సృష్టిస్తే రాజ్యాంగబద్ధంగా ఎస్టీల అందరం ఏకమై తమ సత్తా ఏంటో చూపిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య మాల మహానాడు మండల ప్రధాన కార్యదర్శి ధారా రవికుమార్. తదితరులు పాల్గొన్నారు.




## అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన పెండెం రామానంద్

**నర్సంపేట, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**



నర్సంపేట పట్టణానికి 19వ వార్డు, 20వ వార్డు,21వ వార్డు, 10వ వార్డు,3వ వార్డు దగ్గర వినాయక మండపల వద్ద నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా విచ్చేసిన టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ గణనాథున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం మహాన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి , నర్సంపేట పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రవి,పంబి వంశీకృష్ణ, మాజీ కౌన్సిలర్ ములకల వినోద సాంబయ్య, నర్సంపేట నియోజకవర్గ అధ్యక్షులు తుమ్మలపల్లి సందీప్, నర్సంపేట పట్టణ కార్యదర్శి చిప్ప నాగ, బీరం భరత్ రెడ్డి,అప్పల శ్రీకాంత్, ములకల మనీష్, కొప్పు అశోక్,మేడం కుమార్, మెరుగు కిరణ్, సాయి శ్రవణ్ దాస్, ప్రశాంత్,వార్డు సభ్యులు, మహిళా నాయకులు ,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ చెక్కును పంపిణి చేసిన ఎమ్మెల్యే

**నర్సంపేట, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**



నర్సంపేట నియోజకవర్గానికి చెందిన 245 మంది లబ్దిదారులకు 2 కోట్ల 45 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా లబ్ది పొందిన లబ్దిదారులను నిధులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,వైస్ చైర్మన్ హరిబాబు,పీఏసీఎస్ చైర్మన్ రమణా రెడ్డి, స్థానిక తహసీల్దార్ రవిచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన అధికారులు

**నర్సంపేట, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**

ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ ఎం. యాకాద్రి మండలంలోని పలు గ్రామాల్లో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం సందర్శించారు. ఈ సందర్భంగా సహ పరిశోధన సంచాలకులు డా. ఆర్ ఉమా రెడ్డి ఆధ్వర్యంలో రైతు పొలాల్లో నిర్వహిస్తున్న వివిధ పరిశోధన, నూతన వంగడాల పరీక్ష క్షేత్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా గీసుకొండ మండలంలోని మాచాపూర్ గ్రామంలో అధిక సాంద్రత విధానంలో పండిస్తున్న పత్తి చేన్లను, అలాగే నర్సంపేట మండలంలోని గురజాల గ్రామంలో నేరుగా విత్తే విధానంలో పండిస్తున్న వరి పొలాలను సందర్శించారు. అలాగే జిల్లాలో రైతుల కోసం నిర్వహిస్తున్న వివిధ విస్తరణ కార్యక్రమాలను పురోగతి గురించి శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ డాక్టర్ ఎ విజయభాస్కర్, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జి. వీరన్న, డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ విశ్వతేజల తోపాటు ఏఈవో అశోక్, వ్యవసాయ విద్యార్థులు, ఆదర్శ రైతులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# కాకతీయుల కళా సంపద అద్భుతం

**-ఆకట్టుకున్న ప్రాకారపు ఆలయాలు శివ ద్వార పాలక విగ్రహాలు**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

శిల్ప సంపదను భావితరాలకు అందేలా చూడాలి సాన్‌ఫ్రాన్సిస్కో, బ్రునై భారత కాన్సుల్ ఐఎఫ్ఎస్ బృందం జిల్లా కలెక్టర్‌తో కలిసి కోటగుళ్ల సందర్శన కాకతీయుల నిర్మాణాలు ఎంతో అద్భుతమని భారత విదేశాంగ శాఖకు చెందిన సాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సుల్ జనరల్ శ్రీకర్ కె రెడ్డి, ఐఎఫ్ఎస్, బ్రూనై భారత హై కమిషనర్ రాము అబ్బగాని, ఐఎఫ్ఎస్ ఉన్నతాధికారులు అన్నారు.



బుధవారం కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గణపతి, నందీశ్వర, గణపేశ్వర, పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం తాళ్లపల్లి యాదగిరి గౌడ్ అధికారుల బృందానికి ఆలయ విశిష్టతను వివరించారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న శివ ద్వారా పాలక విగ్రహాలను చూసి ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు అధికారుల బృందాన్ని శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు. గణపురం తహసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో ఎల్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్స్పైర్ నామినేషన్స్ పూర్తి చేయండి

**జిల్లా సైన్స్ అధికారి బి. స్వామి**

కాటారం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త




డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి ఇన్స్పైర్ అవార్డు మానక్ కాంపిటేషన్ పై కాటారం, మహాముత్తారం, మలాల్ రావు, పలిమెల, మహాదేవపూర్ మండలాలలోని సైన్సు ఉపాధ్యాయులకు ఇన్స్పైర్ నామినేషన్ పై ఒకరోజు శిక్షణ జెడ్పిహెచ్ ఎస్ కాటారంలో ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో జిల్లా సైన్స్ అధికారి బి. స్వామి మాట్లాడుతూ.. ఇన్స్పైర్ నామినేషన్ జూన్ 15 నుండి సెప్టెంబర్ 15 వరకు నామినేషన్ చేసుకునేందుకు అవకాశం ఇచ్చింది కానీ జిల్లాలో ఇప్పటివరకు నామినేషన్ చాలా తక్కువగా నమోదు కాబడినవని తెలిపారు. ఈనెల 10వ తేదీలోపు ఇన్స్పైర్ కాంబినేషన్స్ అన్ని యాజమాన్యాల పాఠశాలలు ఇన్స్పైర్ నామినేషన్స్ ను పూర్తి చేయాలని తెలిపారు. ఇందులో ప్రతి ప్రాథమికోన్నత, ఉన్నత, ఇంటర్మీడియట్ పాఠశాలల నుండి నామినేషన్ చేసుకోవాలని, ప్రతి స్కూల్ నుండి ఐదు నామినేషన్స్ అప్ లోడ్ చేయాలని తెలిపారు. నామినేషన్ కు విద్యార్థుల అకౌంట్లు, రైట్ అప్ లను సిద్ధం చేసుకొని నామినేషన్ పూర్తి చేయాలని తెలిపారు. నామినేషన్ చేసిన ఐడియాలు సెలెక్ట్ కాబడితే పదివేల రూపాయలు అవార్డు ఇవ్వబడు తుందని, ఈ పదివేల రూపాయలు సైన్స్ ప్రాజెక్ట్ తయారు చేయడంలో రవాణా భత్యంగా ఉపయోగించుకోవాలని తెలిపారు. ప్రతి స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు సైన్స్ టీచర్లకు చేయి ఇన్స్పైర్ నామినేషన్ పూర్తి చేయించాలని తెలిపారు. సకాలంలో ఇన్స్పైర్ నామినేషన్ పూర్తి చేసి జిల్లాను సైన్స్ కార్యక్రమాల అభివృద్ధిలో ముందంజలో ఉంచాలని తెలిపారు. ప్రధానోపా ధ్యాయులు సోమలింగం, మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవి, ఫిజికల్ సైన్స్ ఫోరం జనరల్ సెక్రెటరీ గండురాజబాబు, బయో సైన్స్ ఫోరం అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, వివిధ పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టస్సార్ పట్టు వస్త్రాలు వ్యాపారాల నిర్వహణకు చర్యలు తీసుకుంటాం

**-సాన్ ఫ్రాన్సిస్కో, బ్రునై దౌత్య కార్యాలయాల అధికారులు శ్రీకర్ కె రెడ్డి, రాము అబ్బగాని**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



టస్సార్ పట్టు వస్త్రాలు వ్యాపారాల నిర్వహణకు చర్యలు తీసుకుంటామని సాన్ ఫ్రాన్సిస్కో, బ్రునై దౌత్య కార్యాలయాల అధికారులు శ్రీకర్ కె రెడ్డి, రాము అబ్బగాని తెలిపారు. బుధవారం మహాదేవపూర్ మండలం, టస్సార్ కాలనీలో పట్టు వస్త్రాలు నేస్తున్న నేత కుటుంబాలలో ప్రక్రియను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..టస్సార్ పట్టు వస్త్రాలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పనకుచర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే హైదరాబాద్ శిల్పారామంలో పట్టు వస్త్రాలు విక్రయానికి అనువుగా స్టాల్‌ను ఏర్పాటు చేపించినట్లు తెలిపారు. పట్టు వస్త్రాలను ఆన్లైన్ ద్వారా విక్రయించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇక్కడ నేస్తున్న పట్టు వస్త్రాలను టెస్కోకు ద్వారా విక్రయాలకు ఆవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పట్టు గుడ్ల నుండి దారం తీస్తున్న తీరును, వస్త్రాలు నేస్తున్న విధానాన్ని ఎంతో ఆసక్తిగా వీక్షి ంచి అభినందించారు. వ్యాపారం ఎలా ఉంటుందని గొర్రె బాబు ను అడిగి తెలుసుకున్నారు. పట్టు వస్త్రాలకు మంచి డిమాండ్ ఉన్నదని అన్ని సమస్యలు అధిగమిస్తూ అవకాశాలను అందిపుచ్చుకుని వ్యాపార వేత్తలుగా ఎదగాలని వారు ఆకాంక్షి ంచారు.

## డ్రోన్ ద్వారా నానో యూరియా పిచికారి

టేకుమట్ల సెప్టెంబర్ 03 ప్రభాతవార్త:



టేకుమట్ల మండలంలోని కుందనపల్లి గ్రామంలో సుంకరి పూర్ణచంద్రరావు అనే రైతు వ్యవసాయ భూముల్లో బుధవారం మండల వ్యవసాయ అధికారి కళ్యాణ్ ఆధ్వర్యంలో డ్రోన్ ద్వారా నానో యూరియా పిచికారి చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి కళ్యాణ్ మాట్లాడుతూ. డ్రోన్ ద్వారా పిచికారి చేయడం వలన పంట పెరుగుదల సమర్థవంతంగా ఉంటుంది. దీని ద్వారా మొక్కలకు సూక్ష్మ పోషకాలు అందిస్తాయి. వ్యవసాయ పొలం అంతా సమాన మోతాదులో పిచ్చ గారి చేసే మందు పడుతుంది. సమయము హాదా అవుతుంది కూలీల కొరత ఉండదు. క్రిమ్ సవారక మందులు పిచికారి చేయడం వల్ల రైతులు అనారోగ్య బారిన పడుచున్నారు. డ్రోన్ ద్వారా పిచ్చకారి చేస్తే రైతులకు ఎలాంటి సమస్య ఉండదు పర్యావరణ పరిరక్షణ కాలుష్యం ఉండదన్నారు. వ్యవసాయ విస్తీర్ణ అధికారులు రాహుల్, రైతు పూర్ణచందర్రావు పాల్గొన్నారు.

## గణపయ్యకు ఘనంగా కుంకుమార్చనలు... అన్నదానాలు.

చిట్యాల, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :



నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం ఏడవ రోజు గణపయ్య ను భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మొక్కులు సమర్పించుకుం టున్నారు. మంటపాల వద్ద అన్నదానాలు చేశారు. మండల కేంద్రంలోని వర్తక సంఘం అధ్యక్షుడు తాటిపల్లి శ్రీనివాస్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు వల్లాల ప్రవీణ్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు ఆకుల రవీందర్, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. వెంకట్రావుపల్లి (సి) లోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో కొలువుదిరిన గణపయ్యకు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కుంకుమార్చన చేసి తన్మయానికి గురయ్యారు. మండల వ్యాప్తంగా గణేశుడికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మొ క్కులు చెల్లించుకున్నారు. మండల , గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని గణపయ్యను వేడుకున్నారు. ఆయా

# గణపతి బప్పా మోరియా....!కావాలయ్య యూరియా....!!

**గణపతి విగ్రహానికి వినతి పత్రం అందజేస్తూ నిరసన**

**యూరియా కొరతను తీర్చాలని బిఆర్ఎస్ శ్రేణుల ధర్నా రాస్తారోకో**

**రేవంత్ సర్కార్ కక్షపూరిత చర్యలు మానుకోవాలి**

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి**

చిట్యాల, సెప్టెంబర్ 3 ప్రభాత వార్త :

గణపతి పప్పా మోరియా.... యూరియా కావాలయ్యా.... అంటూ నినాదాలు చేస్తూ బిఆర్ఎస్ శ్రేణులు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా రాస్తారోకో నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరత ఉండడంతో ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన నిలిచి ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై రాష్ట్రంలో ఏర్పడ్డ



యూరియా కొరతను తీర్చాలని డిమాండ్ చేస్తూ ధర్నా రాస్తారోకో చేపట్టారు. బి ఆర్ ఎస్ శ్రేణులు చేసిన నినాదాలతో మండల కేంద్రం మారుమ్రోగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ మాజీ జెడ్పి చైర్ పర్సన్ గండ్ర జ్యోతి హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ మినహా ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన కొరతలు, కష్ట నష్టాలు తీవ్రంగా ఉంటాయని మాజీ సీఎం కెసిఆర్ ముందే హెచ్చరించినట్లు గుర్తు చేశారు. అనతి కాలంలో కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసి చరిత్ర సృష్టించిన మాజీ సీఎం కేసీఆర్ పై రేవంత్ సర్కార్ కుట్రపూరిత చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు. ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో యూరియా కోసం రైతన్నలు రోడ్డున పడాల్సిన దుస్థితి నెలకొనడం ప్రభుత్వ పాలనకు నిదర్శనంగా మారిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి, పాలన కొనసాగిస్తుందని ఆరోపణలు గుప్పించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి , యూరియా కొరత లేకుండా ప్రతి రైతుకు సరిపడ యూరియా బస్తాలను అందించాలని ఆమె డిమాండ్ చేశారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి, నిరసన వ్యక్తం చేస్తున్న గండ్ర జ్యోతి, నాయకులను లేపి ధర్నాను విరమింప చేశారు. అనంతరం వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు, మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు, శంషుద్దీన్, పుట్టపాక మహేందర్, తిరుపతి, చేరాల సదానందం, పాండ్రాల వీరస్వామి, పెరుమాండ్ల రవీందర్, చిలుముల రమణాచారి, కాట్రేవుల కుమార్ , కృష్ణ, రఘు, సాదరాజు, ఏలేటి రాజు, నరేష్, ఆ నందం, వైకుంఠం, నగేష్, వేముల అశోక్, దామెర రాజు, రాజేందర్, బుర్ర రఘు,, వేణువంక శ్రీదేవి, చిదిరాల సరోజన, కరుణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గణపతి నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించుకోవాలి

**-ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**



మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ తెలిపారు. బుధవారం పట్టణంలోని నిజాం చెరువును సందర్శించి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. నర్సంపేట బైపాస్‌లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సందర్శించి సీసీ కెమెరాలు, పాయింట్‌బుక్ భద్రత చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ బాధ్యులు ఎస్పిని ఘనంగా సత్కరించారు. ఈ నెల 5న పరస్పర సహకారంతో శోభయాత్రలు నిర్వహించి గణపయ్యకు జిల్లావ్యాప్తంగా ఘనమైన వీడ్కోలు పలుకుదామన్నారు. నిమజ్జనం జరిగే ప్రాంతానికి పోలీసులు సూచించిన మార్గంలో వినాయక విగ్రహాలను తీసుకరావాలని, నిమజ్జనం చూడడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా లైటింగ్, బారికేడ్, త్రాగునీరు తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. నిమజ్జన ప్రాంతంలో అవసరానికి తగినట్లుగా క్రైన్‌లు, గత ఈతగాళ్ళు, సీసీ కెమెరా లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నిమజ్జన ప్రాంతంలో వాహనదారులకు ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. అన్నిశాఖల సమన్వయంతో ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పి తెలిపారు. ఎస్పి వెంట డిఎస్పి తిరుపతిరావు, సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్పై ప్రశాంత్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఐక్యమత్యంతోనే అన్ని సాధించుకోగలిగాం

**-ఫొటోగ్రాఫర్ భాస్కర్ కుటుంబానికి కుటుంబ భరోసా చెక్కు అందజేత**

**-ఫొటోగ్రఫి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ హుస్సేన్**

గార్ల,సెప్టెంబర్3,ప్రభాతవార్త:



ఐకమత్యంతోనే అన్ని సాధించుకోగలిగామని తెలంగాణ ఫొటో,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ హుస్సేన్ అన్నారు. గార్ల మండలానికి చెందిన సీనియర్ ఫొటోగ్రాఫర్ జంజిరాల్ల భాస్కర్ సతీమణి సావిత్రి ఇటీవల మృతిచెందగా రాష్ట్ర ఫొటోగ్రఫి సంఘం తరుపున 141వ ఆర్థిక సాయంగా రూ. ఒక లక్షా అరవై వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఫొటోగ్రాఫర్‌లు అందరు ఒకే కుటుంబమని ఎవరికి ఆపద వచ్చినా రాష్ట్రమంతా స్పందిస్తారని అందరి ఐక్యతతోనే కుటుంబ భరోసా పథకాన్ని తెరమీదకు తీసుకరాగలిగామన్నారు. ప్రతి ఫొటో గ్రాఫర్ కోసం సంఘం కృషిచేస్తుందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఫొటోగ్రాఫర్ ప్రతి రోజు నేర్చుకోవడానికి సిద్దంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తోట సుభాష్, గౌరవ అధ్యక్షులు లక్ష్మణ్, సూరిబాబు, సందీప్, బాబురావు, ఫక్రుద్దీన్, మండల అధ్యక్షుడు దుర్గాప్రసాద్, శ్రీరామ్, ప్రశాంత్, పుల్లారావు, శ్రీనివాస్, కిరణ్, సత్యనారాయణ, షరీఫ్, వంశీ, విజయ్ భాస్కర్, రవి, కొండల్, నరేష్, శేఖర్, విజయ్, సతీష్, కిరణ్, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్, వీరన్న, మహేష్, ప్రభాకర్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డిఈవోను కలసిన టిఎన్‌జీవోస్ వడ్డెబోయిన శ్రీనివాస్

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్3,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన దక్షిణ మూర్తిని బుధవారం టిఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆయన వెంట రోహిత్, గణేష్ తదితరులు ఉన్నారు.

## గణేష్ నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**-టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి**

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్3,ప్రభాతవార్త:



గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం సైకిల్‌పై పర్యటించి పట్టణంలోని బిసికాలనీ, మిల్ట్రీకాలనీ, లెనిన్ నగర్ ప్రాంతాల్లోని గణపతి ఉత్సవ కమిటీల బాధ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎంతో భక్తిశ్రద్ధతో నవరాత్రులు ముగించుకొని నిమజ్జనానికి వెళ్లేవారు ఊరేగింపు సమయానికి ప్రారంభించుకోవాలన్నారు. డిజెలకు అనుమతి లేదని, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉత్సవ కమిటీ బాధ్యులు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా నేరాల నియంత్రణకై సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కాలనీ వాసులకు అవగాహన కల్పించారు. సీఐ వెంట ఎస్సైలు ప్రశాంత్‌బాబు,, శివ, బ్లూకోట్స్ సిబ్బంది ఉన్నారు.

## పత్తిరైతులకు మద్దతు ధర ప్రకటించాలి

దుగ్గొండి సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

పత్తి దిగుమలపై 11 శాతం సంకను రద్దు చేస్తూ నోటిఫికేషన్ పత్తి రైతు మద్దతు ధర క్వింటాలకు పదివేల 75 రూపాయలు పెంచాలని ఎస్‌కెఎం జిల్లా నాయకులు పుచ్చకాయల కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం సంయుక్ కిసాన్ మోర్చా ఎస్‌కేఎం రాష్ట్ర పిలుపులో భాగంగా దుగ్గొండి మండలంలో మండల తహసీల్దారి ద్వారా భారత ప్రధానమంత్రికి పత్తి రైతుల బహిరంగ లేఖ అందించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆగస్టు 19 నుండి విదేశీయుల పత్తి దిగుమలపై 11 శాతం సంకను రద్దు చేస్తూ నోటిఫికేషన్ పత్తి రైతు మద్దతు ధర క్వింటాలకు పదివేల 75 రూపాయలు పెంచాలని రైతు రుణమాఫీ మరియు రైతు ఆత్మహత్యలకు చేసుకున్న కుటుంబాలకు 25 ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్కేయం జిల్లా నాయకులు బుడగ సురేందర్, మండల నాయకులు ఎల్లబోయిన రాజీరు, కొంగర నరసింహస్వామి, బోల్ల రమేష్, నాగర బోయిన ధర్మరాజు, తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## గాంధీ సెంటర్ గణనాథుని సన్నిదిలో అన్నదానం

బయ్యారం,సెప్టెంబర్3,ప్రభాతవార్త:



మండలకేంద్రంలోని గాంధీ సెంటర్‌లో గణేష్ ఉత్సవ కమిటీ, గణపతి విగ్రహ దాత తిరుమల సంజీవరెడ్డి-రమణమ్మల సహకారంతో స్వామివారి సన్నిదిలో మహాఅన్నదాన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించి వారు ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణనాథుని ఆశీర్వచనాలు పొంది అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ప్రతిసంవత్సరం ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకుంటున్నట్లు ఉత్సవ కమిటీ బాధ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల చంద్రారెడ్డి, దేవిరెడ్డి, బ్రహ్మాచారి, యాకుబ్‌రెడ్డి, మధు, శ్రీనివాస్, సుమన్, దేవేందర్, నరేందర్, విజయ్, సాగర్, ప్రసాద్, ప్రశాంత్, అనిల్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో దోపిడి వర్గాలను ఓడించాలి

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్3,ప్రభాతవార్త:



రాబోయే స్థానిక ఎన్నికల్లో బూర్జువా, భూస్వామ్య దోపిడి వర్గ శత్రువులను ఓడించాలని సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధులు జేవీ చలపతిరావు, సాదినేని వెంకటేశ్వరరావులు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక బట్టు అంజయ్య భవన్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలు ఏండ్రాలుగా సాగే ఈ ఎన్నికల్లో యదావిదిగా భూస్వామ్య, పెత్తందారి శక్తులు మళ్లీ అధికారాన్ని చేపట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. పాలకవర్గ పార్టీలకు భిన్నంగా దున్నేవానికే భూమి కోసం గత ఐదు, ఆరు దశాబ్దాలుగా కమ్యూనిస్టు విప్లవ సంస్థలు గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో, ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో అనేకమంది పేదలకు భూములను పంచిన చరిత్ర సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసికి ఉందన్నారు. రాష్ట్రంలో జరుగబోతున్న స్థానిక ఎన్నికల్లో విప్లవ ప్రజాస్వామిక శక్తులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఆవునూరి మధు, గోవర్ధన్, గౌని ఐలయ్య, మండల వెంకన్న, హెచ్.లింగ్య, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో శ్రీ దివ్య ఫెర్టిలైజర్ షాప్ సీజ్

బయ్యారం,సెప్టెంబర్3,ప్రభాతవార్త:



మండలంలోని కొత్తపేట గ్రామపంచాయతీలో శ్రీ దివ్య ఫెర్టిలైజర్ దుకాణాన్ని సీజ్ చేసినట్లు మండల ఏవో రాంజీ బుధవారం తెలిపారు. షాప్ నిర్వహకుడు శేఖర్ 115బస్తాల యూరియాని నిల్వ చేసి అధిక ధరలకు విక్రయించాడన్న విషయం తెలుసుకున్న అధికారులు కేసు నమోదు చేసి లైసెన్స్ తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ఎరువుల చట్టానికి విరుద్దంగా వ్యవహరించారని అధికారుల విచారణలో తెలినట్లు తెలిపారు. ఏవో వెంట ఏఈవో నాగరాజు తదితరులు ఉన్నారు.

## యూరియా కోసం..సొసైటీల వద్ద సొమ్మసిల్లుతున్న అన్నదాతలు

నర్సింహులపేట,సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త)

రైతులకు యూరియా కష్టాలు తప్పడం లేదు.గత వారం రోజులుగా యూరియా కొరత కారణంగా రైతుల తీవ్ర ఇబ్బందులు



పడుతున్నారు.బుధవారం నర్సింహులపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద తెల్లవారుజామునుండే రైతులు నిలబడలేక చెప్పులను వరుసలో ఉంచారు.పిఎసిఎస్ కు 900బస్తాల యూరియా రావడంతో రైతులు ఒక్కసారిగా ఎగబడ్డారు.పాత టోకెన్లకు యూరియా పంపిణీ చేస్తూ.. కొత్తవారికి టోకెన్లను ఇస్తున్నారు. నిలబడి నిలబడి ఓపిక లేక మహిళా రైతులు అవస్థలు పడుతున్నారు.వేకువజామున వచ్చిన రైతులకు ఇంటి దగ్గర నుండి సద్ది పంపిస్తున్నారు.కనీసం తాగడానికి నీళ్లను కూడా అధికారులు సమకూర్చడం లేదు.యూరియా కష్టాలు ఎప్పుడు తీరుతాయోనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## యూరియా పంపిణీలో తోపులాట

### సొమ్మసిల్లిన వ్యవసాయ విస్తరణ అధికారిని

నర్సింహులపేట,సెప్టెంబర్03 (ప్రభాతవార్త)

యూరియా పంపిణీలో రైతులు అసహనానికి గురై జరిగిన తోపులాటలో స్థానిక మండల వ్యవసాయ విస్తరణ అధికారిని మోనిక సొమ్మసిల్లిపోయిన సంఘటన నర్సింహులపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది.



బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో యూరియా పంపిణీ కోసం రైతులు బారులు తీరారు.సాయంత్రం వరకు పంపిణీ జరుగుతూనే ఉంది.ఓపిక నశించిన వెనుక వరుసలో ఉన్న రైతుల తోపులాటలు జరిగాయి.ఈ తోపులాటలో తొర్రూర్ సిఐ గణేష్ పర్యవేక్షి స్తుండగా ఒత్తిడి తట్టుకోలేక కార్యాలయ షెట్టర్ కొద్దిసేపు మూశారు.అందులో ఉన్న విస్తరణ అధికారి మోనిక సొమ్మసిల్లిపోయింది.వెంటనే విశ్రాంతి ఇచ్చి కొద్దిసేపు సపర్యలు చేయడంతో మామూలు స్థితికి వచ్చింది.దీంతో తొర్రూరు సిఐ గణేష్ వ్యవసాయ అధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు.ఏ క్లస్టర్ పరిధిలో ఉండే రైతులకు ఆ క్లస్టర్ పరిధిలోనే వరుస క్రమంలో ఉంచి టోకెన్లను ఇవ్వాల్సిందిగా సూచనలు చేశారు.దీంతో మళ్లీ మళ్లీ వచ్చే రైతులకు అడ్డుకట్ట వేయవచ్చనని రైతులందరికీ యూరియాను సరఫరా చేయవచ్చునని అన్నారు.మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ మాట్లాడుతూ .. రైతులు సంయమనం పాటించాలని యూరియా అందరికీ వస్తుందని గురువారం అందరికీ ఇస్తామని హామీ ఇచ్చారు.

## ప్రతి రైతుకు యూరియా అందించడానికి కృషి చేస్తాం

### తొర్రూర్ డి.ఎస్.పి కృష్ణ కిషోర్

నర్సింహులపేట సెప్టెంబర్3 (ప్రభాతవార్త)

ప్రతి ఒక్క రైతుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యూరియా అందించడానికి కృషి చేస్తామని తొర్రూర్ డిఎస్పి కృష్ణ కిషోర్ అన్నారు బుధవారం మండల కేంద్రంలోని మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద యూరియా పంపిణీ పర్యవేక్షి ంచి అనంతరం మాట్లాడుతూ రైతులు క్యూ లైన్ లో ఉండి ఎలాంటి ఘర్షణలు చోటు చేసుకోకుండా ఉండే సహకరించుకోవాలని ఆయన రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో సిఐ గణేష్ పోలీస్ సిబ్బంది తదితరులు

## డా. సుగుణాకర్ రాజుకు... చిరంజీవ్ ప్రతిభా సమ్మాన్ పురస్కారం

తొర్రూరు సెప్టెంబర్ 03 (ప్రభాత వా

పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ,వైద్యరంగంలో చేసిన విశేష సేవలకు గాను తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రముఖ వైద్యుడు డాక్టర్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు కు అరుదైన గౌరవం దక్కింది.సుగుణాకర్ రాజు వైద్యరంగంలో చేసిన విశేష కృషికి గుర్తింపుగా రాజస్థాన్ కు చెందిన జీవన్ ఆశిష్ సమితి, 'హేమాక్షి పబ్లికేషన్ సంస్థలు 'చిరంజీవి ప్రతిభా సమ్మాన్' పురస్కారాన్ని ప్రధానం చేసింది. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పురస్కారాన్ని ప్రకటించగా అవార్డ్ ను రాజస్థాన్ లో అందుకోవాల్సి ఉండగా డాక్టర్ సుగుణాకర్ రాజు విధి నిర్వహణలో తల మునకలై ఉండటంతో ఆయన ఇంటికి పురస్కారాన్ని పంపించారు.ఈ సందర్భంగా సుగుణాకర్ రాజు మాట్లాడుతూ... పేద కుటుంబం నుంచి కష్టపడి వైద్యునిగా ఎదిగానని, ఈ పురస్కారం తన బాధ్యతను పెంచిందని, పేదలకు వీలైనంత మేర వైద్య సేవలు అందిస్తూనే ఉంటానని తెలిపారు.తొర్రూరు ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.



## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ఘనత కాంగ్రెస్‌దే..

తొర్రూరు సెప్టెంబర్ 03 (ప్రభాతవా

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్న ఘనత కాంగ్రెస్ దేనని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ లు అన్నారు.శాసనసభలో బీసీ బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం ఏకగ్రీవంగా ఆమోదించిన నేపథ్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పదేళ్ల అధికారంలో ఉన్న కేసీఆర్.. బీసీలను అణగదొక్కారని మండిపడ్డారు. సవరణ బిల్లులను తెచ్చి బీసీలకు రాజకీయంగా సుస్థిర స్థానం కల్పిస్తున్న ఘనత కాంగ్రెస్ దేనన్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు చిత్తశుద్ధితో పనిచేశారని చెప్పారు.కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, అధికారం లోకి వచ్చిన తర్వాత ఆ హామీని నెరవేర్చిందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని చోట్లా కాంగ్రెస్ జెండా ఎగరాలన్నారు.ఈ సమావేశంలో ఏఎంసి డైరెక్టర్ కంచర్ల వెంకటాచారి,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్,కాంగ్రెస్ నాయకులు చెవిటి సధాకర్, మంగళపల్లి రామచంద్రయ్య, తాళ్లపల్లి బిక్షం గౌడ్,దొంగరి శంకర్, కల్లూరి కుశాల్, వెన్నం సోమిరెడ్డి,దేవేందర్ రాజు, వెలుగు మహేశ్వరి, మహేష్ యాదవ్,రాణి, అనిత, రమేష్ నాయక్, తూర్పాటి రాంబాబు, మేఘ్యా నాయక్,చంటి, కాసర్ల రవి, కుంభం మహేష్,





# తొర్రూరు వార్త

## విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించాలి : కలెక్టర్

### షెడ్యుల్‌లోపు సిలబస్ పూర్తి చేయాలి

### గురుకుల పాఠశాలను తనిఖీ

మహబూబాబాద్ రూరల్,సెప్టెంబర్ 3, (ప్రభాతవార్త)

ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యనభ్యసిస్తున్న విధానంపై ప్రత్యేక దృష్టి ఉంచి,విద్యార్థుల్లోని సృజనాత్మకతను పెంపొందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ సూచించారు.బుధవారం జిల్లా కేంద్రంలోని గుమ్ముడూరు మహాత్మా జ్యోతిరావు పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.తనిఖీలో బాగంగా పాఠశాలలోని వంట గదులను,పరిసరాలను,వంట తయారు చేస్తున్న నాణ్యతను పరిశీలించి విద్యార్థులకు వేడివేడి ఆహారాన్ని అందించాలని,పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు.విద్యార్థులకు అర్థమయ్యే విదంగా,విద్యార్థులను సామర్థ్యాలను తెలుసుకుని ఉపాధ్యాయులు బోధన కొనసాగాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేష్,ఉపాధ్యాయులు ఉప్పలయ్య,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జిపి వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

నెల్లికుదురు,సెప్టెంబర్ 3,(ప్రభాతవార్త)

మండలంలోని గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఎంపీడీవో కార్యాలయం ముందు జి పి కార్మికులు ధర్నా నిర్వహించి, అనంతరం ఎంపీడీవో కుమారస్వామి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు అనేక రకాల గ్రామాలలో పనిచేస్తు ఉన్న కార్మికులకు 51 జీవో రద్దు చేయాలని పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఇందిరమ్మ ఇళ్లల్లో గ్రామపంచాయతీ కార్మికులకు కేటాయించాలని ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని వికలాంగులకు కేటాయించాలని తదితర డిమాండ్లతో కూడిన పత్రాన్ని ఎంపీడీవోకు అందచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు బొల్లం ఎల్లయ్య గుగులోతు రామకోటి బాలాజీ రఘు విజయ హెచ్ మల్లయ్య వెంకన్న వీరస్వామి తదితరులు పాల్గొన్నారు



## ట్రైబల్ వెల్ఫేర్ స్పోర్ట్స్ స్కూల్ లో ప్రవేశాలు

మహబూబాబాద్, సెప్టెంబర్.03,(ప్రభాత వా

తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్పోర్ట్స్ స్కూల్ ఏటూరునాగారంలో 5వ తరగతి ప్రవేశం కొరకు దేహదారుఢ్య నైపుణ్య పరీక్షను సెప్టెంబర్ 8 మరియు 9వ తేదీలో నిర్వహించబడునట్లు రీజనల్ కో ఆర్డినేటర్ టి. హరిసింగ్ తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.. ఆసక్తి గల విద్యార్థులు ఆధార్ కార్డు, కులము, ఆదాయము సర్టిఫికెట్ మరియు నాలుగు కలర్ ఫోటోలను తీసుకొని గిబిగిజాళి స్పోర్ట్స్ బాయ్స్ స్కూల్ ఏటూరునాగారంలో ఉదయం 8:00 గంటలకు హాజరుకావాలని సూచించారు.అర్హత 4వ తరగతి పాస్ అయి ఉండాలి, ఐదో తరగతి చదువుతున్న వారు కూడా అర్హులు. పాత వరంగల్ జిల్లా విద్యార్థులందరూ అర్హులన్నారు.సీట్లు రోస్టర్ విధానము ప్రకారం శీగి 58, శీది05, తీది05, వీది05, మైనార్టీ5, గురుకుల ఉద్యోగులకు01, స్పోర్ట్స్ కోట 01 మొత్తం 80 ఉన్నాయని,వివరాల కోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లతో 9441619409, 9449448157, 8096484759, 9866850347 తెలుసుకోవచ్చని తెలిపారు.



# సమస్యలపై అధికారులతో మాట్లాడిన ఎంపి

*గూడూరు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త*

మండలానికి సంబంధించి జాతీయ రహదారి అసంపూర్తి పనులు, బస్టాండ్‌లో సిసి తదితర అంశాలపై మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్ సంబంధిత అధికారులతో మాట్లాడి పలు సూచనలు చేసారు. కొత్తగూడ మండలంలోని గుంజేడు ముసలమ్మతల్లి దేవస్థానానికి వెళుతున్న క్రమంలో ఎంపి బలరాంనాయక్ బుధవారం గూడూరు మండల కేంద్రంలో ఆగారు. మాజీ ఎంపిపి రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో ఆయనకు స్వాగతం పలకగా ఎంపి కొద్దిసేపు ఇక్కడ సమయం కేటాయించారు. ఈ సందర్భంగా ఇద్దరు లబ్దిదారులకు ఎంపి చేతుల మీదుగా సిఎంఆర్‌ఎఫ్ ఆర్థిక సహాయం చెక్కులను అందజేసారు. అదేవిధంగా నాయకులు గూడూరులో బస్టాండ్ ప్రాంగణం వర్షాలకు బురదమయంగా మారుతు ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎంపి దృష్టికి తీసుకువెళ్లారు. గత సంవత్సరం ఎంపి ఈ పరిస్థితిని స్వయంగా పరిశీలించి ప్రాంగణాన్ని సిసి చేయించేందుకు నిధులు విడుదల చేయాలంటూ ఆ రోజే మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు. అయితే ఇంకా ఆ సమస్య అలాగే ఉండడంతో మరో మారు నాయకులు విషయాన్ని ఎంపి దగ్గర ప్రస్తావించారు. దీంతో మరోమారు ఆయన మంత్రి పొన్న ప్రభాకర్‌తో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేసారు. అలాగే ఎన్‌హెచ్-365 నిర్మాణానికి సంబంధించి మండలంలో ఇంకా పనులు అసంపూర్తిగా ఉన్న విషయాన్ని కూడా ఎంపి దృష్టికి తీసుకుపోగా ఆయన సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి వెంటనే పనులు పూర్తి చేయించాలని ఆదేశించారు. మండలంలోని భూపతిపేట-గుంజేడు ప్రధాన రహదారిపై నూతనంగా నిర్మించిన కల్వర్టు చాల ఎత్తుగా ఉండి రోడ్డుకు సరిపడిన విధంగా లెవలింగ్ చేయకుండా వదిలేసిన పరిస్థితిని ఆ ప్రాంత నాయకులు ఎంపి బలరాంనాయక్‌కు వివరించారు. దీంతో అక్కడ ఆగిన ఎంపి కల్వర్టును పరిశీలించారు. వెంటనే దీనిపై ఎంపి ఫోన్ ద్వారా పంచాయత్‌రాజ్ ఇఇతో మాట్లాడి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు నాయకులు తెలిపారు. వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారని తెలిపారు. అనంతరం ఎంపి స్థానిక నాయకులతో కలిసి గుంజేడు ముసలమ్మతల్లి దేవస్థానానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపి వెంట మాజీ ఎంపిపి రమేష్‌నాయక్‌తో పాటు మాధవపెద్ది అమరేందర్‌రెడ్డి, కన్నబోయిన వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పెసరి శివ, కట్ల విష్ణు, కుమారస్వామి తదితరులు ఉన్నారు.



# ఓపెన్ టెన్త్ - ఇంటర్ ప్రవేశాలకు గడువు పొడగింపు

## - జిల్లా విద్యాశాఖ అధికారి పింకేష్‌కుమార్

*జనగామ టౌన్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :*

చదువుమధ్యలో మానివేసిన వారికి తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో ఓపెన్ టెన్త్‌తో పాటు ఇంటర్మీడియట్ విద్యను పూర్తిచేసేందుకు ప్రభుత్వం చక్కని అవకాశం కల్పిస్తున్నదని జిల్లా విద్యాశాఖ అధికారి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తెలిపారు. 2025-26 విద్యాసంవత్సరానికి గాను పదవ తరగతి ఇంటర్మీడియట్‌లలో ప్రవేశాలకు గడువు పొడిగించినట్లు పేర్కొన్నారు. అంతేగాక ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఈనెల 7వ తేదీ వరకు 10వ తరగతికి 100/ రూపాయలు, ఇంటర్మీడియట్‌కి 200/ రూ.లు. అపరాధ రుసుముతో ఈనెల 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించినట్లు వివరించారు. జిల్లాలోని అర్హులైన వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ పూర్తి వివరాలకు యం.శంకర్ రావు, ఉల్లాస్, టి.ఓ.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ సెల్ నెంబర్ 8919606868ను సంప్రదించాలన్నారు.

# గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడుగా ఇరుగుప్రకాష్

*బచ్చన్నపేట, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :*

మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్‌పార్టీ శాఖ అధ్యక్షులుగా ఇరుగు ప్రకాష్‌ను నియమిస్తూ జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



నియామక పత్రాన్ని తన చేతుల మీదుగా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషిచేయాలని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలవడానికి గ్రామస్థాయి కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని కోరారు. ఎన్నికైన నూతన అధ్యక్షుడు ఇరుగు ప్రకాష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, సహకరించిన మండల,గ్రామపార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమం లో మాజీ ఎంపిటిసి ఎండి మసూద్ , తాతిరెడ్డి భాస్కర్ రెడ్డి,తాతిరెడ్డి రామకృష్ణ రెడ్డి,గొల్లపల్లి మల్లేష్,పాండవుల కమలాకర్, మామిడాల కనకయ్య, మామిడాల పర్శయ్య,మంగోలు దాసు,మంగోలు బాబు,మంగోలు తిరుపతి,గడ్డరాసు శ్రీను,పాల్గొన్నారు.

# వినాయకునికి పూజలు చేసిన జడ్జి..

*ఇల్లందు టౌన్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:*

పట్టణంలోని కోర్టు ఏరియాలో ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన మండపంలో జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి వినాయకునికి బుధవారం పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కాంపెల్లి ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాదులు, 24 వ వార్డు మాజీ కౌన్సిలర్ తార, గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు లాలు, రమేష్, శ్రీను, బిపిన్, చంద్రశేఖర్ ఉన్నారు.

# టిపిసిసి ఎస్సీసెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్‌గా జంగిటి నరేశ్‌కుమార్

*బచ్చన్నపేట, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :*

టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్‌గా జంగిటి నరేశ్ కుమార్ నియమితులైనట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోనీ



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ హెడ్ ఆఫీస్‌లో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు నగరీగారి ప్రీతం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం నారాయణపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు జంగిటి నరేష్‌ను టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్‌గా నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ నన్నుగుర్తించి గొప్పఅవకాశం కల్పించిన ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు కొమ్మూరిప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లావైస్ ప్రెసిడెంట్ ఆరే ప్రశాంత్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అభ్యున్నతికి కృషి చేస్తానని, నన్ను ప్రోత్సహించి నాకు సహకరించిన మా గ్రామ కాంగ్రెస్ నాయకులందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

బుధవారం లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామ పరిధిలోని చెరువు వద్ద ఏర్పాటు చేస్తున్న వినాయక నిమజ్జనం ఏర్పాట్ల నిర్వహణ పనులను జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయనఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలని, త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట జనగామ రెవెన్యూ డివిషనల్ అధికారి గోపిరామ్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, జనగాం తహసీల్దార్ హుస్సేన్, ఇంజనీరింగ్ అధికారులు. తదితరులు పాల్గొన్నారు.







# ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికపై చర్చ

*గూడూరు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త*

ప్రతి సంవత్సరం సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా నిర్వహించుకునే ఉపాధ్యాయ దినోత్సవం రోజు ప్రభుత్వ పరంగా ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించుకోవడం ఆనవాయితి. అయితే ఈసారి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులు ఎంపిక మాత్రమే కాకుండా మండలస్థాయిలో కూడా ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయులను గుర్తించి ఉపాధ్యాయ దినోత్సవం రోజు వారిని సన్మానించుకోవాలని ప్రభుత్వం సూచనలు చేసింది. ఈ ప్రక్రియలో కొన్ని మండలాల్లో ఇప్పటికే మండలస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక పూర్తి చేసి వారి పేర్లను ప్రకటించగా గూడూరు మండలంలో ఈ వ్యవహారం పరిశీలన స్థాయిలోనే ఉంది. ఇందుకు సంబంధించి ప్రభుత్వ పరంగా కేటాయించిన బడ్జెట్ కూడా తక్కువ మొత్తంలో ఉండడంతో అధికారులు ఆలోచనలో పడినట్లు తెలుస్తున్నది. అయితే మండలానికి చెందిన ఉపాధ్యాయ సంఘాల సహకారంతో ఈ తంతు పూర్తి చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఈమేరకు ఎమ్మీఓ రవికుమార్ ఉపాధ్యాయ సంఘాల నాయకులతో కోఆర్డినేషన్ సమావేశం ఏర్పాటు చేసి దీనిపై చర్చించినట్లు తెలిసింది. మండలంలోని ఐదు స్కూల్ కాంప్లెక్స్‌ల పరిధిలో పని చేస్తున్న అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల నుండి ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసేందుకు నిర్ణయించినట్లు తెలిసింది. అయితే జిల్లాస్థాయి ఎంపికకు సంబంధించి ఇంకా జాబితా వెలువడకపోవడంతో దానిని విడుదల చేసిన తర్వాతనే మండలస్థాయి ఉపాధ్యాయుల ఎంపిక ప్రక్రియ చేపట్టి వచ్చే సోమవారం సన్మాన కార్యక్రమం చేపట్టేందుకు నిర్ణయించినట్లు తెలిసింది. మండల వ్యాప్తంగా 25 మంది ఉపాధ్యాయలను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసేందుకు నిర్ణయించినట్లు ఓ ఉపాధ్యాయ సంఘ భాధ్యుడు తెలిపారు.

# మండల ఓటర్ల సంఖ్య ఖరారు

*గూడూరు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త*

స్థానిక ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీల వారిగా తుది ఓటర్ల జాబితాలను ఖరారు చేసారు. ఈనెల 2న సంబంధిత గ్రామపంచాయతీల వద్ద అధికారులు ఓటర్ల జాబితాలను ప్రదర్శించారు. ముసాయిదా ఓటర్ల జాబితా ప్రదర్శన, వాటిపై అభ్యంతరాల స్వీకరణ, రాజకీయ శ్రేణులతో సమావేశాల నిర్వహణ, జిల్లా అధికారుల పరిశీలన వంటి అంశాలను ఎస్ఇసి షెడ్యూలు ప్రకారం పూర్తి చేసిన మండల అధికారులు తుది జాబితాలను సిద్దం చేసి బహిరంగ పరిచారు. దీని ప్రకారం మండలంలోని 41 గ్రామపంచాయతీలలో 48570 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 23851 కాగా మహిళలు 24717 మంది ఉన్నారు. గ్రామపంచాయతీల వారిగే ఓటర్ల వివరాలిలా ఉన్నాయి. అప్పరాజుపల్లి 1612, అయోధ్యాపురం 1215, భూపతిపేట 1220, బొద్దుగొండ 1349, బొల్లెపెల్లి 1840, బ్రాహ్మణపల్లి 916, చిన్నఎల్లాపురం 909, చిర్రకుంటతండా 653, దామరవంచ 1265, దుబ్బగూడెం 803, ఏపూరు 986, గాజులగట్టు 1139, గన్యచకృతండా 833, గోవిందాపురం 1096, గూడూరు 5065, గుండెంగ 1994, హరిచంద్రుతండా 580, జగన్నాయకులగూడెం 822, జంగుతండా 586, కోబల్‌తండా 920, కొల్లాపూరం 1358, లక్ష్మీపురం 737, లైన్‌తండా 1180, మచ్చర్ల 1955, మదనాపురం 866, మర్రిమిట్ట 1298, మట్టెవాడ 2052, నాయకపల్లి 1078, ఊట్ల 628, పడమటితండా 697, పాటిమీదితండా 589, పొనుగోడు 1412, రాజనపల్లి 939, రాములుతండా 1126, చకృతండా 429, సీతానాగారం 1769, శ్రీహనుమాన్‌తండా 796, తీగలవేణి 1026, తేజావత్‌రాంసింగ్‌తండా 1149, వెంగంపేట 849, ఎర్రకుంటతండా 834 మంది ఓటర్లు తుది జాబితా ప్రకారం ఉన్నారు.

# గ్రానైట్ క్వారీలో గణేష్ ఉత్సవాలు

*గూడూరు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త*

మండలంలోని తీగలవేణి శివారులోని మిడ్‌వెస్ట్ గ్రానైట్ క్వారీలో గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆ యూనిట్ హెచ్‌ఆర్ రామకృష్ణ తెలిపారు. ప్రతి రోజు నిత్యపూజలు నిర్వహిస్తు బుధవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం పెద్దెత్తున నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

### యూనిట్ పరిశ్రమలను పరిశీలించిన

# సాన్‌ఫ్రాన్సిస్కో, బ్రునై రాయబారులు

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ఘనపురం, చెల్పూర్ ప్రాంతాల్లో వైద్య సేవలు, మౌలిక సదుపాయాలు, విద్య, మిల్లెట్ యూనిట్ పరిశ్రమలను పరిశీలించిన సాన్‌ఫ్రాన్సిస్కో, బ్రునై రాయబారులు. బుధవారం సాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సుల్ జనరల్ శ్రీకర్ కె.రెడ్డి, ఐఎఫ్ఎస్, అలాగే బ్రునై భారత హై కమిషనర్ రాము అబ్బగాని, ఐఎఫ్ఎస్ ఘనపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల మరియు చెల్పూర్ మిల్లెట్ యూనిట్‌ను సందర్శించారు. ఆరోగ్య కేంద్రం పరిశీల ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను ఆరాతీశారు. అన్ని వార్డులను పరిశీలించి, ప్రజలు ఎలాంటి వ్యాధుల కారణంగా వైద్య సేవలు పొందుతున్నారో వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమికోన్నత పాఠశాల పరిశీలతరువాత ఘనపురం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థులను ఉపాధ్యాయులు తమ పిల్లలవలే చూడాలని సూచించారు. 6వ తరగతి, 10వ తరగతి విద్యార్థులతో ముకాముఖి



నిర్వహించి వారి భవిష్యత్ లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు డాక్టర్లు, లాయర్లు, ఆర్మీ, పోలీస్ అవ్వాలనుకుంటున్నారని చెప్పగా అభినందించారు. విద్యార్థులు రూపొందించిన మోడల్స్‌ను పరిశీలించి, సైన్స్ పట్ల మరింత ఆసక్తి కలిగేలా మార్గనిర్దేశం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. బడిబాటలో బడికిరాని పిల్లలను ఎంతమందిని చేర్పించారో, టైమ్ టేబుల్, డ్రిల్ పీరియడ్లు, యోగా తరగతులు నిర్వహణపై విచారించారు. బడి ఈడు పిల్లలు బడికి రాకుండా ఉండొద్దని సూచించారు. అలాగే విద్యార్థులకు వైద్యులు కావడానికి ఎలా చదివారో, సన్నద్ధత ప్రత్యక్షంగా చెప్పేలా వైద్యులతో ముకాముఖి ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, వారిని ఉన్నతస్థాయి పౌరులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. చెల్పూర్ మిల్లెట్ యూనిట్ పరిశీలతరువాత చెల్పూర్ మిల్లెట్ యూనిట్‌ను సందర్శించి, మిల్లెట్స్ తయారీ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ యూనిట్‌ను దేశవ్యాప్తంగా బ్రాండ్‌గా తీర్చిదిద్దాలని, టాటా మాదిరి ప్రసిద్ధ లోగో రూపొందించాలని సూచించారు. యూనిట్‌లో తయారైన ఆహార పదార్థాలను కొనుగోలు చేసి డబ్బులు చెల్లించారు. మిల్లెట్స్‌తో చేసిన ఆహారాన్ని రుచి చూసి అభినందించారు. యూనిట్ నిర్వహణ బాగా ఉందని ప్రశంసించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ్త, డిఆర్డీఓ బాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ ల్యాబ్‌తో సృజనాత్మకత ప్రోత్సాహం

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

సైన్స్ ల్యాబ్‌లు విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహిస్తాయని అలాగే వారి సొంత ఆలోచనలను రూపొందించుకోవడంలో సైన్స్ ల్యాబ్‌లు సహాయపడుతయని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. అమెరికన్ ఇండియా ఫౌండేషన్, అట్లాసియాన్ విబిబీలు ముందుకు వచ్చి 15లక్షల ఖర్చుతో పెంబర్తిలోని జడ్పీహై స్కూల్‌లో ఏర్పాటు చేసిన సైన్స్ ల్యాబ్‌లను విబిబీ ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ఈరోజుల్లో సైన్స్ అండ్ టెక్నాలజీకి ఎక్కువ ప్రాధాన్యం ఉందని, విద్యార్థులు ఆదిశగా ప్రత్యేక దృష్టిపెట్టి దానిమీద పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటే భవిష్యత్తులో




కొత్త కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టవచ్చన్నారు. ఈ ల్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలని, రోజు రోజుకు అవగాహనను పెంచుకోవాలని జిల్లాలో పెంబర్తి జడ్పీహైస్కూల్ ఒక మాడల్‌స్కూల్‌గా రూపుదిద్దుకోవాలన్నారు. విద్యార్థులు శాస్త్రీయ వాస్తవాలు అలాగే సిద్ధాంతాలను నేర్చుకోవడంతోపాటు వివరించడానికి సైన్స్ ల్యాబ్ చాలా అవసరమన్నారు. విద్యార్థులు తమ స్వంత అభ్యాసాన్ని నిర్దేశించుకోవడానికి సైన్స్ ల్యాబ్‌లు దోహదపడతాయని ప్రయోగాల నుండి నేర్చుకునే సమాచారాన్ని భవిష్యత్ అధ్యయనాలు లేదా ప్రాజెక్టులలో ఉపయోగించవచ్చన్నారు. 3డి ప్రింటర్, టెలిస్కోప్, డ్రోన్, రోబోటిక్, కోడింగ్, రాకెట్, స్పేస్‌సైన్స్ తదితర ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు ప్రత్యక్షంగా అందించేందుకు వీలుగా రెండు రూమ్‌లో ఏర్పాటు చేసిన ఈ సైన్స్ ల్యాబ్‌లలో సైన్స్ అండ్ ఇంజనీరింగ్ మ్యాథమెటిక్స్ ల్యాబ్, టీచర్స్ కార్నర్ ల్యాబ్‌లు ఉన్నాయని, విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా తమ నాలెడ్జ్‌ను మరింత పెంపొందించుకునే అవకాశం ఉందన్నారు. అమెరికా ఇండియా ఫౌండేషన్ తెలంగాణ ప్రతినిధి రమేష్, అట్లాస్ ప్రతినిధులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాణి, ఏఎంఓ శ్రీనివాస్, ఎంఈఓ శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# పోస్టాఫీసులో ఆసరా డబ్బులు మాయం..!

- పెన్షన్ డబ్బులు మాయంపై ఒకరిపై ఒకరు ఆరోపణలు
- పోలీస్‌స్టేషన్‌కు చేరిన పోస్టాఫీసులో డబ్బులు మాయం సంఘటన
- ఆయోమయంలో ఆసరా లబ్ధిదారులు

బచ్చన్నపేట, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :

ప్రభుత్వం వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు అందిస్తున్న ఆసరాడబ్బులు పోస్టాఫీసులో ఆసరా డబ్బులు మాయమైన సంఘటన బచ్చన్నపేట మండలం పోచన్నపేటలో నెలకొంది. సంఘటనకు




సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... పోలీసులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పోచన్నపేట గ్రామంలోని తపాలా కార్యాలయంలో పనిచేస్తున్న నాగయ్య పోస్ట్‌మెన్‌గా గ్రామంలో కోనేళ్లుగా ఉద్యోగం చేస్తున్నారు. ఈనెల 1వ తారీఖున పెన్షన్ దారులకు అందవలసిన డబ్బులు సంబంధిత బచ్చన్నపేట పోస్టాఫీస్ నుండి 5లక్షల రూపాయలు తీసుకొని, టప్పాదారుడైన రాకేష్ పోచన్నపేట పోస్టాఫీసుకు వచ్చి పోస్ట్మాన్ నాగయ్యకు అప్పగించినట్లు, తిరిగి ముట్టినట్లు రిసీవ్ రషీద్ తీసుకున్నట్లు చెప్తున్నారు. కాగా, డబ్బులు ఇచ్చి రిసీవ్ తీసుకున్నట్లు రాకేష్ చెప్పడం, అసలు నాకు డబ్బులే ముట్టలేదని, ఇవ్వలేదని పోస్ట్‌మేన్ నాగయ్య చెప్పడంతో వీరిద్దరి మధ్య జరిగిన డబ్బులు గల్లంతు విషయం పోలీసులకు ఫిర్యాదు వరకు వెళ్లాయి.. అసలు డబ్బులు ఎలా గల్లంతయినట్లు.. పెన్షన్ దారులకు ఆసరా డబ్బులు అందిస్తారా లేదా అని, అయోమయంలో గ్రామంలోని వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోస్టాఫీస్ చుట్టూ వృద్ధులు చెక్కర్లు కొడుతున్నారు. ఏది ఏమైనా ఐదులక్షల డబ్బులు గల్లంతు విషయంపై పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకొని, అంధులకు, వృద్ధులకు, వికలాంగులకు వితంతువులకు అందజేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కుల పెద్ద..దౌర్జన్యపు గద్దెనా..!?

**అహంకారంతో డప్పు కళాకా రులపై దాడి**

**గతంలో నకిలీలీలఖీపై పోలీసుల దరువు**

**అయినా ఆగని ఆగడాలు**

**ఇతగాడి చేష్టలకు విసిగిపోయి**

**ఉన్నతాధికారులను ఆశ్రయిం చిన బాధితులు**

ఐనవోలు, ప్రభాతవార్త

కుల పెద్ద ముసుగులో ఓ వ్యక్తి సాగిస్తున్న అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. అభ్యుదయ భావాలకు ఆద ర్శంగా ఉండాల్సి న వ్యక్తి దౌర్జ న్యంగా గద్దల పేదలపై పడి దా డులకు పాల్పడడంతో దళితులు, డప్పు కళాకారులు తీవ్ర ఆ గ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివ రాల్లోకి వెళితే ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్ తెలిపిన వివరా ల ప్రకారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం కక్కిరాల పల్లి గ్రామానికి చెందిన ఆరూరి రాము అదే గ్రామంలో చావు డ ప్పు కొట్టడానికి వెళ్లగా డబ్బు లు పంచుకునే క్రమంలో రాము ను అదే గ్రామానికి చెందిన కం జర్ల భాస్కర్ అకారణంగా నానా బూతులు తిడుతూ దాడికి దిగడంతో తలకు గాయాయ్యాయి. అలాగే అదే గ్రామా నికి చెందిన బర్ల బీనయ్య తో సైతం కంజర్ల భాస్కర్ గొడవకు దిగి అకారణంగా అతడిని నా నా బూతులు తిడుతూ దాడి చేయగా ఎడమ చెయ్యికి తీవ్ర గాయమైంది. దీంతో ఆరూరి రా ము, బర్ల బీనయ్య ఇచ్చిన ఫి ర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. కాగా గతంలో ఇత గాడిపై నకిలీ విలేకరు అని కే సులు సైతం ఉన్నప్పటికీ అ తగాడి ఆగడాలకు అడ్డు అ దుపు లేకుండా పోతుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. ఇతగాడి చేష్టలకు విసి గిపోయిన బాధితులు ఉన్నత పోలీసు అధికారులను ఆశ్రయి స్తున్నారు.

## నైపుణ్యత పెంపొందించుకోవాలి

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :



విద్యార్థులు నైపుణ్యతను పొందించుకోవాలని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జ్యోతి అన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఇన్ఫోసిస్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నైపుణ్య శిక్షణ కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యతను పెంపొందించుకుంటే ఉద్యోగ సాధనకు సులభతరం అవుతుంద`న్నారు. ప్లేస్మెంట్ సెల్లు డైరెక్టర్ డాక్టర్ జితేందర్ ఇన్ఫోసిస్ అధికారులు బాలచందర్ గోపాల్, గౌస్ బాష, దినేష్, డాక్టర్ స్వామి పాల్గొన్నారు.

విలేకరులు కావలెను


ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

భూపాలపల్లి జిల్లా : పలిమేల, గణపవరం
మహబూబాబాద్ జిల్లా : మరిపేడ, కురవి, పెద్దవంగర, దంతాలపల్లి
ములుగు : కన్నాయిగూడెం, వరంగల్ : నడిగూడ

వార్త
సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364



## 5న జీపీవోలకు నియామక పత్రాల జారీ

మహబూబాబాద్ టౌన్,ప్రభాతవార్త:

గ్రామ పరిపాలన అధికారులుగా ఎంపికైన అభ్యర్థులకు ఈ నెల 5న నియామక పత్రాలు జారీ చేయనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ ప్రత్యేక కార్యదర్శి లోకేష్ కుమార్ తెలిపారు. బుధవారం హైద్రాబాద్ సిసిఎల్ఏ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా మహబూబాబాద్ నుండి కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి చట్టం అమలులో భాగంగా జీపీవోల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పరీక్ష నిర్వహించగా ఇందులో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం ఉచిత రవాణా, భోజన సదుపాయాన్ని కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. మహబూబాబాద్ జిల్లాకు సంబందించిన 151మంది గ్రామ పరిపాలన అధికారులుగా నియామక పత్రాలు తీసుకోనున్నారని ఇందుకు తగినట్టుగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్‌కుమార్, డిటీ సునిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి షాద్ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నెక్కొండ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త



నెక్కొండ మండలంలోని వివిధ గ్రామాలలో మంజూరైన 61 మంది కళ్యాణ లక్ష్మి మరియుషాది ముబారక్ లబ్ధిదారులకు నర్సంపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి చెక్కుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజ్ కుమార్, పిసిసి సభ్యులు సొంటి రెడ్డి, రంజిత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, మాదాటి శ్రీనివాస్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరు సాయి కృష్ణ, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, మైనార్టీ సెల్ నాయకుడు షేక్ షబ్బీర్, ఎండి అన్వర్, మహ్మద్ అఫ్జల్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అక్కల్‌చెడలో అన్నదాన కార్యక్రమం

చెన్నారావుపేట, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో బుధవారం రాత్రి స్థానిక యువకులు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణనాథుడి మండపం వద్ద మహాన్నదాన కార్యక్రమానికి ఎస్ఐ రాజేష్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ తర తరాలుగా వస్తున్న ఆచార సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలు వీడి సన్మార్గంలో ప్రయాణించాలన్నారు. యువకులు ఆదర్శంగా ఉండి అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. గ్రామ మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పులుచేరు రాజేందర్, యువకులు పడిదెం అనిల్, ఎస్‌కె ఖయాజ్, కరెడ్ల శివ, పడిదెం రాకేష్, ప్రశాంత్, అశోక్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఖాదర్‌పేట కాంగ్రెస్ గ్రామ కమిటి ఎన్నిక

చెన్నారావుపేట, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త



మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటిని మంగళవారం ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. మండల కమిటి అధ్యక్షుడు సిద్దెన రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామ కమిటి అధ్యక్షులుగా గూడ మహేందర్, ప్రధాన కార్యదర్శిగా దామెరువ్వుల రాజు, ఉపాధ్యక్షులుగా కూస కుమార్, సాయిబాబా, కార్యదర్శిగా కేశపాక మల్లయ్య, కోశాధికారిగా గుండి రాజశేఖర్ ఎన్నికయ్యారు. అలాగే వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పెంతల రాజు, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా కూస కర్ణాకర్, ప్రధాన కార్యదర్శిగా లక్కర్సు రఘులను నియమించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాలతో నూతన కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సభ్యులు, కార్యకర్తలు నాయకులంతా సమన్వయంతో ఉండి పార్టీ గెలుపు అభివృద్ధికి కృషి చేయాలన్నారు. త్వరలోనే గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, మాజీ ఎంపిపి వీరారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, ఉపాధ్యక్షులు ఈర్యానాయక్, చెవ్వ వెంకన్న, యూత్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు హాలీష్, అమిరోద్దీన్, మార్కెట్ డైరెక్టర్ కుమారస్వామి, భూక్య భాస్కర్, కూస వెంకటరెడ్డి, కూస రాజయ్య, ఉప్పల దేవేందర్, చావల మధూకర్, కూస సుదర్శన్, పెండ్లి రాజేందర్, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## జయముఖి కళాశాల ఆధ్వర్యంలో వైద్య శిబిరం

చెన్నారావుపేట, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త



స్థానిక జయముఖి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఫార్మసి క్యాంపస్ సమన్వయంతో మండలంలోని గురిజాల గ్రామంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యులు స్థానికులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరానికి గ్రామస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శిబిరాన్ని వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నౌషిన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సందీప్, ఫార్మసి ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్వేత, రాకేష్, నిశాంత్, ఫాతిమ, విష్ణు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గీత పారిశ్రామిక సహకార సంఘం నూతన గ్రామ కమిటి ఎన్నిక

దుగ్గొండి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

గీత పారిశ్రామిక సహకార సంఘం నూతన గ్రామ కమిటి అధ్యక్షుడిగా గైని భాస్కర్‌ను కమిటి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో బుధవారం గౌడ సంఘం సమావేశం జరిగింది. ఉపాధ్యక్షులుగా ఏరుకొండ కృష్ణంరాజు, కార్యదర్శి కక్కెర్ల సుమన్, కోశాధికారి బైరాని రఘురామ్‌ప్రసాద్,డైరెక్టర్లు కోల రమేష్, కోటగిరి రవి, బొమ్మగాని బిట్టయ్య, గైని కుమారస్వామి, కక్కెర్ల కుమారస్వామి, గౌరవ అధ్యక్షుడిగా మడిపెల్లి చంద్రమౌళిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గైని భాస్కర్ మాట్లాడుతూ గీత పారిశ్రామిక సంఘం అభివృద్ధి కొరకు నిరంతరం పాటుపడుతామన్నారు. నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరు కృతజ్ఞతలు తెలిపారు.



## నిమజ్జన సమయంలో విద్యుత్‌పై అప్రమత్తంగా ఉండాలి

చెన్నారావుపేట, సెప్టెంటర్ 3, ప్రభాతవార్త

వినాయక నిమజ్జన వేడుకల్లో మండపంలో, ఊరేగింపులో విద్యుత్‌పై భక్తులు అప్రమత్తత పాటించాలని విద్యుత్ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ వినాయకున్ని ఊరేగింపుగా తీసుకెళుతున్న సమయంలో విద్యుత్ తీగలు వాహనాలకు, విగ్రహాలకు అడ్డుపడే ప్రమాదం ఉంటుందని వాటిని తగు జాగ్రత్తలతో తప్పించాలని, ఎట్టి పరిస్థితుల్లో విద్యుత్ తీగలను ముట్టుకోవద్దని సూచించారు.

## కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి

నెక్కొండ, సెప్టెంటర్ 3, ప్రభాతవార్త



మండలంలోని ముదిగొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మట్ట బిక్షపతి తండ్రి ఎల్లయ్య గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా బుదవారం ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి బిక్షపతి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాటి శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, మండల కార్యదర్శి ముదిగొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనుముల శ్రీధర్ రెడ్డి, కిషన్ రెడ్డి, భూమాణి మధు, కక్కుల సమ్మయ్య, కోరే బాబు, ఇంతల రవి, తోకల కిషన్ రెడ్డి, జన్ను నరసయ్య, జాటోత్ రవీందర్, జాటోద్ రాజేందర్, బావు సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలి

కాటారం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త



కాటారం సబ్ డివిజన్ సైన్స్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని అంశం పైన బుధవారం ర్యాలీ తీశారు. ర్యాలీలో జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి, స్థానిక మండల విద్యాధికారి శ్రీదేవి, జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరం జనరల్ సెక్రెటరీ గందు రాజబాబు, జిల్లా బయోలాజికల్ సైన్స్ ఫోరం అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు మడక మధు, రాజు నాయక్ వెంకటేశ్వర్లు, పద్మజ, మంజుల తదితరులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతన్నల తిప్పలు

చిట్యాల, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:

మండలంలో యూరియా కొరత రోజు రోజుకి తీవ్ర కొరత ఏర్పడుతుంది. వచ్చిన సరుకును అందిపుచ్చుకోవడానికి రైతన్నలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం మన ఆగ్రోస్ కు యూరియా దిగుమతి అయిందని సమాచారం అందుకున్న రైతన్నలు పట్టేదారు పాసుపుస్తకాలతో ఉదయాన్నే మన గ్రోమోర్ ఎదుట బారులు తీరారు. పరిస్థితిని గమనించిన పోలీసులు రైతులను అదుపు చేశారు. ఒక్కొక్క రైతుకు ఒక్క వస్తా యూరియా యజమానులు పంపిణీ చేశారు. యూరియా అందని రైతులు శ శ గోపాలు పెడుతూ నిరాశతో వెనుతిరిగారు. ప్రభుత్వం అధికారులు స్పందించి, రైతులకు సరిపడా యూరియా అందించాలని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ డిమాండ్ చేశారు.

## వెల్లివిరిసిన మతసామరస్యం

**విఘ్నేశ్వరుడి పూజలో మహమ్మద్ రాజ్ మహమ్మద్**

చిట్యాల, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని రాంనగర్ కాలనీలో స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహానికి మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ రాజ్ మహమ్మద్ బుధవారం యూత్ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. మతం ముస్లిం అయినప్పటికీ విఘ్నేశ్వరుడికి పూజలు చేసి మతసామరస్యాన్ని చాటుకున్నారు. మతాలు వేరైనా మనుషులంతా ఒక్కటే అని చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో స్టార్ యూత్ కమిటీ అధ్యక్షులు శనిగరపు మహేష్ ఉపాధ్యక్షులు దాసారపు మహేష్ ప్రధాన కార్యదర్శి మొలుగూరి రాకేష్ కమిటీ నాయకులు కట్కూరి సుమన్ శీలపాక విష్ణు గుర్రపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో వ్యవసాయ మోటార్ల చోరీ

చిన్నగూడూరు, సెప్టెంబర్3, ప్రభాతవార్త:

చిన్నగూడూరు మండలకేంద్రంలో గత కొద్దిరోజుల నుండి వ్యవసాయ మోటార్లు చోరికి గురవుతున్నాయి. మండలకేంద్రానికి చెందిన గంగాధరి రమేష్‌కు చెందిన మోటారు గతంలో చోరికి గురికాగా తన పంటపొలాన్ని కాపాడుకోవడం కోసం మరోక్క మోటారు కొనితెచ్చుకున్నాడు. ఆ మోటారును కూడా గుర్తుతెలియని దుంగలకు చోరీ చేశారు. మోటారు విలువ సుమారు రూ.60వేలు ఉంటుందని రైతు ఆవేదన వ్యక్తం చేస్తూ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశాడు. ఇటీవల కాలంలో మండలకేంద్రంలో వరుసగా మోటార్లు చోరికి గురవుతున్నాయి. ఇటీవల ఒ రైతు తన మోటారి చోరి కాగా మరోసారి చోరి కాకుండా సీసీకెమెరాలను ఏర్పాటు చేసుకున్నాడు. మిగిలిన రైతులు తమ మోటార్లు చోరికి గురికాకుండా సీసీ కెమెరాలే శరణ్యమా అని అనుకుంటున్నారు.

## వేలంపాటలో రూ.11116 ధర పలికిన ప్రెస్ క్లబ్ లో వినాయకుని లడ్డు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త,

జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద గల టియూడబ్ల్యూజే ఐజేయు అనుబంధ జగిత్యాల పట్టణ ప్రెస్ క్లబ్ లో వినాయక నవరాత్రుల్లో బాగంగా ఏర్పాటు చేసిన గణపతి వద్ద పూజలు అందుకున్న లడ్డుకు బుధవారం వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో పన్నాల లక్ష్మారెడ్డి (మన తెలంగాణ) రూ. 11116 ధరకు పాట పాడి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు లక్ష్మా రెడ్డిని సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ నిర్మాణం తర్వాత గత సంవత్సరం గణపతిని ఐదు రోజుల పాటు పూజించి వారి ఆశీస్సులతో ద్వితీయ సంవత్సరం కూడా గణపయ్యను పూజించుకునే అవకాశం రావడం జర్నలిస్టుల అదృష్టంగా భావిస్తున్నామన్నారు. జర్నలిస్టుల ఐకమత్యాన్ని చాటుతూ ప్రతి సంవత్సరం గణపతిని పూజించుకుందామన్నారు. అంతకుముందు ప్రెస్ క్లబ్ గణపతి వద్ద జగిత్యాల డిఎస్పి రఘు చందర్, సీఐ కరుణాకర్, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్ పారిశ్రామికవేత్త కొండ లక్ష్మణ్, సీనియర్ పాత్రికేయులు రంగారావు, మేడిపల్లి వేణు తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ అలీ, సహాయ కార్యదర్శులు గుర్రం చంద్రశేఖర్, కోరేపు రాజ్ కుమార్, చింత నరేష్, ఉత్సవ కమిటీ సభ్యులు బొడ్డుపల్లి అంజయ్య, సీనియర్ పాత్రికేయులు ఎల్లాల రాజేందర్ రెడ్డి, నారాయణ రెడ్డి, మల్లారెడ్డి, అలిషెట్టి మదన్ మోహన్, షఫీ హనుమంతు పటేల్, లక్ష్మణ్, సట్ట శ్రీనివాస్, రాజిరెడ్డి తో పాటు గాజుల శ్రీనివాస్, హరీష్, శ్రావణ్ పాల్గొన్నారు.



## కరెన్సీతో గణపయ్యకు అలంకరణ

**-13ఏళ్లుగా శ్రీలక్ష్మి గణేష్ కమిటీ నవరాత్రి ఉత్సవాలు**

**-ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే దంపతులు**

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్3, ప్రభాతవార్త:



మహబూబాబాద్ పట్టణంలోని బంధంరోడ్‌లో శ్రీ లక్ష్మి గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చిదిరాల జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. కమిటీ ఆధ్వర్యంలో ప్రతి రోజు గణపయ్య విగ్రహానికి వివిధ రకాల ఆకృతులతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం సుమారు రూ. లక్ష కరెన్సీతో గణపతి విగ్రహాన్ని అలంకరించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్-ఉమ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఉత్సవ కమిటీ బాధ్యులు ఎమ్మెల్యే దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 13సంవత్సరాల నుండి శ్రీ లక్ష్మి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకోవడం అభినందనీయం అన్నారు. వీఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లవేళలా జిల్లా ప్రజలందరికి ఉంటాయని వారు ఆకాంక్షించారు. ఉత్సవ కమిటీ బాధ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చిదిరాల అరుణ, ఉపేందర్, సతీష్, మాధవరావు, వెంకటేష్, శ్రీనివాసచారి, డాక్టర్ చిదిరాల సాయిశరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని గుమ్ముడూరులో ఉన్న మహాత్మజ్యోతిరావు పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలను బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులు, వంటగదిని పరిశీలించారు. మెనూ ప్రకారం పరిశుభ్రమైన వేడి ఆహారాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలన్నారు. తరగతి గదిలో విద్యార్థుల అభ్యసన సామార్థ్యాలను పరిశీలించారు. ఈ తనిఖీలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

## రైతులు ఆందోళన పడొద్దు

**-మండల ఏవో తిరుపతిరెడ్డి**

మహబూబాబాద్ అగ్రికల్చర్, సెప్టెంబర్3, ప్రభాతవార్త:



మహబూబాబాద్ మండలంలోని రైతులు ఎవరు కూడా యూరియా ఆందోళన పడొద్దని మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతిరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మండలానికి మంగళవారం నాడు 2350యూరియా బస్తాలు రాగా బుధవారం నాడు 1000 బస్తాలు వచ్చాయని నేడు మరోక 800బస్తాలు రానున్నాయని తెలిపారు. రైతులు ఎవరు కూడా ఆందోళన చెందకుండా తమకు ఎంత అవసరం ఉందో అంతే యూరియా తీసుకోవాలని తెలిపారు. యూరియా బస్తాలు తీసుకోవడానికి సంబందిత పిఎసిఎస్, ఏఆర్ఎస్కే, ప్రైవేట్ డీలర్ల వద్దకు వెళ్లినప్పుడు రైతులు తమ పట్టాపాస్ పుస్తకం జీరాక్స్ తీసుకెళ్లాలని, సూచించారు. మండలంలో అందరికి సరిపడా యూరియా వస్తుందని రైతులు సంయమనం పాటించి డీలర్లకు సహకరించాలని ఏవో కోరారు.

## ఈ నెల 5 వ తేదీన జీపీఓలకు నియామకపత్రాలు జారీ

**మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలకు సమాచారం ఇవ్వాలిఅభ్యర్థుల తరలింపునకు తగిన ఏర్పాట్లు చేయాలిసీసీఎల్ఏ లోకేష్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త,

జీపీఓ పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయనున్నట్లు సీసీఎల్ఏ లోకేష్ కుమార్ వెల్లడించారు. జీపీఓ అభ్యర్థులకు నియామక పత్రాలు హైదరాబాద్ లో అందజేయనున్న సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ బి. ఎస్. లత హాజరయ్యారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ లోకేష్ కుమార్ మాట్లాడుతూ భూ భారతి చట్టం అమలులో భాగంగా జీపీఓల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పరీక్ష నిర్వహించిందని తెలిపారు. ఇందులో భాగంగా ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. అన్ని జిల్లాల్లో పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు సమాచారం అందించాలని సూచించారు. వారిని హైదరాబాద్ తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. ఆయా జిల్లాల నుంచి ప్రత్యేక బస్ లలో వారిని నిర్ణీత సమయానికి తరలించాలని సూచించారు. వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నియామకాలకు సంబంధించిన సమాచారాన్ని ఆయా జిల్లాల్లోని మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ జగిత్యాల జిల్లా నుంచి జీపీఓ పరీక్ష రాసి 146 మంది ఉత్తీర్ణత సాధించారని కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. అభ్యర్థులను ఈ నెల 5 వ తేదీన జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి తరలించాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్ తరలివెళ్లే అభ్యర్థులకు కావల్సిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## వరదలకు దెబ్బతిన్న పంటలను క్షేత్ర స్థాయి పరిశీలన

**పాక్షికంగా దెబ్బతిన్న పంటలకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి.**

**జిల్లా వ్యవసాయ అధికారి వి.భాస్కర్**

బీర్ పూర్ ప్రభాతవార్త.

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో ఇటీవల కురిసిన వర్షాల వలన ,వరదల వలన, గోదారి పరిసర ప్రాంతలలో ని పలు గ్రామాలలో ప్రధానంగా పత్తి, వరి పంటలు నీటిలో మునిగిపోయయి.ఇసుక మేటలు వేసి, కోతలు జరిగి దెబ్బతినీ బారి పంట నష్టం జరిగిందని తెలుసుకొని బుధవారం రోజు జిల్లా వ్యవసాయ అధికారి వి.భాస్కర్ రంగసాగర్ గ్రామాము లోనీ పత్తి వరి పొలాలను మండల ఏ.ఒ, ఏ.ఈ.ఓ లతో కలిసి క్షేత్ర స్థాయిలో పంట నష్టం ను పరిశీలన చేసి అంచనా చేయడం జరిగిందనీ మండల వ్యవసాయ అధికారి ప్రదీప్ రెడ్డి తెలిపారు. పంటల పరిశ్రమ డి ఏ ఓ రైతులతో మాట్లాడుతూ పాక్షి కంగా దెబ్బ తిన్న పంటలను రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టి రక్షి ంచుకోవాలని వాటి గురించి వివరించి చెప్పడం జరిగింది. నష్టం జరిగిన పంటల వివరాలను ఏఈఓ లతో రైతు వారిగా, గ్రామాల వారిగా వివరాలు సేకరించి ప్రభుత్వానికి నష్టపరిహారం కోసం నివేదిక పంపిస్తున్నామని డి ఎ ఓ భాస్కర్ రైతులకు తెలిపారు. ఏ.ఓ ప్రదీప్ రెడ్డి, తిరుపతి నాయక్ ఏ ఈ ఓ అయ్యోరి వినోద్, రంగాసాగర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మేడారం మహా జాతర నిర్వహణ ఏర్పాట్లు

**మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త,

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ , గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ ల తో కలిసి, దేవాలయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్, ములుగు కలెక్టర్ దివాకర్, ఇతర ఉన్నతాధికారులు, ఇంజనీర్లతో చర్చించాము.శాశ్వత అభివృద్ధి పనులతో భక్తులకు మెరుగైన సౌకర్యాలు, సదుపాయాలు కల్పించేలా మాస్టర్ ప్లాన్‌ను ప్రభుత్వం రూపొందిస్తోంది. చరిత్రలో ఇంతకు ముందెన్నడూ లేనంత వైభవంగా జాతర నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తోంది

## పింగిళి మహిళా కళాశాలలో క్యాంపస్ డ్రైవ్

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ సెప్టెంబర్ 3

: స్థానిక పింగళి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) హనుమకొండ నందు గురువారం నాడు కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో "ఎపికల్ సాఫ్ట్ సొల్యూషన్" వారు క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి మాట్లాడుతూ విద్యార్థినులు గత సంవత్సరంలో లాగా ఈ సంవత్సరము కూడా ఉద్యోగ అవకాశాలలో నైపుణ్యమును కనబరిచి వివిధ కంపెనీల నందు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందాలని కోరారు. కెరియర్ గైడెన్స్ కన్వీనర్ డాక్టర్ జె.లకన్ సింగ్ మాట్లాడుతూ కళాశాల లోని అన్ని గ్రూపుల విద్యార్థినులు వారి ఉన్నత భవిష్యత్తు కొరకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్యాంపస్ డ్రైవ్ లో భాగంగా మూడవ సంవత్సరం విద్యార్థినిలకు మూడు దశలలో పరీక్షలు నిర్వహించి హెచ్ఆర్ కోసం ఇద్దరిని,



మార్కెటింగ్ ప్లేస్మెంట్ కోసం నలుగురిని సెలెక్ట్ చేసుకున్నారు, వీరికి మొదట ఇంటర్నెట్ షిప్ ట్రైనింగ్ ఇచ్చి తదుపరి పూర్తి స్థాయి నియామక పత్రాలు అందచేస్తా రని ఎపికల్ సాఫ్ట్ సొల్యూషన్ సి ఇ ఓ నవనీత్ తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు ఐక్య సి కోఆర్డినేటర్ డా.డి సురేష్ బాబు, రాజ్ కుమార్, అధ్యాపకులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## రెడ్ జోన్ పరిధిలో వీధి వ్యాపారాలు చేయరాదు

పరకాల సెప్టెంబర్ 3 (ప్రభాత వార్త)



పరకాల మున్సిపాలిటీ పరిధిలోని వీధి వ్యాపారులు మున్సిపాలిటీ గుర్తించిన గ్రీన్ జోన్ పరిధిలోనే తమ విక్రయాలు జరుపుకోవాలని మున్సిపల్ కమిషనర్ సుష్మ తెలిపారు. బుధవారం వందరోజుల ప్రణాళికల్లో భాగంగా వీధి వ్యాపారులకు అవగాహన కల్పించారు. పట్టణంలోని రెడ్ జోన్ పరిధిలో రోడ్డుకు ఇరు వైపులా ఎలాంటి వీధి విక్రయాలు చేయరాదని తెలిపారు.పరకాలలో వీధి వ్యాపారులు వ్యాపారం చేసుకునేందుకు జోన్లు ఏర్పాటు చేస్తామన్నారు. గ్రీన్ జోన్, రెడ్ జోన్, అంబర్ జోన్ లు త్వరలోనే నిర్ణయిస్తామన్నారు. ట్రాఫిక్ కు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వీధి వ్యాపారులు వ్యాపారం చేసుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. వీధి వ్యాపారులు మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. సీఐ క్రాంతి కుమార్, ఎస్సై విఠల్, ఏ ఈ రంజిత్, టిపిఓ ఖురేషి, సందీప్ రెడ్డి,సతీష్,మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన టి బి ఎన్ ఆర్ కె ఎస్ నాయకులు




ధర్మసాగర్ సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త):భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రమ శక్తి అవార్డు గ్రహీత గిన్నారపు మహేందర్ ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలు తీర్చినందుకు బుధవారం తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రం ఆధ్వర్యంలో అనేక సందర్భాల్లో అన్ని జిల్లాలలో కార్మిక సంక్షేమం కోసం సభలు సమావేశాలు ర్యాలీలు రాస్తారోకోలు చేసి మా కార్మిక నిధి నుండి సంక్షేమ పథకాలు రెండింతలు చేయాలని ప్రభుత్వాన్నీ అడగడం జరిగిందనీ మా సమస్యలు ముఖ్య మంత్రి ఏనుముల రేవత్ రెడ్డి కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట్ స్వామి కలిసి 4 సంక్షేమ పథకాలను రెండింతలు చేశారని ప్రమాద బీమాను 600000 లక్షల రూ నుండి 100000 0లక్షలరూపాయలు సాధరణ మరణం క్రింద 130000రూపాయల నుండి 230000 రూపాయలు పెంచడం జరిగిందని శాశ్వత ఆంగ వైకల్యాము చెందిన వారికి 200000 రూపాయల నుండి 500000లక్షల రూపాయలు పెంచడం జరిగిందనీ పార్శిక అంగవైకల్యం చెందితే 200000 లక్షల రూపాయల నుండి 300000లక్షల వరకు పెంచడం జరిగిందనీ ఈ ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి కార్మిక సంఘం తరుపున ధన్యవాదములు తెలియజేశారు.మిగిలిన సమస్యలు శాశ్వత కార్డు పెన్షన్ సౌకర్యం 5000రూపాయలు కార్మికులకు లోన్ సౌకర్యం 100000 లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బి ఎన్ ఆర్ కే ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్ జిల్లా అధ్యక్షులు ఎం డి. సాధిక్ జిల్లా ఉపధ్యక్షులు రేణుమల్ల శ్యామ్ ఏ అఖిల్ బి మనోజ్ గారు తదితరులు పాల్గొన్నారు.

## జయాకర్ జాన్సన్ కి నివాళులు అర్పించిన బార్ అసోసియేషన్

పరకాల సెప్టెంబర్ 3 (ప్రభాత వార్త)



పరకాల పట్టణ సీనియర్ న్యాయవాది, మాజీ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బొచ్చు జయాకర్ జాన్సన్ మంగళవారం గుండెపోటుతో అకాల మృతి చెందగా బుధవారం ఆయన పార్థివ దేహానికి పరకాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పెండెల భద్రయ్య, న్యాయవాదులు నివాళులు అర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయవాది జయకార్ మృతి తోటి న్యాయవాదులకు తీరని లోటు అని ,బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఐదు సార్లు అందించిన సేవలు గొప్పవన్నారు. ఆయన కుటుంబసభ్యులు ధైర్యంగా ఉండాలని, జయకర్ ఆత్మకు శాంతి కలగాలని పరకాల బార్ అసోసియేషన్ పక్షాన ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మేకల శ్రావణ్ కుమార్ , ఉపాధ్యక్షుడు కూకట్ల శ్రీనివాస్, కోశాధికారి గుడెల్లి రాహుల్,న్యాయవాదులు విక్రమ్, దుప్పటి సుజయ్ రణదేవ్ పాల్గొన్నారు.

## ఏడీఏ ను కలిసిన ఫర్టిలైజర్స్ అసోసియేషన్ సభ్యులు



పరకాల సెప్టెంబర్ 3 (ప్రభాత వార్త)

పరకాల మండల ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సీడ్స్అండ్ సీడ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గందె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పరకాల నూతన ఏడిఏ జగదీశ్వర్ రెడ్డిను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువ తో సత్కరించి బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పరకాల అసోసియేషన్ అధ్యక్షులు గందె వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వాడికారి శివాజీ, కోశాధికారి ఎర్రం లక్ష్మణ్ వ్యవసాయ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కాకతీయ ప్రభుత్వ కళాశాల హన్మకొండలో,మెడికల్ కోడింగ్ వర్క్‌షాప్



ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ సెప్టెంబర్ 3

:స్థానిక కాకతీయ ప్రభుత్వ కళాశాల (అటానమస్) హనుమకొండ లో ప్లేస్మెంట్ సెల్, తెలంగాణ స్కిల్ అండ్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో, మెడిసన్ హెల్త్‌కేర్ సొల్యూషన్స్, హైదరాబాద్ సహకారంతో, నేడు మెడికల్ కోడింగ్ వర్క్‌షాప్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించబడింది.సీఈఓ,మెడిసన్ హెల్త్‌కేర్ సొల్యూషన్స్ డా. మెరియాల సంతోష్ కుమార్ గుప్తా ప్రధాన ప్రసంగకర్తగా పాల్గొన్నారు. ఆయన ప్రపంచ ప్రఖ్యాత నిపుణుడు మరియు మెడికల్ కోడింగ్ రంగంలో రికార్డు దారుడిగా గుర్తింపు పొందారు. తన ప్రసంగంలో ఆయన మెడికల్ కోడింగ్ రంగంలో, ముఖ్యంగా లైఫ్ సైన్స్ విద్యార్థులకు ఉన్న విశాలమైన వృత్తి అవకాశాలను వివరించి, విద్యార్థులు ఈ గ్లోబల్ ప్రొఫెషన్‌ను ధైర్యంగా మరియు నైపుణ్యంతో కొనసాగించాలని ప్రేరేపించారు.మరొక రిసోర్స్ పర్సన్ డా. నరేశ్ దుస్సా హెల్త్‌కేర్ రెవెన్యూ సైకిల్‌లో తన అనుభవాన్ని పంచుకొని, విద్యార్థులు మెడికల్ కోడింగ్ పరిశ్రమలో ప్రవేశించి రాణించడానికి అనుస రించాల్సిన ఆచరణాత్మక అంశాలపై మార్గ దర్శకత్వం వహించారు.వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి రజనీలత ఈ వర్క్‌షాప్ను అభినందించి,విద్యార్థులు మెడికల్ కోడింగ్ వంటి కొత్త రంగాలను అన్వేషించాలని సూచించారు. ఈ వర్క్‌షాప్‌ను ప్లేస్మెంట్ ఆఫీసర్ డా. ఎ. అనిల్ కుమార్ సమన్వయం చేశారు. ఆయన మెడికల్ కోడింగ్ ప్రొఫెషనల్స్‌కి పెరుగుతున్న డిమాండ్ గురించి ప్రస్తావిస్తూ, ఈ వర్క్‌షాప్ విద్యార్థులకు ఆరోగ్య రంగంలో ఉన్న భవిష్యత్ అవకాశాలను పరిశీ లించడానికి సహాయ పడుతుందన్నారు.ఇంకాఈ కార్యక్రమంలో టిఎస్ కే సి కోఆర్డినేటర్ డా. డి. రాజశేఖర్, అధ్యాపక సభ్యులు శ్రీ ఐ. శ్రీనివాస్, జి.కె. కుమార్, డి. వెంకన్న, వి. రాజయ్య పాల్గొన్నారు.

## పరకాలలో ఈటెల రాజేందర్ కు ఘన స్వాగతం

పరకాల సెప్టెంబర్ 3 (ప్రభాత వార్త)

పరకాల పట్టణంలో బుధవారం సాయంత్రం మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ కు బిజెపి పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో నాయకులు ఘన స్వాగతం పలికారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బిఎమ్ఎస్ ఆధ్వర్యంలో జరిగే సభకు వెళ్తున్న క్రమంలో పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో ఈటలకు స్వాగతం పలికి శాలువ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శులు సంఘ పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి,మిడిదొడ్డి నరేష్ జిల్లా నాయకులు బెజ్జంకి పూర్ణాచారి, ఎర్రం రామన్న, పావుశెట్టి శ్రీనివాస్, మారేడుగొండ భాస్కరాచారి,దార్న నారాయణదాసు, సునీల్, ముత్యాల దేవేందర్,పచ్చిక శంతన్ రెడ్డి,ఆకుల శ్రీధర్, పాలకుర్తి ప్రతాప్, మరాఠీ నర్సింగరావు, కృపవందర్ రెడ్డి, పల్లబోయిన భద్రయ్య, దామ సతీష్,ఉడుత చిరంజీవి,సారంగ నరేష్, త్యీ మధుకర్, కాగితపు చంద్రమోహన్, మేకల ప్రవీణ్, పెండల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## కుల పెద్ద..దౌర్జన్యపు గద్దెనా.!

### అహంకారంతో డప్పు కళాకా రులపై దాడి

ఐనవోలు,ప్రభాతవార్త

కుల పెద్ద ముసుగులో ఓ వ్యక్తి సాగిస్తున్న అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది.అభ్యుదయ భావాలకు ఆద ర్శంగా ఉండాల్సి న వ్యక్తి దౌర్జ న్యంగా గద్దల పేదలపై పడి దా డులకు పాల్పడడంతో దళితు లు,డప్పు కళాకారులు తీవ్ర ఆ గ్రహం వ్యక్తం చేస్తున్నారు.వివ రాల్లోకి వెళితే ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్ తెలిపిన వివరా ల ప్రకారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం కక్కిరాల పల్లి గ్రామానికి చెందిన ఆరూరి రాము అదే గ్రామంలో చావు డ ప్పు కొట్టడానికి వెళ్లగా డబ్బు లు పంచుకునే క్రమంలో రాము ను అదే గ్రామానికి చెందిన కం జర్ల భాస్కర్ అకారణంగా నానా బూతులు తిడుతూ దాడికి దిగడంతో తలకు గాయాయ్యాయి.అలాగే అదే గ్రామా నికి చెందిన బర్ల బీనయ్య తో సైతం కంజర్ల భాస్కర్ గొడవకు దిగి అకారణంగా అతడిని నా నా బూతులు తిడుతూ దాడి చేయగా ఎడమ చెయ్యికి తీవ్ర గాయమైంది.దీంతో ఆరూరి రా ము, బర్ల బీనయ్య ఇచ్చిన ఫి ర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.కాగా గతంలో ఇత గాడిపై నకిలీ విలేకరు అని కే సులు సైతం ఉన్నప్పటికీ అ తగాడి ఆగడాలకు అడ్డు అ దుపు లేకుండా పోతుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు.ఇతగాడి చేష్టలకు విసి గిపోయిన బాధితులు ఉన్నత పోలీసు అధికారులను ఆశ్రయి స్తున్నారు.

# కోతులు బారి నుండి ప్రజలను రక్షించాలి

**ప్రతి ఇల్లు కోతుల సమస్యతో గాయాల పాలయింది.**
**పసర చౌరస్తాలో సిపిఎం ప్లే కార్డులతో విన్నత ప్రదర్శన**
**సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు గొంది రాజేష్ డిమాండ్**



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** పసర గ్రామంలో కోతుల బారి నుండి ప్రభుత్వం ప్రజలను కాపాడాలని, సిపిఎం పార్టీ ములుగు జిల్లా కమిటీ సభ్యుడు గొంది రాజేష్ డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం పార్టీ పసర గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కోతుల సమస్య పరిష్కరించాలని ప్లే కార్డులతో చౌరస్తాలో వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ, పసర గ్రామంలో ప్రతి ఇల్లు కోతుల సమస్యతో బాధ పడుతుందని తెలిపారు. ఇప్పటికే వేలాదిమంది కోతుల బారినపడి గాయాల పాలయ్యారని అన్నారు. ఇండ్లల్లో ఉన్న సామాన్లకు రక్షణ లేకుండా పోయిందని వాపోయారు. చిన్నపిల్లలు బిక్కుబిక్కుమంటు భయాందోళన చెందుతున్నారని అన్నారు. స్కూల్ విద్యార్థులు స్కూలుకు వెళ్లాలంటే అనేక అవస్థలు పడుతున్నారని తెలిపారు. కోతుల సమస్య సామాజిక సమస్యగా మారిందని కోతుల నివారణకు గ్రామపంచాయతీ ఫారెస్ట్ అధికారులు చర్యలు చేపట్టాలని, ఆయన డిమాండ్ చేశారు. హిమాచల్ ప్రదేశ్ లో కోతుల నివారణకు చట్టం ఉందని ఆయన అన్నారు. అందుకోసం మన రాష్ట్రంలో సైతం ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతుల పంట పొలాలు కోతుల ద్వారా నష్టం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో చిరు వ్యాపారులు పండ్ల వ్యాపారులు రోడ్డుపై ప్రయాణికులు వెలలేని పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే కోతుల నివారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దశల వారి పోరాటం నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి కార్యాలయం ముందు నిరసన తెలిపి పంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు తుమ్మల వెంకటరెడ్డి, పొదిళ్ల చిట్టిబాబు, తీగల ఆగి రెడ్డి, మండల కమిటీ కార్యదర్శి సోమ మల్లారెడ్డి గ్రామ కార్యదర్శి కడారి నాగరాజు గ్రామ శాఖ కార్యదర్శిలు వల్లపు రాజు జిట్టబోయిన రమేష్, శ్రీరామోజు సువర్ణ, చిన్నపల్లి అశోక్, పిట్టల అరుణ్, బుర్ర శీను, కొట్టే కృష్ణారావు ,సిరిపెల్లి జీవన్, పురుషోత్తం రెడ్డి, గణేష్, మాధాసు శ్రావణ్, నదునూరి పుష్ప, ఇలియాస్, శ్రావణ్, ఉదయ్, కొండయ్య, ఐలయ్య ,సత్యనారాయణ, సామ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదానం.

**అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పది**
**ఈనెల 12వ తేదీన బొడ్డెమ్మ పండగ మొదలే ఈనెల 21న ఎంగిలిపువ్వు బతుకమ్మ 30న సద్దుల బతుక శక్తి యువజన ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం బహుమతులు అందజేత.**
**కాట్రగడ్డ సతీష్ బాబు సుధీర్ బాబు**




**గోవిందరావుపేట ప్రభాతవార్త** శక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం ప్రతి సంవత్సరం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని, అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని కాట్రగడ్డ సతీష్ బాబు సుధీర్ బాబు అన్నారు. పసర రాంపూర్ పదో వార్డులో శక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో, బుధవారం నాడు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శక్తి యువజన సంఘం వ్యవస్థాపకుడు పగడాల మల్లారెడ్డి ఆధ్వర్యంలో 2005వ సంవత్సరం సెప్టెంబర్ మాసంలో గణపతి ఉత్సవాలు ప్రారంభించారు. ఆనాటి నుండి నేటి వరకు 21 సంవత్సరాలు పూర్తి కాగా, పదో వార్డు ప్రజల సహకారంతో, అలాగే ప్రతి సంవత్సరం గణపతి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని, మహా అన్నదాన కార్యక్రమాన్ని వితరణ చేస్తున్నామని కమిటి సభ్యులు అన్నారు. ఈ సందర్భంగా శక్తి యువజన సంఘం వ్యవస్థాపకుడు పగడాల మల్లారెడ్డి మాట్లాడుతూ, 2005వ సంవత్సర నుంచి గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే గణపతి మండపం వద్ద మహిళల సహకారంతో బతుకమ్మ వేడుకలు ఏర్పాటు చేస్తామని, తెలంగాణ పండుగైన(బొడ్డెమ్మ) పున్నం తర్వాత ఐదవ రోజు నుండి బొడ్డెమ్మ మొదలవుతుంది. తొమ్మిది రోజులు బొడ్డెమ్మని ఆడి అమావాస్య ముందు రోజుకి నిమజ్జనం చేయడం జరుగుతుంది. అమావాస్య నుండి ఎంగిలి పువ్వు బతుకమ్మ మొదలై 9 రోజులు మహిళలు బతుకమ్మ ఆటపాటలతో ఆడుకుంటూ సంబరాలు జరుపుకుంటూ సద్దుల బతుకమ్మ రోజున ఈ కార్యక్రమాన్ని పూర్తి చేస్తారు. అదేరోజును సద్దుల బతుకమ్మ పదో వార్డు మహిళలు బతుకమ్మలను పకృతిలో దొరికే వివిధ రకాల పూలతో అలంకరించి పేర్చి, గణపతి మండపం వద్దకు, మహిళలు తీసుకువచ్చి ఆటపాటలతో సంబరాలు జరుపుకుంటారు. అదే రోజు రాత్రి సమయంలో బతుకమ్మలను నిమజ్జనాన్ని చేస్తారు. బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా శక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో 2015 నుండి ప్రతి సంవత్సరం నుండి ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మహిళలు ఐక్యతతో పాల్గొని గణపతి నవరాత్రుల నుంచి సద్దుల బతుకమ్మ వరకు కలిసి కార్యక్రమాలను విజయవంతం చేసుకోవడం చానా హర్షించదగిన విషయం. అదేవిధంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు నుండి సద్దుల బతుకమ్మ వరకు వివిధ కార్యక్రమాలకు సహకరించిన దాతలను ప్రతి సంవత్సరం శాలువులతో ఘనంగా సత్కరిస్తామని శక్తి యువజన సంఘం వ్యవస్థాపకులు పగడాల మల్లారెడ్డి అన్నారు.

# బయక్కపేటలో గ్రామస్తులపై అటవీశాఖ దౌర్జన్యం

**పోడుభూమి చేశారని ఫారెస్టు అధికారులు లొల్లి,,**
**20 ఎండ్లక్రితమని గ్రామస్తులు ద్వజం,**
**కంచెపీకి, కాపలా మంచెకు నిప్పు పెడతమని హెచ్చరిక,**
**కత్తిపట్టుకుని పత్తిపంటలో తిరిగిన ఫారెస్టు పెద్దాదికారి, డి ఎఫ్ ఓ ముందటె గ్రామస్తుల పై దుర్జన్యం,**

**మేడారం ప్రభాతవార్త సెప్టెంబర్ 03** గ్రామస్తులపై గొడవకు దిగి దౌర్జన్యానికి పాల్పడిన అటవీశాఖ అధికారులు ఉదంతం ఇది. ఈ సంఘటన మండలంలోని బయక్కపేటలో చోటుచేసుకుంది. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం బయక్కపేటలో బుధవారం మద్యాహ్నం అటవీశాఖ అధికారులు 20 మందిదాక గ్రామం శివారులోని పత్తిపంటవద్దకు వచ్చారు. ఈవిషయం తెలసి పొలంపనులకు వెల్లిన గ్రామస్తులు అందరూ అక్కడికి చేరుకున్నారు. డి ఎఫ్ ఓ ,మేడారం రేంజర్ ఆద్వర్యంలో పెద్దగుంపుగా వచ్చారు. పోడుసాగుచేస్తున్నారని అన్నారు. లేదని 20 ఏండ్లుగా సాగుచేసు కుంటున్నామని, గ్రామస్తులు అన్నారు. సరైందికాదని కొందరు ఫారెస్టు సిబ్బంది అనడంతో, గ్రామస్తులు సముదాయించుటకు ప్రయత్నించారు. ఫారెస్టు అధికారుల్లో డి ఎఫ్ ఓ అధికారి ఎదుటనే కొందరు సిబ్బంది వెల్లిపత్తిపంట వద్దకు వెల్లిదానిచుట్టు ఉన్నటువంటి కంచెను పీకేశారు. అదికాకుండా కాపలాగ ఉన్నటు వంటిమంచెను కూలగొట్టారని ఫారెస్టు అధికారులతో గొడవకు దిగారు. ఇరువర్గాల మద్యన వాగ్వివాదం చోటుచేసుకుంది. ఇందులో ఓ అదికారి కోపోద్రికానికి గురైచేతిలో ఇనుప కత్తివంటి వస్తువను యట్టకుని యత్తిపంట వద్దకు వెల్లివచ్చారు. ఇరువర్గాల మద్యన గొడవతీవ్రంగా చోటుచేసుకుంది చాలాసమయం దాకగొడవ జరిగిన తర్వాత గ్రామస్తులు ఫారెస్టు అధికారులను నిలదీశారు. ఈక్రమంలో ఫారెస్టు అఅధికారుల చేసెదేమి లేకపోవడంతో వెనుదిరిగి వెల్లిపోయారు. బయక్క పేటలో ఫారెస్టు అధికారులు రెండు రోజులుగా పత్తిపంట పై దాడులకు పాల్పడి, చివరకు గ్రామస్తులతో గొడవకు దిగడం దౌర్జన్యం చేయడానికి దిగడం ఏమాత్రం బాగాలేదని గ్రామస్తులు ఆరోపించారు. 20 ఏండ్లుగా సాగు చేసు కుంటున్నామని ,చెప్పినప్ప టికి కత్తులు ఇనుపవస్తువులు చేత బట్టుకుని పత్తిపంట చుట్టుతీరగుతు భయ బ్రాంతులకు గురిచేశారని గ్రామస్తులు ఆరోపించారు. రెండురోజులుగా బయక్క పేటకు వస్తూ మాతో గొడవను సాదించినట్లుగ దౌర్జన్యానికి పాల్పడటంలో అంతర్యం ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. అటవీశాఖ అధికారుల దాడులు రోజు రోజుకు మితిమీరి పోతున్నాయన్నారు. కాయకష్టం చేసిపత్తిపంటను సాగుచేసు కున్నామని తెలిపారు పంటనష్టానికి ఓరోజుముందే పాల్పడినారని ఆరోపించారు. ఇకపై మళ్లీ గ్రామానికి ఫారెస్టు అధికారులు వచ్చిపంటనష్టానికి పాల్పడితె సహించేది లేదని హెచ్చరించారు.





# స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ్ రేటింగ్

**ఈ నెల 30 వరకు దరఖాస్తుల స్వీకరణ**
**పచ్చదనం, పరిశుభ్రత నిర్వహణపై**
**జాతీయ స్థాయిలో ఎంపికైతే రూ. లక్ష ప్రోత్సాహకం**
**జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు 561**

**ములుగు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** పాఠశాలల్లో పచ్చదనం, పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణకు సంబంధించి దేశ వ్యాప్తంగా బడులకు రేటింగ్ ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఖిస్వచ్ఛ ఏవమ్ హరిత్ విద్యాలయ రేటింగ్ఖి కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పాఠశాలల్లో నిర్వహణకు సంబంధించి ఆన్లైన్లో ఫొటోలను అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. దేశవ్యాప్తంగా 200 పాఠ శాలలను ఎంపిక చేసి ఒక్కో పాఠశాలకు రూ. లక్ష నగదు ప్రోత్సాహకంతో పాటు సంబంధిత ఉపాధ్యాయులను మూడు రోజుల పాటు దేశవ్యా ప్తంగా ఉన్న విహార కేంద్రాల సందర్శనకు తీసుకెళ్ల నున్నారు. అయితే ప్రభుత్వం ఇదివరకు స్వచ్ఛత పురస్కారాలు అందజేసిన విషయం తెలిసిందే. ఆ కార్యక్రమం నిలిచిపోగా, మళ్లీ జాతీయస్థాయిలో పాఠశాలలకు రేటింగ్ పేరుతో పురస్కారాలు అందించనున్నారు. కార్యక్రమ తీరుతెన్నులు. జిల్లాలో ప్రభుత్వ, లోకల్బాడీ, ప్రైవేట్, కేజీబీవీ లు, మోడల్ స్కూళ్లు, రెసిడెన్షియల్



తదితర పాఠశాలలు ఉన్నాయి. ఈ స్కూళ్ల యాజమాన్యాలు స్వచ్ఛ ఏవమ్ హరిత్ స్కూల్ రేటింగ్కు ఆన్లైన్లో దర ఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈనెల 30 వరకు గడువు ఉంది. పాఠశాలల్లోని తాగునీరు, మరుగు దొడ్లు, మూత్రశాలల నిర్వహణ, పచ్చదనం, పరిశు భ్రత, తదితర పాఠశాల నిర్వహణపై ఆన్లైన్లో ఫొటోలు అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. అక్టోబర్ లో కమిటీ బృందం తనిఖీ చేపడుతుంది. పురస్కారంతో బాగుపడనున్న స్కూళ్లస్వచ్ఛ ఏవమ్ హరిత్ పురస్కారంతో సర్కారు పాఠ శాలల్లో పచ్చదనం, పరిశుభ్రత నెలకొననుంది. మరుగుదొడ్ల నిర్వహణ బాగుపడనుంది. ఆయా బడుల్లో స్వచ్ఛ వాతావరణం నెలకొల్పడానికి దోహద పడుతుంది. అయితే ప్రస్తుతం చాలా పాఠశాలల్లో మరుగుదొడ్లు, నీటిసదుపాయం ఉన్నప్పటికీ వాటిని సరిగా విని యోగించడం లేదు. ఈ కార్యక్రమం ద్వారా విద్యా ర్థులు పాఠశాలల ఆవరణలో మొక్కలు నాటడం, పరిసరాల శుభ్రత, పచ్చదనం కోసం దోహదపడ నుంది. జాతీయస్థాయిలో ఎంపికైతే జిల్లాతో పాటు పాఠశాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. 30 వరకు దరఖాస్తు గడువు..ఖిస్వచ్ఛ ఏవమ్ హరిత విద్యాలయ రేటింగ్ఖి కింద పాఠశాలలను జాతీయస్థాయిలో ఎంపిక చేస్తారు. ఈనెల 30 వరకు ఆన్లైన్లో దర ఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ మేరకు ఎంఈవోలు, మండలానికి ఒక ఉపాధ్యా యుడు చొప్పున బుధవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ములుగు యందు శిక్షణ కల్పించడం జరిగింది. అలాగే మండల స్థాయిలో ప్రతి పాఠశాల నుండి ఒక ప్రధానోపాధ్యాయునికి అవగాహన కల్పించి పాఠశాలలో ఉండే అనేక వసతులను ఆన్లైన్లో అప్లోడ్ చేసి పాఠశాల రేటింగును మెరుగుపరుచుకోవాలని తెలియజేయడం జరిగింది. జిల్లా నుండి ఎక్కువ సంఖ్యలో పాఠశాలలు అధిక రేటింగ్ల ద్వారా రాష్ట్రస్థాయికి మరియు జాతీయస్థాయికి ఎన్నిక కావాలని ఆకాంక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సమగ్ర శిక్ష కమ్యూనిటీ కోఆర్డినేటర్ గుళ్ల పెల్లి సాంబయ్య, ప్లానింగ్ కోఆర్డినేటర్ అర్షం రాజు మరియు మండల జిల్లా రిసోర్స్ పర్సన్లు పాల్గొనడం జరిగింది.